ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
12 కడప
సోమవారం 28 ఆగస్టు 2017



చింతరాజుపల్లె హరిజనవాడలో నీటి తొట్టిని పరిశీలిస్తున్న త్యాగరాజు

చింతరాజుపల్లెను వణికిస్తున్న

విష జ్వరాలు

- 60 మందికి అస్వస్థత
- ప్రైవేటు వైద్యం కోసం పరుగులు తీస్తున్న బాధితులు

ఒంటిమిట్ట మండలం చింతరాజుపల్లెను విషజ్వరాలు వణికిస్తున్నాయి. ఆ గ్రామ పంచాయతీలోని చింతరాజుపల్లె హరిజనవాడ, బోయపల్లె, పత్రపల్లె గ్రామాల్లో 60 మంది వరకు అస్వస్థతకు గురయ్యారు. బాధితులకు సర్కారీ వైద్యం అందకపోవడంతో ప్రైవేటు ఆసుపత్రులకు పరుగులు తీయాల్సిన దుస్థితి ఏర్పడింది.



జ్వర పీడితురాలితో మాట్లాడుతున్న డీఎంవో త్యాగరాజు

2

- నేతల మధ్య వాదోపవాదాలు
- తాను పార్టీలో ఉన్నానో లేదోనన్న ఎమ్మెల్యే జయరాములు
- హౌసింగ్ పీడీపై మంత్రికి నాయకుల ఫిర్యాదు
- గ్రూపులు ప్రోత్సహిస్తున్నది నువ్వంటే నువ్వన్న వరద, లింగారెడ్డి

టీడీపీ సమన్వయ సమావేశంలో

అసమ్మతి సెగలు



సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి సోమిరెడ్డి, హాజరైన నియోజకవర్గ ఇన్‌చార్జిలు, సమన్వయకమిటీ సభ్యులు

2

అధికార తెలుగుదేశం పార్టీలో అసమ్మతి సెగలు బట్టబయలయ్యాయి. జిల్లా ఇన్‌చార్జి మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి సమక్షంలోనే కొందరు నేతలు ఒకరిపై ఒకరు ఫిర్యాదులు చేసుకుంటూ వాదోపవాదాలు చేసుకున్నారు. వైసీపీ నుంచి టీడీపీలో చేరిన బద్వేల్ ఎమ్మెల్యే జయరాములు ఏకంగా తాను టీడీపీలో ఉన్నానో లేదో తెలియని పరిస్థితి ఉందంటూ పార్టీ నేతలకు ఝలక్ ఇచ్చారు. గ్రూపులు కట్టేది, ప్రోత్సహించేది నువ్వంటే నువ్వంటూ ప్రొద్దుటూరు మాజీ ఎమ్మెల్యేలు పరస్పరం వాదోపవాదాలు చేసుకున్నారు. విశ్వసనీయవర్గాల ద్వారా అందిన సమాచారం మేరకు..

ముస్లిం మైనార్టీలు ఐక్యతను చాటాలి



ముస్లిం ఐక్య వేదిక

10


రెండో ప్లాంట్ దిశగా

వడివడిగా..

పులివెందుల సమీపంలోని యురేనియం శుద్ధి కర్మాగారం (యూసీఐఎల్) రెండవ శుద్ధి కర్మాగారాన్ని ఏర్పాటు చేసేందుకు వడివడిగా అడుగులు వేస్తోంది. ఇప్పటికే పొల్యూషన్ బోర్డు అనుమతి కూడా రానుండడంతో ప్రజాభిప్రాయ సేకరణకు దిగనుంది. ప్రజాభిప్రాయ సేకరణ పూర్తయిన వెంటనే ముడి యురేనియంను బయటకు తీసేందుకు యూసీఐఎల్ సన్నాహాలు చేస్తోంది. ఇంత వేగంగా యూసీఐఎల్ అడుగులు వేయడానికి కారణాలు కూడా లేకపోలేదు. దేశంలోని కొన్ని ఇతర ప్రాంతాల్లో గల ప్లాంట్లు అనుకోని అవాంతరాలతో మూతపడ్డాయి. దీంతో యూసీఐఎల్‌లో పులివెందుల సమీపంలోని ఎం.తుమ్మలపల్లె వద్ద ఉన్న యురేనియం ప్లాంట్‌పై మరింత దృష్టి సారించినట్లు తెలుస్తోంది.

- యూసీఐఎల్ సన్నాహాలు
- యురేనియం నిల్వలపై కొనసాగుతున్న అన్వేషణ
- పొల్యూషన్ బోర్డు అనుమతి కోసం ఎదురు చూపు

2



భూగర్భంలోని యురేనియం నిల్వల అన్వేషణలో యంత్రం

గం..గం... గణపతి.... గంగ ఒడికి గణాధిపతి

యువకుల కేరింతల నడుమ నిర్విఘ్నంగా గణనాథుని నిమజ్జనం

కడప బచ్చుంపల్లె చెరువులో వినాయక విగ్రహాన్ని నిమజ్జనం చేస్తున్న దృశ్యం



3

నిమజ్జన చిత్రాలు 7

మూడు రోజులుగా వినాయక చతుర్థి నుంచి తొలి, మలి సంధ్య పూజలందుకున్న గణనాథుడు ఆధ్యాత్మిక, సాంస్కృతిక కార్యక్రమాలతో అనేక రూపాలతో ఆబాల గోపాలాన్ని అలరించిన విఘ్నాధిపతి ఆదివారం గణపతి బప్పా మోరియా అంటూ యువకుల కేరింతల మధ్య ఊరేగింపుగా కడప శివారు ప్రాంతంలోని బచ్చుంపల్లె చెరువు, కేసీ కెనాల్‌లో తన పిన్నమ్మ గంగమ్మ ఒడికి చేరుకుని జలాధివాసం పొందాడు.

టీడీపీ సమన్వయ సమావేశంలో..

అసమ్మతి సెగలు

కడప, సెవెన్‌రోడ్స్

టీడీపీ జిల్లా అధ్యక్షుడు ఆర్.శ్రీనివాసరెడ్డి(వాసు) అధ్యక్షతన రోడ్లు భవనాల శాఖ అతిథి గృహంలో జిల్లా సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు. జిల్లా ఇన్‌చార్జి మంత్రి, వ్యవసాయశాఖ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. మార్కెటింగ్ శాఖ మంత్రి ఆదినారాయణరెడ్డి కూడా సమన్వయ కమిటీ సమావేశంలో పాల్గొన్నారు. సమావేశం ప్రారంభమైన కొద్ది సేపటికి శాసనమండలి మాజీ డిప్యూటీ ఛైర్మన్ సతీష్‌రెడ్డి మాట్లాడుతూ పార్టీ అధికారంలో లేని సమయంలో అప్పటి కాంగ్రెస్ నేత, ముఖ్యమంత్రి వైఎస్‌ను అన్నివిధాలా ఎదుర్కొని జైలుకు కూడా వెళ్లామన్నారు. అయితే ప్రస్తుతం అధికారంలో ఉన్నా తమకు ఎటువంటి సహకారం అందడం లేదని, అధికారులు ఏమాత్రం పట్టించుకోవడం లేదని మంత్రి దృష్టికి తెచ్చారు. దీంతో మంత్రి సోమిరెడ్డి స్పందిస్తూ ఈ విషయాన్ని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళతామన్నారు. అనంతరం ప్రొద్దుటూరులో గ్రూపులను కొందరు ప్రోత్సహిస్తున్నారని మాజీ ఎమ్మెల్యే, ప్రొద్దుటూరు పార్టీ ఇన్‌చార్జి వరదరాజులరెడ్డి పరోక్షంగా పౌరసరఫరాల సంస్థ ఛైర్మన్ లింగారెడ్డిపై ఆరోపణలు చేయడంతో లింగారెడ్డి స్పందించారు. గ్రూపులు కట్టేది, పెట్టేది మీరేనంటూ ఎదురు దాడికి దిగారు. ఇద్దరూ పరస్పరం వాదోపవాదాలు చేసుకున్నారు. మంత్రి కల్పించుకొని వ్యక్తిగత విషయాలు చర్చించుకోవడం సరికాదని సూచించారు. వెంటనే బద్వేల్ ఎమ్మెల్యే జయరాములు కల్పించుకొని తనకు పార్టీ కార్యక్రమాల వివరాలు ఏమాత్రం తెలియడం లేదని, అసలు తాను తెలుగుదేశం పార్టీలో ఉన్నానో లేదో కూడా తెలియడం లేదని ఆరోపించారు. హౌసింగ్ పీడీ ఎవరినీ ఖాతరు చేయడం లేదని, రాజకీయ నాయకులు చెప్పినంత మాత్రాన పనులు చేయాలా అంటూ ఎదురుప్రశ్న వేస్తున్నారని పలువురు నేతలు మంత్రి సోమిరెడ్డికి ఫిర్యాదు చేశారు. ఫోన్ చేస్తే కనీసం బదులు కూడా ఇవ్వరని ఆరోపించారు. ఇదే సమయంలో మాజీ ఎమ్మెల్సీ చెంగల్‌రాయులు కల్పించుకొని హౌసింగ్ పీడీ నిబంధనల మేరవిధులు నిర్వహిస్తున్నారని ఆయన అలా అన్నారనడానికి ఏదైనా సాక్ష్యం ఉందా అంటూ ప్రశ్నించారు. దీంతో ఎమ్మెల్సీ బీటెక్ రవి, టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి రెడ్యం వెంకటసుబ్బారెడ్డిలు కల్పించుకొని ఆయన ఫోన్‌లో అన్న మాటలు రికార్డు చేశామని, కాసింత సమయం ఇస్తే వినిపిస్తామని చెప్పగా మంత్రి సోమిరెడ్డి కల్పించుకుని అన్ని వివరాలు సేకరిస్తామని చెప్పి ఆ వివాదానికి తెరదించారు. అనంతరం పనుల కేటాయింపుపై మాజీ ఎమ్మెల్సీ చెంగల్‌రాయులు, కోడూరు నియోజకవర్గ ఇన్‌చార్జి కస్తూరి విశ్వనాధనాయుడు మధ్య వాదోపవాదాలు జరిగాయి. కమలాపురం ఇన్‌ఛార్జి పుత్తా నరసింహారెడ్డి, రాయచోటి ఇన్‌చార్జి రమేష్‌రెడ్డి, పులివెందుల ఇన్‌చార్జి సతీష్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ పింఛన్ల వయో పరిమితి 65 ఏళ్ల నుంచి 60కు తగ్గించేలా జిల్లా సమన్వయకమిటీ ద్వారా తీర్మానం చేసి పంపాలని సూచించగా మంత్రి స్పందిస్తూ ఈ అంశాన్ని సీఎం దృష్టికి తీసుకుపోతామన్నారు. అలాగే ఎస్సీలకు పూర్తిగా విద్యుత్‌ను ఉచితంగా పంపిణీ చేయాలని కోరారు. మాజీ ఎమ్మెల్సీ చెంగల్‌రాయులు మాట్లాడుతూ రూపాయి బియ్యం ఇవ్వడం కంటే ఉచితంగా ఇవ్వడం మంచిదని తద్వారా ప్రజలు మరింత ప్రయోజనం పొందుతారని సూచించగా దీనిపై అధ్యయనం చేస్తే బాగుంటుందని ఆ మేర చేయాలని పౌర సరఫరాల సంస్థ ఛైర్మన్ లింగారెడ్డికి మంత్రి సోమిరెడ్డి సూచించారు. మంత్రి సోమిరెడ్డి మాట్లాడుతూ సమస్యలు ఉంటే తన దృష్టికి తేవాలని, అనవసర వాదోపవాదాలు చేసుకోవడం వల్ల పార్టీ పరువుపోతుందని నేతలకు సూచించారు. జిల్లా అభివృద్ధి కోసం సూచనలు చేస్తే తప్పకుండా అమలయ్యేందుకు ప్రయత్నిస్తామన్నారు. ఏదిఏమైనా ఆదివారం నిర్వహించిన సమన్వయంలో నేతల మధ్య సమన్వయం లేదన్న సంగతి మాత్రం స్పష్టంగా తెలుస్తోంది. సమావేశంలో నియోజకవర్గ ఇన్‌చార్జిలు, సమన్వయకమిటీ సభ్యులు పాల్గొన్నారు.

చింతరాజుపల్లెను వణికిస్తున్న

విషజ్వరాలు



పత్రపల్లెలో ఏర్పాటు చేసిన వైద్యశిబిరంలో బాధితులతో మాట్లాడుతున్న త్యాగరాజు

ఒంటిమిట్ట

ఒంటిమిట్ట మండలం మారుమూల అటవీ ప్రాంతమైన చింతరాజుపల్లెను విషజ్వరాలు వణికిస్తున్నాయి. ఆ గ్రామ పంచాయతీలోని చింతరాజుపల్లె హరిజనవాడ, బోయపల్లె, పత్రపల్లె గ్రామాల్లో 60 మంది వరకు అస్వస్థతకు గురయ్యారు. బాధితులకు సర్కారీ వైద్యం అందకపోవడంతో ప్రైవేటు ఆసుపత్రులకు పరుగులు తీయాల్సిన దుస్థితి ఏర్పడింది. సగినాల నారాయణ, సగినాల వీరనాగయ్య, చెన్నూరు పెద్దక్క, సగినాల లక్ష్మీదేవి, నరసింహులు, వర్ల కదరిమ్మ, సగినాల శ్రీనివాసులతో పాటు మరో 50 మందికి పైగా బాధితులు విషజ్వరాలతో బాధపడుతున్నారు. దగ్గు, చలి, ఒళ్లునొప్పులు వంటి లక్షణాలతో జ్వరాలు వారం రోజులుగా పీడిస్తున్నట్లు బాధితులు చెబుతున్నారు. వారిలో అధికంగా మలేరియా, టైఫాయిడ్ వంటి జ్వరాలతో పాటు ఒకరిద్దరికి రక్తకణాలు తగ్గి డెంగ్యూ లక్షణాలు సోకినట్లుగా చెబుతున్నారు. కొద్దిరోజులుగా కురుస్తున్న వర్షాలకు దోమలు అధికమై జ్వరాలు వ్యాప్తి చెందుతున్నాయని వారు చెబుతున్నారు. జ్వరపీడితులకు సర్కారీ వైద్యం అందకపోవడంతో మంటపంపల్లె, నందలూరు, రాజంపేట, కడప, తిరుపతి ప్రాంతాలకు వెళ్లి వేలాది రూపాయలు ఖర్చు చేసి ప్రైవేటు వైద్యం చేయించుకుంటున్నా జ్వరాలు తగ్గుముఖం పట్టక మంచాలకే పరిమితమవుతున్నారు. ఇలా మూడు గ్రామాల్లో విషజ్వరాలు విజృంభిస్తున్నా వైద్య సిబ్బంది పత్తా లేరని బాధితులు ఆరోపిస్తున్నారు.

డీఎంహెచ్‌వో ఆదేశంతో కదలని అధికారులు మండలంలోని చింతరాజుపల్లెలో విషజ్వరాలు ప్రబలుతున్నా సిబ్బంది పట్టించుకోవడం లేదని ఎంపీపీ బొడ్డే రాజ్యలక్ష్మి భర్త బొడ్డే లక్ష్మీనారాయణ శనివారం సాయంత్రం డీఎంహెచ్‌వో రామిరెడ్డికి ఫోన్ ద్వారా ఫిర్యాదు చేశారు. దీంతో ఆయన ఆదేశం మేరకు జిల్లా మలేరియా నివారణాధికారి త్యాగరాజు, సబ్ యూనిట్ ఆఫీసర్ సుబ్బరాయుడు, మండల వైద్యాధికారి రాజశేఖర్‌లు ఆదివారం తమ సిబ్బందితో కలిసి చింతరాజుపల్లెకు వెళ్లారు. అక్కడ వైద్యశిబిరం ఏర్పాటు చేసి సుమారు 65 మందికి వైద్యపరీక్షలు చేసి మందులను అందజేశారు. అలాగే దోమల నివారణకు అబిట్ మందును స్ప్రే చేయించారు. ఇళ్ళలోని నీటి తొట్లను పరిశీలించి లార్వా అధికంగా ఉన్నట్లు గుర్తించారు. ఈ సందర్భంగా జిల్లా మలేరియా నివారణాధికారి త్యాగరాజు జ్వరపీడితులతో మాట్లాడారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఆయన సూచించారు. ప్రస్తుత వర్షాల వల్ల దోమ కాటుకు గురికాకుండా దోమ తెరలు వాడాలని, వేడి ఆహారం తీసుకోవాలని, కాచి చల్లార్చిన నీటినే తాగాలని ఆయన బాధితులకు సూచించారు.

రెండో ప్లాంటు దిశగా వడివడిగా..



ఎం.తుమ్మలపల్లె వద్ద నిర్మించిన యూసీఐఎల్ శుద్ధి కర్మాగారం

పులివెందుల

పులివెందుల సమీపంలో ఎం.తుమ్మలపల్లె వద్ద నిర్మించిన యురేనియం శుద్ధి కర్మాగారం మరొకడుగు ముందుకు వేయనుంది. ఇప్పటికే మొదటి దశలో ముడియురేనియాన్ని శుద్ధి చేయడంలో గణనీయమైన ఉత్పత్తి సాధిస్తోంది. 2008లో ఈ కర్మాగారం ఏర్పాటుకు కేంద్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. 2012లో శుద్ధి కర్మాగారం పనులు పూర్తి చేసుకుంది. అప్పటి నుంచి ముడి యురేనియాన్ని శుద్ధి చేస్తూ వస్తున్నారు. కానీ కొన్ని కారణాల వలన అనుకున్న స్థాయిలో యురేనియం శుద్ధి కాలేదు. చివరకు గత ఏడాది కొత్తగా రూపొందించిన సిస్టం కారణంగా గణనీయమైన ఉత్పత్తి సాగిస్తూ ముందుకు సాగుతోంది. దీనికి అనుబంధంగా మరో శుద్ధి కర్మాగారం ఏర్పాటు చేస్తామని ఆది నుంచి యుసీఐఎల్ చెబుతూ వస్తోంది. కానీ అది మాత్రం ఒక కొలిక్కి రాలేదు. జార్ఖండ్‌లో మూడు యురేనియం శుద్ధి కేంద్రాలున్నాయి. అందులో ఒకటి ముడి యురేనియం లభ్యత లేకపోవడంతో మూతపడగా, మరొకటి అరకొరగా శుద్ధి సాగిస్తోందని అధికారుల సమాచారం. మరొకటి మాత్రం టైలింగ్‌పాండ్ సమస్యతో అక్కడ గొడవలు మొదలై శుద్ధి కర్మాగారాన్ని ఆపేశారు. దీంతో తుమ్మలపల్లె వద్ద ఉన్న కర్మాగారంపై యూసీఐఎల్ మరింత దృష్టి సారించింది. గతంలోనే ఇక్కడ రెండవ శుద్ధి కర్మాగారం ఏర్పాటు చేస్తామని చెప్పిన యూసీఐఎల్ ఆ దిశగా వడివడిగా అడుగులు వేస్తోంది. ఎప్పుడో పొల్యూషన్ బోర్డుకు దరఖాస్తు చేసుకున్నా దాని ఊసెత్తలేదు. కానీ ఇటీవల దానిపైన దృష్టి సారించినట్లు ఓ అధికారి పేర్కొన్నారు. అలాగే ఈ అనుమతి వస్తే ప్రజల నుంచి అభిప్రాయ సేకరణకు కూడా యూసీఐఎల్ సిద్ధంగా ఉంది. ఈ రెండూ అధిగమించి త్వరలోనే ముడి యురేనియం రెండవ గని నుంచి బయటకు తీసేందుకు యూసీఐఎల్ అడుగులేస్తోంది. రెండవ గని రాచకుంటపల్లె సమీపంలో ఏర్పాటు చేయనున్నట్లు సమాచారం. ముడి యురేనియం లభ్యతను బట్టి రెండవ కర్మాగార నిర్మాణ వేగాన్ని పెంచనున్నట్లు తెలిసింది. ఏది ఏమైనా పులివెందుల వద్ద యూసీఐఎల్ మరో శుద్ధి కర్మాగారానికి చొరవ చూపుతోంది.



కడప శివారు ప్రాంతం బచ్చుంపల్లె చెరువువద్ద ఆదివారం రాత్రి నిమజ్జనానికి బారులుదీరిన వినాయక విగ్రహాలు



వినాయక నిమజ్జన కార్యక్రమాన్ని పరిశీలిస్తున్న ప్రభుత్వ, పోలీసు అధికారులు



కడపలో ఘనంగా గణేష్ నిమజ్జనం





వినాయక నిమజ్జన దృశ్యాలు, నిమజ్జన వేడుకను తిలకిస్తున్న ప్రజలు

కడప, కల్చరల్ : గత మూడు రోజులుగా పూజలందుకొన్న గణేషుని విగ్రహాలను ఆదివారం రోజున కడప నగరాన్ని ఆనుకొని ఉన్న జలాశయాల్లో నిమజ్జనం చేశారు. ప్రతి ఏటా గణేషుని విగ్రహాలను దేవునికడప చెరువులో నిమజ్జనం చేసే వారు. నీటి కొరత వల్ల ట్రాఫిక్ సమస్యలను దృష్టిలో ఉంచుకొని జిల్లా అధికారుల ఆధ్వర్యంలో జిల్లా యంత్రాంగం బచ్చుంపల్లి చెరువును నిమజ్జనానికి ఎంపిక చేశారు. జిల్లా ఎస్పీ పర్యవేక్షణలో కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేశారు. ప్రతి ప్రాంతానికి ప్రత్యేక మార్గాలు సూచించి సురక్షితంగా నిమజ్జన కార్యక్రమానికి చేయూతనిచ్చారు. ఎర్రముక్కపల్లె, ఐటీఐ కూడళ్ల నుంచి వినాయకనగర్, ఆలంఖాన్‌పల్లి మీదుగా ఒక మార్గం, ఆర్టీసీ, ఓల్డ్ బైపాస్, వైఎస్ఆర్ విగ్రహం తిరుపతి రోడ్డు మీదుగా బచ్చుంపల్లె చేరునట్లు మార్గనిర్దేశం చేశారు.

గట్టి భద్రతా ఏర్పాట్లు

ప్రతి విగ్రహానికి పోలీసు భద్రతను ఏర్పరచి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూశారు. బచ్చుంపల్లె చెరువు సమీపంలో బారికేడ్లు ఏర్పాటు చేశారు. క్రేన్‌ల సహాయంతో గజ ఈతగాళ్ల భద్రత, భారీ పోలీసు బందోబస్తుతో నిమజ్జన కార్యక్రమాన్ని నిర్వహించారు. డీఎస్పీ మసూమ్‌బాషా, సుధాకర్, ఏఎస్పీ శ్రీనివాసరెడ్డి నేతృత్వంలో సీఐ భాస్కర్‌రెడ్డిలు భద్రతా ఏర్పాట్లను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాసూమ్‌బాషా మాట్లాడుతూ ఎటువంటి అసౌకర్యం లేకుండా సీఐ, ఎస్ఐల ఆధ్వర్యంలో ప్రత్యేక దళాలు, పోలీసు సిబ్బందిని నియమించి అద్యంతం పర్యవేక్షించేలా ఏర్పాట్లు చేశామన్నారు. ఆర్డీవో చిన్నరాయుడు, కడప ఎమ్మార్వో ప్రేమంత్‌కుమార్ నిమజ్జన కార్యక్రమ ఏర్పాట్లను పరిశీలించారు.

ఉత్సాహంగా ఊరేగింపులు

గత మూడు రోజులుగా పూజలందుకొన్న వినాయక ఉత్సవ మూర్తులను ఆదివారం భక్తులు అత్యంత ఉత్సాహంగా నగర వీధుల్లో ఊరేగించారు. ప్రతి విగ్రహం సమీపంలో అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. భక్తులు విశేషంగా హాజరై స్వామి వారి ప్రసాదాన్ని ఆయా వీధుల ప్రజలతో కలిసి ఆనందంగా భోజన కార్యక్రమాలు జరుపుకున్నారు. అనంతరం యువత, పిల్లలు, మహిళలు, వృద్ధులనే తేడా లేకుండా నృత్యాలు చేయడం, రంగులు చల్లుకోవడం రిబ్బన్ బ్యాండ్లు ధరించి, డప్పులు వాయిస్తూ సంబరంగా ఊరేగింపులు నిర్వహించారు.

ఈ సందర్భంగా నృత్యాలు చేయడం బాణాసంచా కాల్చడం చేశారు. ఈ తంతు రాత్రి వరకు కొనసాగింది. పిల్లలు, మహిళలు సైతం బచ్చుంపల్లి చెరువు వరకు ట్రాక్టర్ల మీద అల్విన్ వాహనాల్లో తరలివచ్చి తమ స్వామికి ఘనంగా వీడ్కోలు పలికారు. నిమజ్జనం జరిగే ప్రాంతంలో ప్రసాదాలు పంచడం జరిగింది. కొంత మంది భక్తులు తమ పూజలందుకొన్న స్వామి నీటిలో ముంచు దృశ్యాలను చూసి కన్నీరు కార్చడం, పిల్లలు ఆ తంతును ఆసక్తిగా ఆశర్యంతో గమనించడం జరిగింది.

నంద్యాలలో భారీ మెజార్టీతో గెలుపుమాదే

● ఫలితం తరువాత వైసీపీలో ఎవరూ మిగలరు ● మంత్రి ఆదినారాయణరెడ్డి



విలేకరులతో మాట్లాడుతున్న మంత్రి ఆదినారాయణరెడ్డి

కడప, సెవెన్‌రోడ్స్: ముందుగా అనుకున్నట్లుగానే భారీ మెజార్టీతో నంద్యాలలో టీడీపీ గెలవబోతున్నదని మార్కెటింగ్ శాఖ మంత్రి సి.ఆదినారాయణరెడ్డి అన్నారు. ఫలితం రాగానే రాజకీయ పెనుమార్పులు తప్పవని వైసీపీలో ఎవరూ మిగలరని జోష్యం చెప్పారు. ఆయన ఆదివారం రోడ్లు భవనాల అతిథి గృహంలో విలేకరులతో మాట్లాడారు. రాష్ట్రంలో అభివృద్ధి అభూతకల్పన అని ప్రతిపక్షనేత జగన్ వ్యాఖ్యలకు నంద్యాల ఓటర్లు తగు రీతిలో బదులివ్వనున్నారని, సోమవారం ఫలితం తేటతెల్లం చేస్తుందన్నారు. మయసభలో లాగా వున్నది లేనట్లు, లేనిది వున్నట్లు ఊహించుకోవడం జగన్ నైజమని అందుకే జరుగుతున్న అభివృద్ధిని చూడలేక పోతున్నారన్నారు. తనకున్న ఆస్తులు తనవి కాదంటాడు, టీవీ లేదంటాడు, పేపర్ లేదంటాడు ఇలా అన్నీ పచ్చి అబద్ధాలు చెబుతూ ప్రజల్లో నవ్వులపాలు అవుతున్నారన్నారు. అభివృద్ధి చేసే పార్టీనే ప్రజలు ఆదరిస్తారని, అందుకు నంద్యాల ఫలితమే మంచి ఉదాహరణ అవుతుందన్నారు. నంద్యాలలో టీడీపీ భారీ మెజార్టీతో గెలుపొందినా వైసీపీ నేతలు తమ ఘోర అపజయాన్ని ఒప్పుకోకుండా కొత్త రకం కథలు అల్లుతారని ఎద్దేవా చేశారు. ఆస్తులే లేవని చెప్పే జగన్ మరి లక్ష కోట్లు ఎవరివో తేల్చి చెప్పాలన్నారు. నంద్యాల ఫలితం అనంతరం వైసీపీ ఖాళీ కావడం తథ్యమన్నారు.

రాయలసీమ సమస్యలపై పోరాటం



మాట్లాడుతున్న కేంద్ర కమిటీ సభ్యుడు గఫూర్

కడప, అర్బన్ : రాయలసీమ సమస్యలపై పోరాటాలు చేసి పరిష్కరిస్తామని, వెనుకబడిన ప్రాంతాలపై పాలకులు దృష్టి సారించకుంటే ఆందోళనలు తీవ్రతరం చేస్తామని సీపీఎం కేంద్ర కమిటీ సభ్యుడు గఫూర్ అన్నారు. సీపీఎం జిల్లా కార్యాలయంలో విభజన హామీలు- అమలుపై చంద్రశేఖర్ అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో ఉక్కు పరిశ్రమ ఏర్పాటు విభజన చట్టంలో స్పష్టంగా వుందని అయితే ఇంతవరకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆ మేరకు చర్యలు చేపట్టలేదన్నారు. బీజేపీ రాజ్యాంగం విలువలను మంటగలిపిందని ఆరోపించారు. రానున్న కాలంలో సీమ సమస్య పరిష్కారానికి పోరాటాలు చేస్తామన్నారు. కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి ఆంజనేయులు, నగర కార్యదర్శి రామమోహన్, నాయకులు మనోహర్, సత్యం, పాపిరెడ్డి, సుబ్బమ్మ, సుధాకర్ పాల్గొన్నారు.

సెక్యూరిటి గార్డ్స్ కావలెను

S.R. సినిమాస్ (సాయిబాబా) థియేటర్‌లో పనిచేయుటకు సెక్యూరిటి గార్డ్స్ కావలెను. Cont : 8985859945

Ajc-397094

WANTED TEACHERS

To Teach 3rd-5th 6 to 8th Eng.Phy,Hostel Facility for non local. 9866300506

Ajc-397093

EDUCATION

శ్రీనివాస ITI ప్రొద్దుటూరు ఎలక్ట్రీషియన్ సివిల్ సీట్లు, స్కాలర్‌షిప్‌కు అర్హులైన వారికి ఉచితశిక్షణ అడ్మిషన్లు, చివరి తేది: 29-8-2017, సంప్ర: 9490633112.

AJC-397181

CHANGE OF NAME

I, SYEDA ZUBEDA FATHIMA (OLD NAME), But, I CHANGE MY NAME AFTER MARRIAGE KNOWN As SYEDA ZUBEDA FATHIMA BEE (NEW NAME), W/o SAYED ARIFULLAH, D.No.15/46-3, Chennappa Street, Jammalamadugu, Y.S.R. Dist.

AJC-397340

బ్యూటిషియన్ కోర్సు నేర్పించబడును

కేవలం 2000/-లకే బ్యూటిషియన్ కోర్సు నేర్పించి సర్టిఫికేట్ ఇవ్వబడును. మరియు టైలరింగ్, హ్యాండ్ & జెర్రీ వర్క్స్ నేర్పించబడును. డి.సి.రోడ్, కడప. సెల్ : 9912470090.

Ajc-403807

ఇల్లు అమ్మబడును

SBI C.S.P ప్రాపర్టీస్, కడపనగరంలో వివిధ ప్రాంతంలో ఇల్లులు అమ్మకంనకు కలవు. 1)సాయిపేటలో 2 సెంట్ల ఇల్లు ఉత్తరముఖం డబుల్ బెడ్‌రూం 27 లక్షలు, 2)సాయిపేట సాయిబాబా గుడి సమీపంలో దక్షిణం ముఖం డబుల్ బెడ్‌రూం 30 లక్షలు, 3)అల్మాస్‌పేట మెయిన్‌రోడ్ కమర్షియల్ బిల్డింగ్ 1 సెంటు (400 S.F.T) 40 లక్షలు, 4)ద్వారకానగర్ 6 సెంట్లు స్థలం+ ఇల్లు 95 లక్షలు, 5)ఆలంఖాన్‌పల్లె మెయిన్‌రోడ్ సమీపంలో 3 సెంట్లు ఇల్లు తూర్పు ముఖం (G+1)-26 లక్షలు, 6)సాయిప్రతాప్ నగర్ అవదూత టెంపుల్ దగ్గర 2 సెంట్లు తూర్పు ముఖం- 22 లక్షలు, 8)చిన్నచౌక్ నెహ్రూనగర్ ప్రక్కన విద్యుత్‌నగర్‌లో తూర్పు ముఖం 3సెంట్ల ఇల్లు-26 లక్షలు, లోన్ సౌకర్యం కలదు, SBI CSP యర్రముక్కపల్లి, P.F ఆఫీస్ ఎదురుగా, కడప, సెల్: 9703749611, 9866438080.

AJC-397447

Direct Jobs

Rayalaseema Company need Staff. Q: Any Degree, B.Tech, M.B.A., Diploma Pharmacy, 18-26 Males Earn : 10,500-14,500/-+ No Free Room, 9949057598

AJC-397277

[illegible]

[illegible] 10,000/- [illegible] 9966158007

AJA-397517

[illegible]

[illegible] 2,900/- [illegible] : 97003 12403.

AJT - 5200

పాఠకులకు సూచన:

క్లాసిఫైడ్ ప్రకటనలకు స్పందించే ముందు పూర్తిగా విచారించి తగిన నిర్ణయం తీసుకోగలరు. ప్రకటనదారు ప్రకటిస్తున్న లేదా చేసుకుంటున్న క్లయిమ్‌లతో మా పత్రికకు ఎటువంటి సంబంధం లేదు.

బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు.

పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు. - మేనేజర్

తాళ్ళపాకలో ఇరువర్గాల ఘర్షణ - కేసు నమోదు

రాజంపేట టౌన్ : రాజంపేట మండలం తాళ్ళపాక గ్రామ పంచాయతీలో ఓ ఇంటి సమీపంలో రాయి సమస్యపై ఇరువర్గాలు ఘర్షణకు పాల్పడ్డారు. ఇరువర్గాల ఫిర్యాదు మేరకు సంఘటనా స్థలం పరిశీలించిన ఎస్ఐ మహేష్ పూర్తి వివరాలు సేకరించి ప్రాథమిక సమాచారం మేరకు కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

ఘనంగా గణేష్ నిమజ్జనాలు



రాజంపేటలో ఊరేగింపులో గణనాధుడు



సిద్ధవటంలో నిమజ్జనానికి తరలివచ్చిన విగ్రహాలు



వినాయక నిమజ్జనాలను పర్యవేక్షిస్తున్న డీఎస్పీ రాజేంద్ర



వినాయకుడిని నిమజ్జన కార్యక్రమానికి తీసుకెళుతున్న దృశ్యం

రాజంపేట టౌన్ : వినాయక చవితి సందర్భంగా ఆదివారం భారీ ఎత్తున గణేష్ నిమజ్జనాలు జరిగాయి. రాజంపేట పట్టణంలో సుమారు 100 విగ్రహాలు నిమజ్జన కార్యక్రమంలో పాల్గొన్నాయి. పట్టణంలోని అనేక వీధుల్లోని యువకులు కేరింతలు కొడుతూ బాణా సంచా పేలుస్తూ నిమజ్జనాలు చేశారు. ఈ సందర్భంగా రాజంపేట పోలీసులు భారీ బందోబస్తు నిర్వహించారు. గణేష్ నిమజ్జనం సందర్భంగా ఆదివారం ఉదయం నుంచి సాయంత్రం వరకు బాణా సంచా మోతలతో యువకుల కేరింతలతో దద్దరిల్లింది. మరికొన్ని చోట్ల గణనాధుడు పూజలందుకుంటున్నాడు.

నిమజ్జనాలకు పోలీసు బందోబస్తు

వినాయక పర్వదినాన్ని పురస్కరించుకొని గణనాధుడు నిమజ్జనానికి వెళ్ళే సమయంలో పోలీసులు, డీఎస్పీ రాజేంద్ర మడుగుల వద్ద బందోబస్తును ఏర్పాటుజేశారు. ఈ సందర్భంగా డీఎస్పీ రాజేంద్ర మాట్లాడుతూ ఒక్కొక్కటి వారీగా మడుగులో నిమజ్జనానికి వెళ్ళాలని, క్రేన్ సహాయంతో నిమజ్జనాన్ని గావించాలన్నారు. అనంతరం మడుగులవద్ద, రాజంపేట పాతబస్టాండులో పోలీసులతో పరిస్థితుల గురించి డీఎస్పీ చర్చించారు.

ఒంటిమిట్టలో..

ఒంటిమిట్ట : మండలంలో ఆదివారం గణేష్ నిమజ్జనం వైభవంగా జరిగింది. వినాయక చవితి పండుగను పురస్కరించుకొని మూడు రోజుల పాటు పూజలందుకున్న గణనాధుడిని ఆదివారం ట్రాక్టర్లపై ఆశీనులు చేశారు. అనంతరం బ్యాండు మేళాల మధ్య యువకులు రంగులు చల్లుకుంటూ బాణా సంచా పేలుస్తూ ఆనందోత్సాల మధ్య గణనాధుడిని ఊరేగించారు. ఈ సందర్భంగా మహిళలు కాయా కర్పూరం సమర్పించి భక్తిని చాటుకున్నారు. అనంతరం గణేష్ విగ్రహాలను సిద్దవటం పెన్నానదికి తీసుకెళ్ళి ఘనంగా నిమజ్జనం చేశారు. ఒంటిమిట్ట, కొత్త మాధవరంతో పాటు దాదాపు మండల వ్యాప్తంగా 40 వినాయక విగ్రహాల దాకా ఆదివారం నిమజ్జనం చేశారు.

సుండుపల్లెలో..

సుండుపల్లె : మండలంలోని స్థానిక వైశ్యబజారు, దిన్నెమీద బలిజ పల్లె, బేరిపల్లె తదితర ప్రాంతాల్లో ఆదివారం సాయంత్రం వినాయకుని నిమజ్జనాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యేకంగా అలంకరించిన వాహనంలో వినాయకుడిని కొలువుదీర్చి కుంకాలు చల్లుకుంటూ చెక్కభజనలు, కోలాటాల మధ్య నిమజ్జన కార్యక్రమాలు చేపట్టారు.

వీరబల్లిలో..

వీరబల్లి : మండల వ్యాప్తంగా పలు గ్రామాల్లో వినాయకుని విగ్రహాలను ఆదివారం వైభవంగా నిమజ్జన కార్యక్రమం నిర్వహించారు. ప్రజలు, మహిళలు, పిల్లలు, యువకులు వసంతాలు చల్లుకుంటూ సందడి చేశారు. వర్షాలు విస్తారంగా కురవడంతో పలు చెరువుల్లో, కుంటల్లో నీరు కళకళలాడుతూ ఉండడంతో గ్రామస్తులు ఎక్కడికక్కడ నిమజ్జన కార్యక్రమాలు నిర్వహించారు. గుర్రప్పగారిపల్లె పంచాయతీల్లోని కుర్వపల్లెలో బీసీ సెల్ మాజీ అధ్యక్షుడు బొగ్గుల రెడ్డెయ్య ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయకుడి విగ్రహాన్ని ఆదివారం సాయంత్రం సమీపంలోని శివాలయం వద్ద ఉన్న పాలెం చెరువులో వినాయకుని నిమజ్జనం చేశారు. గ్రామానికి చెందిన ఈశ్వరయ్య, శ్రీనివాసులు, సిద్దయ్య, నరేష్, గిరి యువకులు హాజరైన భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేస్తూ నిమజ్జన సమయంలో ఎటువంటి ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు తీసుకున్నారు.

నందలూరులో..

నందలూరు : మండలంలోని చెన్నయ్యగారిపల్లె గ్రామంలో ఏర్పాటు చేసిన వినాయకుని ప్రతిమ వద్ద ఆదివారం ఉదయం నిర్వహించిన లడ్డు వేలం పాటలో యర్రచెర్లోపల్లె సర్పంచ్ దేవిశెట్టి పార్వతి 31వేల రూపాయలు పాటపాడి వేలంపాటలో లడ్డును దక్కించుకున్నారు. మధ్యాహ్నం దేవిశెట్టి సుదర్శన్ అధ్వర్యంలో భక్తులకు పెద్దఎత్తున అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. అనంతరం నిమజ్జన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పెద్దఎత్తున భక్తులు పాల్గొన్నారు. మండలంలోని నాగిరెడ్డిపల్లె మేజర్ గ్రామ పంచాయతీ గాంధీనగర్‌లో ఏర్పాటు చేసిన వినాయకుని మంటపం వద్ద ఆదివారం మధ్యాహ్నం భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. వేల్పుల మురళీ అధ్వర్యంలో ఈ అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఆర్.ఎస్.రోడ్డులోని ఎన్.టి.ఆర్ నగర్ వద్ద ఏర్పాటు చేసిన వినాయకుని ప్రతిమ వద్ద ఉట్టి కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో పెద్దఎత్తున భక్తులు పాల్గొన్నారు.

సిద్దవటంలో..

సిద్దవటం : సిద్దవటం పెన్నానదిలో పోలీసు భారీగా బందోబస్తు నిర్వహించి క్రేన్‌ల సహాయంతో విగ్రహాలను నదిలో నిమజ్జనం చేశారు. భక్తులు పెద్దఎత్తున తరలివచ్చారు. ఈ సందర్భంగా రాజంపేట డీఎస్పీ రాజేంద్ర, ఒంటిమిట్ట సీఐ రవికుమార్, సిద్దవటం ఎస్ఐ అరుణ్‌రెడ్డి పరిశీలించారు. ఆదివారం ఒక్క రోజే దాదాపు 200 విగ్రహాల వరకు నిమజ్జనం జరిగినట్లు ఎస్ఐ తెలిపారు. నిమజ్జన వేడుకలకు కడప, సిద్దవటం, అట్లూరు, బద్వేల్, ఒంటిమిట్ట మరికొన్ని ప్రదేశాల నుంచి భారీగా విగ్రహాలు తరలివచ్చాయి. ఎలాంటి అవాంఛనీయ సంఘటన లు చోటుచేసుకోకుండా పోలీసులు ముందు జాగ్రత్తగా నది వద్దకు భక్తులు రాకుండా బయటే అడ్డుకుంటున్నారు. అదేవిధంగా ఎస్ఐ అరుణ్‌రెడ్డి, ఏఎస్ఐ చెన్నయ్య, సిద్దవటం సిబ్బంది, క్రేన్ దగ్గర ఉండి విగ్రహాలను త్వరితగతిన నిమజ్జనం చేయించి ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా పునరుద్దరించారు. మండలంలోని నేకనాపురం గ్రామంలో లడ్డు అదే గ్రామానికి చెందిన పిడుగు యల్లారెడ్డి 12వేల రూపాయలకు వేళం పాటలో దక్కించుకున్నారు. ఈ కార్యక్రమంలో తిప్పారెడ్డి, సుబ్బారెడ్డి, చిన్నసుబ్బారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలు

త్వరలో సీఎం సమక్షంలో పరిష్కారం

● రాష్ట్ర ఎన్జీవో ప్రధాన కార్యదర్శి ఎన్.చంద్రశేఖర్‌రెడ్డి



శ్రీదేవిని సన్మానిస్తున్న ఎన్జీవో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్‌రెడ్డి

రాజంపేట : రాష్ట్రంలోని ప్రభుత్వ ఉద్యోగుల, కాంట్రాక్ట్ ఉద్యోగుల సమస్యలు సీఎం సమక్షంలో త్వరలో పరిష్కారం కానున్నాయని ఈ మేరకు చర్చలు జరిపామని ఇందుకు ముఖ్యమంత్రి స్పష్టమైన హామీ ఇచ్చారని రాష్ట్ర ఎన్జీవో ప్రధాన కార్యదర్శి ఎన్.చంద్రశేఖర్ రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం రాజంపేటకు వచ్చిన ఆయన స్థానిక ఎన్జీవో హోంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ కాంట్రాక్ట్ ఉద్యోగుల 50శాతం జీతంపెంచుటకు ప్రభుత్వంతో సంప్రదింపులు జరుపుతున్నామని, త్వరలో సీఎం దీనిని పరిష్కరిస్తారన్నారు. ఉద్యోగుల సమస్యలు అయినటువంటి పీఆర్‌సీ బకాయిలు, కరువు బత్యం సమస్యలు పరిష్కరించడానికి అన్ని చర్యలు తీసుకున్నామని, సీఎం త్వరలోఈ సమస్యలు పరిష్కరిస్తారన్నారు. రాజంపేట ఎన్జీవో అసోసియేషన్ అధ్వర్యంలో ఎన్జీవో సమాచార పుస్తకాలు చందాదారులు అత్యధికంగా చేర్పించిన అధ్యక్షుడు ఎస్.వెంకటరమణ, కార్యదర్శి చంద్రశేఖర్‌రెడ్డి అభినందనీయులన్నారు.

● **శ్రీదేవికి ఘన సన్మానం :** ఆకేపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలోని బ్రాహ్మణపల్లె సబ్‌సెంటర్ నందు ఆరోగ్య కార్యకర్తగా పనిచేస్తున్న ఎ.శ్రీదేవి స్వచ్ఛశక్తి ప్రశంసా పత్రాన్ని గుజరాత్‌లో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ద్వారా పొందారని పేర్కొంటూ ఆమెకు సన్మానం చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఎన్జీవో ప్రధాన కార్యదర్శి ఎన్.చంద్రశేఖర్‌రెడ్డి అధ్వర్యంలో శ్రీదేవిని ఘనంగా సన్మానించి మెమొంటో అందజేశారు. ప్రధానమంత్రి చేత సన్మానం పొందిన శ్రీదేవి ఆరోగ్య కార్యకర్తగా చేస్తున్న కృషి అభినందనీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్జీవో సంఘ మాజీ అధ్యక్షుడు లావలూరి శ్రీనివాసులు, రైల్వేకోడూరు ఎన్జీవో అధ్యక్షుడు ఓబులేసు, కోశాధికారి వరదయ్య, వైస్ ప్రసిడెంట్ రామాంజనేయులు, మురళీ, వెంకటసుబ్బయ్య, చంద్రమౌళి, కవిత, ప్రభావతి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా ముత్తుమారెమ్మ జాతర



అమ్మవారికి అంబళ్ళను తీసుకొస్తున్న మహిళలు

నందలూరు : మండలంలోని నాగిరెడ్డిపల్లె గ్రామం హరిజనవాడలో వెలసిన శ్రీముత్తుమారెమ్మ జాతర ఆదివారం మధ్యాహ్నం అత్యంత వైభవంగా జరిగింది. పెద్దఎత్తున మహిళలు భక్తి శ్రద్దలతో అంబళ్ళను తలమీదపెట్టుకొని ఊరేగింపుగా ఆలయం వద్దకు చేరి అంబళ్ళను సమర్పించి తమ మొక్కుబడులను తీర్చుకొన్నారు. నాగిరెడ్డిపల్లె మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ సమ్మెట శివప్రసాద్ అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త స్వా మిఏలుమలై, ఆలయ కమిటీ సభ్యులు భా స్కర్, ఎద్దుల నాగభూషణం, ఎంపీటీసీ శ్రీరాములు, వార్డు మెంబర్ తోట శివశంకర్, టీడీపీ నాయకులు హెచ్‌డి ప్రసాద్, నార పుశెట్టి శివకుమార్, అన్నమాచార్య పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఏనుగుల బాలాం జనేయులు పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు.

మా ఊరి బడి.. బంగారు గుడి...

● ఆదర్శ ఉపాధ్యాయుల కృషి ఫలితం.. కార్పొరేట్‌ను ఢీకొంటున్న వైనం...
● క్రమం తప్పని నైజం.. వృత్తే వీరి దైవం... ● ఆదర్శంగా నిలుస్తున్న ఎగువబసినాయుడుగారిపల్లె ప్రాథమిక పాఠశాల

రాజంపేట : రాజంపేట పట్టణ పరిధిలోని కూచివారిపల్లె పంచాయతీ ఎగువబసినాయుడుగారిపల్లె ప్రాథమిక పాఠశాల చదువులో ఆదర్శప్రాయంగా నిలుస్తోంది. ఇక్కడ పనిచేస్తున్న ఇరువురు ఉపాధ్యాయులు వృత్తినే దైవంగా భావించి క్రమం తప్పకుండా నిమిషం ఆలస్యం లేకుండా పాఠశాలకు వెళుతూ చుట్టుపక్కల ప్రజలను చైతన్య పరిచి వారి పిల్లలను తమ పాఠశాలలో చేర్పించడమే కాక విద్యాబుద్ధులను నేర్పించడంతో ఆ పాఠశాల రూపురేఖలే మారిపోయింది. రెండేళ్ళ కిందట ఈ పాఠశాలలో చేరే వారే లేరు.. కార్పొరేట్ విద్యపై మక్కువ పెంచుకున్న అగ్రవర్ణాల ప్రజలందరూ ప్రైవేటు పాఠశాలలో తమ పిల్లలందరినీ చేర్పించడంతో ఈ పాఠశాల మనుగడ ప్రశ్నార్ధకంగా మారింది. ఈ సమయంలో ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు సంగరాజు చంద్రరాజు, సహ ఉపాధ్యాయుడు ఆలం చంద్రయ్య సంఘటితంగా కృషి చేసి చుట్టుపక్కల పేద ప్రజలను ప్రధానంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాలను కలిసి తమ పాఠశాలలో వారి పిల్లలను చేర్పించాలని అభ్యర్థించారు. అంతేకాక ఇతర ప్రాంతాల నుంచి గృహనిర్మాణ కార్మికులుగా వచ్చిన వారిని కలిసి తమ పాఠశాలలో మీ పిల్లలను చేర్పిస్తే ఉన్నత విద్యా ప్రమాణాలు నేర్పిస్తామని వారిని ప్రోత్సహించారు. అంతేకాక పిల్లలకు కావాల్సిన విద్యా సామగ్రిని సొంత ఖర్చులతో అందజేశారు. వారికి కావాల్సిన పలకలు, నోటుపుస్తకాలు, పెన్నులు, పెన్సిల్‌లు, బలపాలు అందజేశారు. దాత శివ సహాయంతో 10వేల రూపాయలు ఖర్చు చేసి విద్యార్థులకు అవసరమైన పుస్తకాల బ్యాగులను కొనిచ్చారు. అంతేకాక క్రమం తప్పకుండా ఇరువురు పాఠశాలకు వెళుతూ చక్కగా విద్యాబోదన చేయడంతో ఒక్క సారిగా పరిస్థితి మారిపోయింది. కేవలం 10 మంది కూడా లేని విద్యార్థులు ఒక్క సారిగా 55 మందికి పెరిగారు. ఇరువురి కృషి ఫలితంగా విద్యార్థుల సంఖ్య గననీయంగా పెరగడంతో పాఠశాల పరిస్థితి మారిపోయింది. దీనికి తగ్గట్టు కార్పొరేట్ స్థాయిలో విద్యార్థులకు ఇంగ్లీషు విద్యతో పాటు జనరల్ నాలెడ్జ్ అం


హరితవనాన్ని పోలిన చెట్ల మధ్య వై.బి.ఎన్.పల్లె ప్రాథమిక పాఠశాల

శాలతో పాటు క్రీడలతో విద్యార్థులను పాఠశాలపై మక్కువ పెంచారు. అంతేకాక మధ్యాహ్న భోజనాన్ని రుచికరంగా అందించేట్లు వంట మనిషితో మాట్లాడి వారే స్వయంగా వంటలను రుచిచూసి వారి స్వహస్తాలతో ప్రతి మధ్యాహ్నం ప్రేమతో భోజనం పెట్టి పిల్లల్లో ఒకరిగా కలిసిపోయి పాఠశాల అంటే తమ సొంత ఇల్లుగా మార్చేశారు. దీంతో ఒక్క సారి పాఠశాల కార్పొరేట్ స్థాయిలో విద్యాబోదనకు మార్గంగా మారింది. పాఠశాల ఆవరణమంతా చెట్లు నాటించి హరితవనంగా మార్చేశారు. చల్లని చెట్ల మధ్య పాఠశాలను ఉంచి ప్రతి రోజూ విద్యార్థులకు క్రీడాపోటీలను నిర్వహిస్తున్నారు. పాఠశాల గోడలపై స్వాతంత్ర్య సమరయోధుల, దేశనాయకుల ఫొటోలను ఉంచి వారు చేసిన గొప్పను విద్యార్థులకు తెలియచెబుతున్నారు. ఏ నుంచి జెడ్ వరకు అన్ని ఎబిసిడీలు, అ, ఆ నుంచి ఱ వరకు తెలుగు అక్షరాలు, పదాలు ఇలా అనేకం రాయించి విద్యార్థులకు వాటిని చెబుతూ వారిలో చైతన్యం నింపుతున్నారు. అదే క్రమంలో కార్పొరేట్ స్థాయిలో విద్యార్థులకు దాతల సాయంతో బల్లలు వేయించి వారిలో కొత్త ఉత్సాహాన్ని నింపారు.

ఈ విధంగా ఉపా ధ్యాయులు సంగరాజు చంద్రరాజు, ఆలం చం ద్రయ్య చేసిన కృషి వల్ల పట్టణంలోని కార్పొరేట్ పాఠశాలలను ఢీకొంటూ విద్యార్థుల సంఖ్యలో గననీయంగా పెంచుకుంటూ ఆదర్శ పాఠశాలగా ఎగువబసినాయుడుగారిపల్లె పాఠశాల నిలుస్తోంది.




విద్యార్థులకు స్వయంగా భోజనం వడ్డిస్తున్న ఉపాధ్యాయులు సంగరాజు చంద్రరాజు, ఆలం చంద్రయ్య, పాఠశాల విద్యార్థులకు కార్పొరేట్ స్థాయిలో బల్లలు, విద్యాబోదన చేస్తున్న ఉపాధ్యాయులు చంద్రరాజు, ఆలం చంద్రయ్య

ఎస్టీయూ ధర్నాను విజయవంతం చేయండి

రాజంపేట టౌన్ : కడప కలెక్టరేట్ కార్యాలయం వద్ద సీపీఎస్ రద్దు కోరుతూ మంగళవారం జిల్లా స్థాయిలో ఎస్టీయూ నిర్వహిస్తున్న ధర్నాను విజయవంతం చేయాలని ఎస్టీయూ, సీపీఎస్ రాష్ట్ర కన్వీనర్ రవిశంకర్‌రెడ్డి పిలుపునిచ్చారు. ఆదివారం ఆయన రాజంపేటలో మాట్లాడుతూ గతంలో తాలూకా స్థాయి నుంచి దేశ రాజధాని వరకు ఎస్టీయూ చేసిన పోరాటాల ఫలితంగా గ్రాడ్యుయేటీ ఫ్యామిలీ ఫెన్షన్ ఉత్తర్వులు సాధించుకున్నామన్నారు. రాష్ట్రంలో 1.60లక్షల మంది సీపీఎస్ ఉద్యోగులకు సామాజిక భద్రత కలగాలంటే సీపీఎస్‌ను రద్దు చూపి పాత ఫెన్షన్ విధానాన్ని అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామన్నారు. రాజంపేటలో నిర్వహించిన సమావేశంలో రాష్ట్ర కౌన్సిలర్ ఆదిశేషారెడ్డి, జిల్లా కౌన్సిలర్ సుబ్రమణ్యంరాజు, మండల అధ్యక్షుడు ఓబులేసు, ప్రధాన కార్యదర్శి స్వామినాథ్ తదితరులు పాల్గొన్నారు.

మిలియన్ మార్చ్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

రాజంపేట రూరల్ : రాష్ట్ర వ్యాప్తంగా పనిచేస్తున్న వీఆర్వోల సమస్యలపై నిర్వహించే ఏపీసీపీఎస్ ఎంప్లాయీస్ యూనియన్, ఏపీజేఏసీ సంయుక్త అధ్వర్యంలో సీపీఎస్ రద్దు, పాత ఫెన్షన్ అమలు చేయాలంటూ విజయవాడలో 9వ నెలలో 1వ తేదీన మిలియన్ మార్చ్ ర్యాలీని నిర్వహిస్తున్నట్లు రాజంపేట వీఆర్వోల సంఘం అధ్యక్షుడు బుజంగరావు తెలిపారు. ప్రస్తుతం ఏపీలోని 13 జిల్లాల్లో పనిచేస్తున్న 8330 మంది వీఆర్వోల్లో 4600 ప్రమోటీ, 1800 రిక్రూట్‌లు, నామినీ నుంచి వచ్చిన వారు 1000 మంది తదితర వివిధ రకాల్లో ఉద్యోగాలు పొందిన వీఆర్వోలకు కంట్రిబ్యూటరీ ఫెన్షన్ రద్దు చేసి పాత ఫెన్షన్ అమలు చేయాలని తద్వారా 1.87.000 కుటుంబాలకు మంచి జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ అంశంపై ర్యాలీ నిర్వహిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.

గుర్తు తెలియని వ్యక్తి మృతి

రాజంపేట టౌన్ : రాజంపేట మండల పరిధిలోని బోయనపల్లె వైజంక్షన్ సమీపం గల తిరుమల వైన్స్ సమీపంలో గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందినట్లు ఎస్ఐ మహేష్ తెలిపారు.

శనివారం రాత్రి నందలూరుకు చెందిన మల్లికార్జున అనే ద్విచక్ర వాహనాదారుడు గుర్తు తెలియని వ్యక్తిని ఢీకొనడంతో రోడ్డుమీదపడి ఇరువురికిగా యాలై ఆసుపత్రికి తరలించగా గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందగా మల్లికార్జునకు గాయాలైయ్యాయి. దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

శ్మశానవాటిక స్థలం ఆక్రమణ

నందలూరు : తెల్లదొరల కాలం నుంచి ఉన్న స్మశాన వాటిక స్థలం కబ్జాకు గురైందని నందలూరు బ్లెస్సింగ్ ఆంధ్ర క్రిస్టియన్ అసోసియేషన్ అధ్యక్షుడు వేపగుంట డేవిడ్ కళ్యాణ్‌రాజ్ ఆరోపించారు. ఆదివారం వి లేకరులతో మాట్లాడుతూ గొల్లపల్లెకు సమీ పంలో చెయ్యేరు నది వద్ద ప్రభుత్వ లెక్క ప్రకారము 4.10ఎకరాల స్థలం ఉంటే ప్రస్తు తం 32 సెంట్లు మాత్రమే ఉన్నదని అన్నారు. క్రైస్తవులు ఎవరైనా చనిపోతే వేరే స్థలంలో పూడ్చాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఆ స్థలం వద్దకు వెళ్ళాలంటే రైల్వే ట్రాక్ దాటాలంటే చాలా ప్రమాదకరంగా, ఇబ్బంది కరంగా ఉందన్నారు. ఇప్పటికైనా రెవెన్యూ అధికారులు ఈ విషయాన్ని గుర్తించి చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. కబ్జాకు గురైన స్థలాన్ని గుర్తించి సర్వే చేయించి స్మశాన వాటికకు కేటాయించాలని ఆయనకోరారు.

అన్నమయ్య డ్యాంలోకి చేరిన 500 క్యూసెక్కుల నీరు

రాజంపేట రూరల్ : రాజంపేట మండలం అన్నమయ్య ప్రాజెక్టులోకి 500 క్యూసెక్కుల నీరు వస్తున్నట్లు ఏఈ నాయక్ తెలిపారు. శనివారం కూడా ఇంతే మొత్తంలో డ్యాంలోకి నీరు రావడం జరిగిందని, ఇది కేవలం వర్షపు నీరేనన్నారు.

టంగ్ ట్విస్టర్స్

1. Clean clams crammed in clean cans.
2. There those thousand thinkers were thining how did the other three thieves go through.
3. Singing Sammy sung songs on sinking sand.
4. Picky people pick Peter Pan PeanutButter, 'tis the peanut-butter picky people pick.

సూక్తి

అసత్యంతో సాధించే విజయం కంటే.. సత్యంతో సాధించే పరాజయమే మేలు.


ఔనా!



డాల్ఫిన్లు ప్రతి అరగంటకు ఒకసారి సముద్ర ఉపరితలానికి వచ్చి ఊపిరి పీల్చుకుంటాయి.

అద్దాల మయసభ

అదో అద్దాల దారి. అందులో అడుగుపెట్టామో.. ఎటు వైపు చూసినా ప్రతిబింబాలే కనిపిస్తాయి. ఏ దిక్కుకు వెళ్లాలో అర్థం కాదు. కాలు తీసి కాలు వేద్దామంటే.. అంతా అయోమయం. అద్దాల తళుకులు, మిరుమిట్లుగొలిపే కాంతులు కనులను మాయ చేస్తాయి. మరి అద్దాల దారుల్లో అసలు దారేదో కనుక్కోవడమే దీని ప్రత్యేకత. ఇదో 'దారి కనుక్కోండి' పజిల్ అన్న మాట. సింగపూర్‌లోని 'విజ్ఞాన కేంద్రం'(సైన్స్ సెంటర్)లో ఆకట్టుకుంటున్న ఈ 'మిర్రర్ మేజ్' ఓ ఆధునిక మయసభ అన్నమాట!





'దారి కనుక్కోండి' పజిల్ అంటే చాలామందికి ఎంతో ఇష్టం. చాలా దేశాల్లో రకరకాల 'మేజ్ పజిళ్లు' పర్యాటకులను ఆకట్టుకుంటాయి. మొక్కజొన్న, పొద్దు తిరుగుడు తోటల్లోనూ తికమక పెట్టే దారులు ఏర్పాటు చేస్తుంటారు. అలానే సింగపూర్‌లో 'సైన్స్ సెంటర్' ఏర్పాటు చేసి 40 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా ఇటీవలే అందులో ఓ 'మిర్రర్ మేజ్'ను ఏర్పాటు చేశారు. పెద్ద పెద్ద అద్దాలు ఫ్రేములతో దీన్ని తీర్చిదిద్దారు. ఇందులోకి అడుగుపెడితే చాలు.. పైనా, కిందా, ఎటు వైపు చూసినా అద్దాల అందాలే. ఒకటికి పది ప్రతిబింబాలు కనిపిస్తుంటే.. అంతా అయోమయంగా తోస్తుంది. ఎటువైపు వెళ్లాలో తెలియదు. దారి ఉంది కదా అని అటు వైపు వెళ్లామో.. అంతే అది 'డెడ్ ఎండ్'ను సూచిస్తుంది. ప్రతి మలుపులో భ్రమింపచేసే ఎన్నో మాయలు. అసలు దారి ఎటు ఉందో తెలుసుకుంటే ఈ పజిల్ పూర్తి చేసినట్టే. ఈ అద్దాల గందరగోళానికి తోడు, మిరుమిట్లు గొలిపే లైట్ల కాంతులు కళ్లను తప్పుదోవ పట్టిస్తాయి. మొత్తంగా 270 చదరపు మీటర్ల విస్తీర్ణంలో ఉన్న ఆ అద్దాల మేజ్ సందర్శకులన ఎంతగానో ఆకట్టుకుంటోంది. ఈ మేజ్ సెప్టెంబర్ వరకు పర్యాటకుల కోసం అందుబాటులో ఉంటుంది. మయసభను తలపిస్తున్న ఈ మాయ అద్దాల దారిలో నడుస్తూ, తెగ సంతోషపడుతు ఆ జ్ఞాపకాల్ని తమ సెల్‌ఫోనుల్లో బంధించుకుంటున్నారు. ఎవరైనా ఉచితంగానే మిర్రర్ మేజ్‌ను సందర్శించవచ్చు.

- **ఆసియాలోని అతి పెద్ద 'మిర్రర్ మేజ్'గా ఇది రికార్డు సృష్టించింది.**
- **కాంతి భౌతిక ధర్మంతో పాటు, రంగులు కలిగించే భ్రమను సందర్శకులకు తెలియజేయడమే ఈ మిర్రర్ మేజ్ లక్ష్యమని నిర్వాహకులు అంటున్నారు.**
- **బ్రిటన్‌కు చెందిన ప్రముఖ మేజ్ డిజైనర్ 'అడ్రియన్ ఫిషర్' ఈ మేజ్‌ను రూపొందించాడు.**

నవ్వుల్ నవ్వుల్

లంబూ : ఏరా! మేధావీ కొత్త కారు కొన్నావట? ఏ కంపెనీది?

మిస్టర్ మేధావి : కంపెనీ పేరు గుర్తుకు రావడం లేదు కానీ 'టీ'తో స్టార్ట్ అవుతుంది.

లంబూ : అవునా! నాది పెట్రోల్ పోస్తే గానీ స్టార్ట్ కాదు.

చెప్పగలరా?


వనంలో ఉన్నా కానీ మనంలో లేను
దివిలో ఉన్నా కానీ భువిలో లేను
నత్తిలో ఉన్నా కానీ సుత్తిలో లేను
అయితే ఇంతకీ నేనెవర్నో చెప్పగలరా?

మీకు తెలుసా?




పడుకున్నప్పటికంటే టీవీ చూస్తుంటేనే ఎక్కువ క్యాలరీలు ఖర్చు అవుతాయి.

బొమ్మ గీయండి



దారి కనుక్కోండి



రంగులు వేయండి



జవాబులు

చెప్పగలరా? : వదిన
జంతర్‌మంతర్ :
1. మెలకువ
2. వినియోగం
3. సుప్రభాతం
4. పంచాయతి

జంతర్‌మంతర్

1. మెకువల ▸ ....
2. వియోనిగం ▸ ....
3. భాతంసుప్ర ▸ ....
4. చాపంయతి ▸ ....

చుక్కలు కలపండి




గణపతి బప్పా మోరియా యువకుల్లో భక్తిభావం


శుభకరునికి మహిళల మంగళ నీరాజనం


దండాలయ్యా ఉండ్రాలయ్యా..

హాయ్.. హాయ్.. గణేషా.. బై బై విఘ్నేషా...

గంగ ఒడిలో గౌరీతనయ

యువకుల కేరింతల నడుమ నిర్విఘ్నంగా గణనాథుని నిమజ్జనం


నిమజ్జనానికి గణనాథుని ఊరేగింపుగా తీసుకు వస్తున్న దృశ్యం


కడప శివారు ప్రాంతం బచ్చుంపల్లి చెరువులో వినాయక నిమజ్జనం చేస్తున్న దృశ్యం


కడపలో నిర్విఘ్నపతి నిమజ్జన దృశ్యాలు



మూడు రోజులుగా వినాయక చవితి పూజలందుకున్న వినాయక విగ్రహాలను ఆదివారం యువత , పిల్లలు, మహిళలు, వృద్ధులు అనే తేడా లేకుండా అత్యంత ఉత్సాహంగా నృత్యాలు చేయడం, రంగులు చల్లుకోవడం రిబ్బన్ బ్యాండ్లు ధరించి, డప్పులు వాయిస్తూ సంబరంగా ఊరేగింపులు నిర్వహించారు. కడప శివారు ప్రాంతం బచ్చుంపల్లి చెరువులో, కేసీ కెనాల్‌లో గణపతి బప్పా మోరియా అంటూ నిమజ్జనం చేశారు. జిల్లా ఎస్పీ పర్యవేక్షణలో కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేశారు.






కేసీ కెనాల్‌లో గణేష్ నిమజ్జనం


పులివెందులలో భారీగా గణేష్ నిమజ్జనం ఊరేగింపు

కారు ఢీకొని యువకుడు మృతి

ఓబులవారిపల్లె : మండలంలోని రాష్ట్ర 4వ నెంబర్ రహదారి సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల వద్ద కారు ఢీకొని కొత్త మంగంపేటకు చెందిన యువకుడు ఆదివారం మృతి చెందాడు. సొంత పనిపైన కొర్లకుంటకు వెళ్ళి మంగంపేటకు వస్తుండగా రహదారిపై ఏర్పడ్డ గుంతలో మోటర్ సైకిల్ అదుపు తప్పి గుజ్జల వీరేష్(28) అనే యువకుడు పడిపోయాడు. వెనుకవైపు నుంచి వేగంగా వస్తున్న కారు ఢీకొనడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. ఎస్ఐ ప్రదీప్‌నాయుడు సంఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పోస్టుమార్టంకు పంపించారు. కారును స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేశారు. మృతుడు శిరీష్ మృతదేహానికి వై ఎస్సార్‌సీపీ నాయకులు వెంకటరమణారెడ్డి సహాయపడ్డారు.

వైభవంగా గణేష్ నిమజ్జనం

రైల్వేకోడూరు : పట్టణంలో మూడురోజులుగా నిర్వహిస్తున్న గణేష్ ఉత్సవాలు ఆదివారం ముగిశాయి. పురవీధుల్లో విగ్రహాలను ఊరేగించి ధర్మాపురం సమీపంలో ఉన్న అత్తిమానుమడుగులో నిమజ్జనం చేశారు. ముందస్తుగా రైలేవకోడూరు సీఐ కె.సాయినాథ్, ఎస్ఐలు వెంకటేశ్వర్లు, భక్తవత్సలంలు ఎలాంటి గొడవలు జరగకుండా అప్రమత్తం చేశారు. అత్తిమానుమడుగువద్ద పోలీసుబందోబస్తు ఏర్పాటు చేశారు. ముగిపంపు ఉత్సవాల్లో చాలామంది యువకులు డ్రస్‌కోడ్ ఏర్పాటు చేశారు. రంగనాయకులపేట, బలిజవీధి, వసంతనగర్, నరసరాంపేట, న్యూక్రిష్ణానగర్, క్రిష్ణానగర్, ధర్మాపురం, పగడాలపల్లె, శోడిశెట్టినగర్, కొత్తబజారు, అంకమ్మనగర్, శ్రీరామ్‌నగర్, రైల్వేస్టేషన్‌రూటు, వినాయకనగర్, సూర్యానగర్ తదితర ప్రాంతాల్లో సుమారుగా 100 విగ్రహాలకుపైగా నిమజ్జనం చేశారు. స్వామివారి లడ్డును వేలంపాటలు నిర్వహించారు. స్వామివారి ప్రసాదాలు భక్తులకు పంపిణీ చేశారు. భారీఎత్తున బాణాసంచాకాల్చారు. కార్యక్రమంలో వినాయకస్వామి నిర్వాహకులు సుగవాసిబాబు, శోడిశెట్టిమణి, లక్కాకులరాహుల్, పోతురాజుసుమన్ తదితరులు పాల్గొన్నారు.

రైల్వేకోడూరు రూరల్ : వినాయక చవితి సంధర్భంగా మూడవరోజు ఆదివారం మండలలంలోని పలుగ్రామాలలో గణేష్ నిమజ్జన కార్యక్రమం ఘనంగా జరిగింది. గ్రామాలలో విగ్రహాలు పెట్టి మూడురోజులపాటు పూజలు నిర్వహించిన ప్రజలు ఆధివారం సామూహికంగా వినాయక నిమజ్జనాన్ని నిర్వహించారు.

చిట్వేలిలో..

చిట్వేలి : మండలంలో వినాయక విగ్రహాల నిమజ్జనోత్సవం హోరెత్తించింది. ఆదివారం 60 విగ్రహాలను నిమజ్జనం చేశారు. మండలంలోని రాజుకుంట, దేవమాచుపల్లె, మాలేమార్పురం, నాగవరం చెరువుల్లో ఆయా గ్రామాల వినాయక విగ్రహాలను నిమజ్జనం చేయగా సుమారు 40 విగ్రహాలను యల్లమరాజుచె రువులో నిమజ్జనం చేశారు. ఆదివారం ఉదయం స్వామి వారి విగ్రహాలకు పూజలు నిర్వహించారు. అనంతరం గ్రామోత్సవాలు నిర్వహించి నిమజ్జనానికి తరలించారు. అన్ని గ్రామాల్లో మేళతాళాలు, బ్యాండు మేళం, డప్పుల వాయిధ్యం, భారీగా బాణా సంచా ప్రేలుళ్ళు, భక్తుల కేరింతలు, బ్యాన్సుల మధ్య రంగులు చల్లుకుంటూ నిమజ్జనోత్సవాన్ని హోరెత్తించారు.

● **పోలీసు రెవెన్యూ సమన్వయంతో నిమజ్జనం :** పోలీసు, రెవెన్యూ శాకలు సమన్వయంతో వ్యవహరించి యల్లమరాజు చెరువులో నిమజ్జనానికి విస్తృత ఏర్పాట్లు చేశారు. నిమజ్జనం సందర్భంగా ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా అన్ని ఏర్పాట్లు చేసినట్లు పోలీసు, రెవెన్యూ వర్గాలు తెలిపాయి. ఎస్ఐ డాక్టర్ నాయక్, ఏఎస్ఐ నరసింహులు, కానిస్టేబుల్‌లు, ఆర్ఐ రామ్మోహన్, వీఆర్వో వెంకటసుబ్బయ్యలు నిమజ్జ నోత్సవాన్నిపర్యవేక్షించారు.

ఓబులవారిపల్లెలో..

ఓబులవారిపల్లె : మండలంలో ఆదివారం వినాయక విగ్రహాలను ఘనంగా నిమజ్జనం చేశారు. అనంతరాజుపేట, మంగంపేట, ముక్కావారిపల్లె, కొర్లకుంట, యల్లాయపల్లె, గోవిందంపల్లె, శేషక్కగారిపల్లె, బొమ్మవరం, బి.పి. రాచపల్లె, బి.కమ్మపల్లె, తదితర గ్రామాల్లోని వినాయక విగ్రహాలను నిమజ్జనం చేశారు. గోవిందమ్మ కుంటలో వినాయక నిమజ్జనానికి ఓబులవారిపల్లె ఎస్ఐ ప్రదీప్‌నాయుడుతో పాటు రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ బాషా, వారి సిబ్బంది గట్టి బందోబస్తును ఏర్పాటు చేశారు. గ్రామాల్లో అన్నదాన కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. కడియాలపల్లెలో లడ్డు వేలం పాటలో 80 వేలరూపాయలు పాడి ఉప్పలపాటి సుదీర్ దక్కించుకున్నాడు. అలాగే మండలం గ్రామైక్యతకు పెట్టింది పేరు బి.కమ్మపల్లె అని తెలుగుదేశం పార్టీ రైల్వేకోడూరు ఇన్‌చార్జి కస్తూరి విశ్వనాధనాయుడు స్పష్టంచేశారు. బి.కమ్మపల్లె నందు కంకనంపాటి సుధాకర్‌నాయుడు అధ్వర్యంలో గణేష్ నిమజ్జన కార్యక్రమం భారీగా జరిగింది. ఈ కార్యక్రమానికి కస్తూరి విశ్వనాధనాయుడు ప్రత్యేక ఆహ్వానితులుగా పాల్గొన్నారు. అనంతరం వినాయక విగ్రహాన్ని పురవీధుల్లో ఊరేగించి గడపగడపనా స్వామి వారికి ప్రసాదాలు అందించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కోడూరు జనార్ధన్‌నాయుడు, తెలుగుదేశం పార్టీ జిల్లా తెలుగు యువత ప్రధాన కార్యదర్శి చప్పిడి రమేష్‌బాబు, సీనియర్ తెలుగుదేశం పార్టీ నాయకులు వేమన సుబ్రమణ్యం నాయుడు, కంకనంపాటి ఎరికలనాయుడు, కోడూరు వెంకటనరసయ్యనాయుడు తదితరులు పాల్గొన్నారు.

పెనగలూరులో..

పెనగలూరు : మండల వ్యాప్తంగా 20 గ్రామాల నుంచి ఆదివారం నిమజ్జనోత్సవాలు జరిగినట్లు ఇన్‌చార్జి ఎస్ఐ ఇ.ఎల్.నరసయ్య తెలిపారు. నర్సింగరాజపురం సమీపంలోని గుంజనేరులో నర్సింగరాజపురం, పెనగలూరు, అనంతంపల్లె, కోమంతరాజపురం, నల్లపురెడ్డిపల్లె గ్రామ పంచాయతీల నుంచి 20 విగ్రహాలు నిమజ్జనోత్సవాలు జరిగాయి. కొండూరు గ్రామ పంచాయతీలోని కొండూరు, రెడ్డివారిపల్లె, ఉప్పరపల్లె గ్రామాలకు చెందిన విగ్రహాలను కొండూరు చెరువులో నిమజ్జనం చేసినట్లు తెలిపారు. నర్సింగరాజపురం సర్పంచ్ ఆవుల వసంతనారాయణ అధ్యక్షతన విగ్రహాలు నిమజ్జనం చేసే గుంజనేరు వద్ద ప్రత్యేక చర్యలు చేపట్టారు. హెడ్‌కానిస్టేబుల్ సురేష్‌బృందం, వీఆర్వో రవికుమార్ బృందం నిమజ్జనోత్సవాలను పర్యవేక్షిస్తున్నారు. అలాగే మండల కేంద్రంలోని పి.కొత్తపల్లె గ్రామంలో ఏర్పాటు చేసిన ఉత్సవాలలో ఆదివారం నెల్లూరు జిల్లా జలదంకి మండలం బ్రాహ్మణకాక గ్రామానికి చెందిన తలపల శ్రీహరి బృందం ప్రదర్శించిన కోలాట ప్రదర్శన ప్రేక్షకులను ఆకట్టుకొని కనువిందు చేసింది. ప్రదర్శన ముగిసాక కోలాటం ఆడిన బాలికలను మండల ప్రజలు అభినందనలతో ముంచెత్తారు. కోలాట ప్రదర్శనలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన లీల శివపూజితను అభినందనలతో ముంచెత్తారు. అలాగే మండలంలోని అనంతంపల్లె గ్రామంలో ఏర్పాటు చేసిన వినాయక స్వామి ఉత్సవాలలో భక్తులు బహుకరించిన 20కిలోల లడ్డును ఆదివారం వేళం పాట పాడగా అనంతంపల్లె గ్రామానికి చెందిన కస్తూరి మల్లికార్జుననాయుడు 76వేల రూపాయలు పాటపాడి దక్కించుకున్నారు. శుక్రవారం వినాయక చవితి పర్వదినం నాడు యూత్ సభ్యుల సహకారంతో విఘ్నేశ్వరునికి 20కిలోల లడ్డు ప్రసాదాన్ని సమర్పించుకున్నారు. తరువాత మల్లికార్జుననాయుడు భక్తులకు పంపిణీ చేసేందుకు మరళా లడ్డు ప్రసాదాన్ని దేవాలయానికి అందజేశారు.

పుల్లంపేటలో..

పుల్లంపేట : పుల్లంపేటలో ఆదివారం వినాయక చవితికి ఏర్పాటు చేసిన విగ్రహాలను నిమజ్జనం చేశారు. ఈ సందర్భంగా ఉదయం ఉంచి గణనాధుడు డప్పువాయిధ్యాలు, బాణా సంచా మధ్య గ్రామంలో గ్రామోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామోత్సవం వెంట యువకులు రంగులు చల్లుకొని నృత్యాలు చేశారు. పుల్లంపేటలోని సాయిబాబా ఆలయంలో గణనాధుని చేతిలో ఉన్న లడ్డును వేళంపాటలో పెండ్యాల లక్ష్మీప్రసాద్ 19500 రూపాయలకు దక్కించుకోగా, శ్రీరాముల పేటలోని ఆశ్రమంవద్ద ఏర్పాటు చేసిన వినాయక విగ్రహం వద్ద హరిబాబు వేళంపాటలో 48వేలతో దక్కించుకున్నాడు. నిమజ్జనం సందర్భంగా వాడవాడలా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. పుల్లంపేటచెరువు, పుల్లంగేరు, కోనమ్మ చెరువు, మంగంపేట, మంగంపేట తదితర చొట్ల వినాయక విగ్రహాలను నిమజ్జనం చేశారు. పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేసి అవాంచనీయ సంఘటనలు జరగకుండా బందోబస్తు నిర్వహించారు. బావికాడపల్లెలోని రామాపురం గ్రామంలో శివాజీ అనే యువకుడు చేసిన కత్తిసాము, కర్రసాము తదితర విన్యాసాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి.


వినాయక నిమజ్జనంలో కస్తూరి విశ్వనాథనాయుడు


కోడూరులో వినాయకుడ్ని నిమజ్జనంచేస్తున్న దృశ్యం


గోవిందమ్మకుంటలోనిమజ్జనం చేస్తున్న దృశ్యం


పి.కొత్తపల్లెలో ఆదివారం నిర్వహించిన కోలాట ప్రదర్శన


కోడూరులో విగ్రహన్ని తీసుకునిపోతున్న యువకులు


చిట్వేలిలో ఊరేగుతున్న వినాయకుడు


బొమ్మవరంలో విగ్రహన్ని తరలిస్తున్న యువకులు


విగ్రహన్ని నిమజ్జనం చేస్తున్నదిగువ హరిజనవాడ వాసులు


వేలంపాటలో రూ.77 వేలకు దక్కించుకున్న కస్తూరి మల్లికార్జుననాయుడు


లడ్డును వేలంలో రూ.80వేలకు దక్కించుకున్న యువకుడు



పుల్లంపేటలో గణేష్ నిమజ్జనానికి బయలు దేరిన గణనాధుడు

అంకమ్మనగర్‌లో ఘర్షణ

రంగప్రవేశంచేసి సద్దుమణిచిన పోలీసులు

రైల్వేకోడూరు : ప్రశాంతంగా ఉన్న ప్రాంతంలో వినాయకుడి విగ్రహంను నిమజ్జనంచేసేందుకు ప్రజలు సన్నాహాలుచేస్తుండగా మధ్యలో వచ్చి ఆదివారం కొందరు యువకులు అకారణంగా గొడవలు సృష్టించారు. వినాయకుడి విగ్రహంను మేమువచ్చినంతవరకు ఉంచాలని హుకుంజారీ చేశారు. అసలు గొడవ చేసినవారికి, వినాయకుడిని ఏర్పాటు చేసిన వారికి ఎలాంటి సంబంధాలులేవు. అకారణంగా గొడవలు సృష్టించారు. అడ్డువచ్చిన మహిళలను తోసేశారు. పెద్దమనుషులను కూడా తోసేశారు. స్థానికులు కథనంమేరకు... రైల్వేకోడూరు పట్టణంలోని అంకమ్మనగర్ ప్రాంతంలో మహిళలు, స్థానికులు కలసి వినాయకచవితి సందర్భంగా వినాయకుని విగ్రహంను ఏర్పాటుచేసి వైభవంగా పూజలు చేశారు.

మూడోవరోజు నిమజ్జనం చేయాలని స్థానికులు అందరుకలసి సన్నాహాలుచేస్తున్న సమయంలో కొందరు యువకులు వచ్చి అకారణంగా మేము వచ్చినంతవరకు వినాయకుడి విగ్రహాన్ని కదిలిస్తే ఏమిజరుగుతుందోకూడా మీకు తెలియదని హెచ్చరించారు. దీంతో వినాయకుడుని ఏర్పాటుచేసిన నిర్వాహకులు అందరు చర్చించుకుంటుండగా మళ్లీ కొంతసేపటికి యువకులు మద్యంమత్తులో వచ్చి అకారణంగా గొడవలు సృష్టించారు. దీంతో ఇద్దరిపై దాడికిదిగారు. పెద్దగొడవ అయ్యింది. పెద్దగొడవలు అవుతాయని అనుకున్న పెద్దలు పోలీసులకు ఫోన్‌ద్వారా సమాచారం అందించారు.

దీంతో రైల్వేకోడూరు సీఐ కె. సాయినాథ్, ఎస్సైలు వెంకటేశ్వర్లు, భక్తవత్సలంలు సంఘటనస్థలానికి చేరుకున్నారు. గొడవలు పెద్దవికాకుండా యువకులను చికతబాదినట్లు స్థానికులు తెలిపారు. యువకులను అదుపులోకితీసుకుని విచారిస్తున్నట్లు పోలీసు వర్గాలు తెలిపారు.

ఉమ్మకాపు మామిడితో ఏటా రూ.20కోట్ల వ్యాపారం

● రోజుకు 40 టన్నుల సరుకు ఎగుమతి ● గత ఏడాది కంటే పెరిగిన డిమాండ్

రైల్వేకోడూరు : ప్రతి ఏటా సీజన్ పూర్తి అయిపోగానే ఉమ్మకాపు మామిడి ప్రారంభం అవుతుంది. నీలం చెట్లు మాత్రమే ఈ కాయలను దిగుబడినిస్తాయి. ఇవి అధికంగా పచ్చళ్ళకు మాత్రమే అధికంగా ఉపయోగిస్తారు. ఉమ్మకాపు మామిడి కాయల్లో గ్రేడింగ్ చేసి బయటకు తీస్తారు. వీటిని ప్రత్యేకంగా ప్లాస్టిక్ ట్రేల్లో నింపి ఇతర నగరాలకు పంపుతారు. ఇతర నగరాలకు చేరగానే పండ్లుగా మారిపోతాయి. మార్కెట్‌లో అమ్ముడుపోతాయి. ప్రస్తుతం వ్యాపారం ముమ్మరంగా సాగుతున్నది. ఈ ఏడాది రూ.20కోట్ల వ్యాపారం జరుగుతుందని వ్యాపారులు అంటున్నారు. రోజుకు కోడూరు మార్కెట్‌కు 40 టన్నుల కాయలు వస్తున్నాయి. ఈఏడాది మాగుడుకాయలు ఒక టన్ను రూ.30 వేల వరకు ధరలు పలు కుతున్నాయి. పచ్చడికాయలు టన్ను రూ.25వేలకు అమ్ముతున్నాయి. రోజుకు 5 మినీ లారీల్లో సరుకు తరళిస్తున్నారు. పచ్చళ్ళకు బాగా డిమాండుగా ఉన్న ప్రాంతాలకు గోతం బస్తాల్లో నింపి తరళిస్తున్నారు. కేరళ, ముంబాయ్, డిల్లీ, కోల్‌కత్తా తదితర ముఖ్య నగరాలకు తరళిస్తున్నారు. స్థానికంగా కూడా ఈ కాయలకు డిమాండు ఉంది. స్థానిక ప్రైవేటు మార్కెట్‌లో ఒక్క కాయ రూ.5లు అమ్ముడుపోయింది. రైల్వేకోడూరు, చిట్వేలి, ఓబులవారిపల్లె, పుల్లంపేట, పెనగలూరు తదితర ప్రాంతాల నుంచి రైతులు కాయలను కోడూరు యార్డుకు తరళిస్తున్నారు. కేవలం 5మండీల్లో వ్యాపారం సాగుతున్నది. అధికంగా కేరళ వాసులు ఈ రకం కాయలను ఇష్టపడి తింటారు. హైద్రాబాద్, తిరుపతి, చిత్తూరు, కర్నూల్, గుంటూరు, విజయవాడ, తదితర ప్రాంతాల్లో ఈ కాయలకు డిమాండు ఉంటుందని పలువురు రైతులు అంటున్నారు. ఇంకా నెల పాటు వ్యాపారం ఉంటుందని వ్యాపారులు తెలిపారు.

ఇతర ప్రాంతాల్లో గిరాకీ ఉంది



సీజన్ అయిన తర్వాత ఉమ్మకాపు మామిడి కాయలకు గిరాకీ ఉంటుంది. ఎందు కంటే పచ్చళ్ళకు విపరీతంగా డిమాండు ఉండినది. ఈ ఏడాది రూ.20 కోట్ల వ్యాపారం జరుగుతుంది. ఉమ్మకాపు సమయానికి కేరళలో ఓనమ్‌పండుగవచ్చింది. దీంతో విపరీతంగా ధరలుపలికాయి. ఈ ఏడాదిలో ఉమ్మకాపుమామిడికి 400టన్నులకాయలు ఎగుమతిచేశాము. స్థానికంగా వ్యాపారాలు సాగుతున్నాయి. పెద్దపెద్ద లారీల్లో సరుకు వెళ్ళడం లేదు. చిన్న,చిన్న టెంపోల్లో ఇతర రాష్ట్రాలకు పంపాల్సి వస్తోంది. కేరళ, కోయంబత్తూరు, ముంబయ్, డిల్లీ, తమిళనాడు ప్రాంతాలకు కాయలను ఎగుమతులు చేస్తున్నారు. పచ్చడికాయలు టన్ను రూ.25, మాగుడుకాయలు రూ.30లు అమ్ముతున్నాయి.

- కోడూరు మామిడి వ్యాపారి సర్దార్





కోడూరులో రాశిపోసిన ఉమ్మకాపు మామిడి కాయలు, బస్తాల్లో నింపిన కాయలు, ప్లాస్టిక్ ట్రేల్లో నింపిన కాయలు

బాలికను తల్లిదండ్రులకు అప్పగించిన పోలీసులు

రైల్వేకోడూరు : పట్టణంలో ఓబాలికను ఆదివారం రైల్వేకోడూరు ఎస్ఐ వెంకటేశ్వర్లు తల్లిదండ్రులకు అప్పగించారు. తల్లిదండ్రులతో వచ్చి యశ్వనిఅనే బాలిక పట్టణంలో తప్పిపోయిఉండగా చూసిన ప్రజలు పోలీసులకు అప్పగించారు. ఆరాతీస్తున్న పోలీసులకు తల్లిదండ్రులు కనిపించి తమబాలిక తప్పిపోయిందని చెప్పగా పోలీసులు పెనగలూరు మండలంలోని ఓబిలి గ్రామానికి చెందిన తండ్రి వెంకటసుబ్బరాయుడుకు యశ్వనిని అప్పగించామని ఎస్సై వెంకటేశ్వర్లు వివరించారు. ఈ కార్యక్రమంలో హెడ్‌కానిస్టేబుల్ వలి, మహిళా కానిస్టేబుల్ తదితరులు పాల్గొన్నారు.



కోడూరు పోలీస్‌స్టేషన్‌లో తప్పిపోయిన బాలికను తండ్రికి అప్పగిస్తున్న పోలీసులు

కోడూరులో కడప ఎంపీ పుట్టినరోజువేడుకలు

రైల్వేకోడూరు : పట్టణంలోని శ్రీనివాస కల్యాణ మండపంలో ఆదివారం కడప ఎంపీ అవినాష్‌రెడ్డి జన్మదినవేడుకలను రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డిమిథున్‌రెడ్డి, రైల్వేకోడూరు ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు, కడప జిల్లా అధ్యక్షుడు ఆకేపాటి అమర్‌నాథ్‌రెడ్డిల ఆధ్వర్యంలో భారీకేక్‌ను కత్తిరించి అభిమానులకు పంచిపెట్టారు. వేలాదిమంది అభిమానులు, కార్యకర్తలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



కేక్‌కత్తిరించి ఎంపీ మిథున్‌కు తినిపిస్తున్న కొరముట్ల, అమర్‌లు

విజేతలకు బహుమతుల ప్రదానం

రైల్వేకోడూరు : వినాయకచవితి ఉత్సవాల్లో భాగంగా రైల్వేకోడూరు పట్టణంలోని రామ్‌నగర్‌లో శనివారం పిల్లలకు పలు సాంస్కృతిక కార్యక్రమాలు, పాటల పోటీలు, నృత్యపోటీలు తదితరవాటిని నిర్వహించారు.

ఆదివారం ముగింపు కార్యక్రమంలో పోటీల్లో విజేతలకు రాష్ట్రకాపునాడు ప్రచార కార్యదర్శి నాగిశెట్టిహరిహరనాధ్ బహుమతులు పంపిణీ చేశారు. అలాగే రైల్వేస్టేషన్‌రోడ్డులో ఉన్న యువకులు ఘనంగా సన్మానించారు. అదేవిధంగా భక్తులు అన్నదాన కార్యక్రమాలు చేశారు.

హలో.. ఆంధ్రజ్యోతి

మీ ప్రాంతంలోని సమస్యలు తెలుపాలన్నా, ఇతరత్రా సమాచార ఇవ్వాలన్నా ఆంధ్రజ్యోతిని ఈ క్రింది నెంబర్లలో సంప్రదించండి

కోడూరు	9441438468
కోడూరు రూరల్	9985406744
ఓబులవారిపల్లె	9848169677
పుల్లంపేట	9160269659
పెనగలూరు	9490725374
చిట్వేల్	8897177676

సినిమాగైడ్

రైల్వేకోడూరు

లక్ష్మీప్యారడైజ్:నిన్నుకోరి
సిద్ధేశ్వర : జయజానకీనాయకా

ఏఎస్ఆర్ :లై
శ్రీక్రిష్ణ : ఫిదా
లవ: నేనేరాజు నేనే మంత్రి

అభివృద్ధి, సంక్షేమం చేశాం... చూపిస్తున్నాం

- ఇంటింటా టీడీపీలో గడపగడపకు చెబుతాం
- నంద్యాలలో భారీ మెజారిటీతో గెలువబోతున్నాం
- జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి సోమిరెడ్డి



విలేకరులతో మాట్లాడుతున్న సోమిరెడ్డి తదితరులు

కడప, సెవెన్‌రోడ్స్: ఇచ్చిన హామీలను, చెప్పని పనులను ఆచరణలో పెట్టి చూపిస్తున్న ఘనత ఒక్క తెలుగుదేశం ప్రభుత్వానికే దక్కింది. అభివృద్ధి, సంక్షేమం ఈ మూడేళ్లలో ముఖ్యమంత్రి చంద్రబాబు చేసి చూపించారు. అందుకే ధైర్యంగా ప్రజల ముందుకు వెళుతున్నాం..ఓట్లను అడుగుతున్నాం. ఈ విషయాలన్నీ వచ్చే నెల 10 నుంచి నిర్వహించే ఇంటింటా తెలుగుదేశంలో గడపగడప ఎక్కి ప్రజలకు వివరించి చైతన్యవంతులను చేస్తామని జిల్లా ఇన్‌చార్జి మంత్రి, వ్యవసాయశాఖ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి అన్నారు. టీడీపీ ప్రభుత్వం అభివృద్ధి చేసిందని, మరింత చేస్తుందని నంద్యాల ఓటర్లు విశ్వసించి సైకిల్‌కు ఓట్లు వేశారని భారీ మెజారిటీతో గెలువబోతున్నామని ధీమా వ్యక్తం చేశారు. ఆయన ఆదివారం రోడ్లు భవనాల శాఖ అతిథి గృహంలో విలేకరులతో మాట్లాడారు. దేశ జనాభాలో ఏపీ జనాభా 4 శాతం వుంటే ఉపాధి హామీ నిధులలో 11శాతం సాధించి రాష్ట్ర వాటాతో పనులు చేపట్టిన ఘనత చంద్రబాబు సర్కారికే దక్కిందన్నారు. కొరతతో వున్న విద్యుత్‌ను మూడేళ్లలోపే మిగులు విద్యుత్ రాష్ట్రంగా చేసిన ముఖ్యమంత్రికి దేశవ్యాప్తంగా అభినందనలు వెల్లివిరుస్తున్నాయన్నారు. రోడ్లు భవనాలు, పంచాయతీరాజ్, ఇరిగేషన్ శాఖలను సమన్వయపరచి గ్రామస్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు రోడ్లు, సాగు, తాగునీటి సౌకర్యం కల్పించనున్నామన్నారు. ఉత్తరాంధ్రలోని 3, రాయలసీమలోని 4 జిల్లాలు మొత్తం 7 జిల్లాలకు రూ.1600 కోట్ల ఇన్‌పుట్ సబ్సిడీ అందించామన్నారు. రైతు రుణ ఉపశమనం కింద మూడో విడతగా రూ.3600 కోట్లను రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేయనున్నదన్నారు. డ్వాక్రా మహిళలకు పెట్టుబడి నిధి కింద ఒక్కొక్కరికి రూ.10 వేలు అందిస్తున్న ఘనత టీడీపీదేనన్నారు. ఇలా ఎన్నో అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తున్న టీడీపీకి ప్రజలు అన్ని ఎన్నికలలో బ్రహ్మరథం పట్టనున్నారన్నారు. రాజ్యసభ సభ్యుడు సీఎం రమేష్ మాట్లాడుతూ నంద్యాల ఉప ఎన్నికల ఫలితం టీడీపీకి ఏకపక్షం కానున్నదన్నారు. వచ్చే అసెంబ్లీ పార్లమెంట్ ఎన్నికల్లో జిల్లాలోని అన్ని అసెంబ్లీ, పార్లమెంట్ స్థానాలు గెలుపే లక్ష్యంగా ముందుకు పోతామన్నారు. మన రాష్ట్రానికి చెందిన వెంకయ్యనాయుడు ఉప రాష్ట్రపతిగా బాధ్యతలు చేపట్టి మన రాష్ట్రానికొస్తే ప్రభుత్వం తరపున నిర్వహించిన పౌరసన్మానానికి ప్రతిపక్షనేత జగన్ హాజరుకాకపోవడం శోచనీయమన్నారు. చివరకు ఆయన పార్టీ ఎమ్మెల్యే, ఎంపీలు కూడా రాకపోవడాన్ని చూస్తే జగన్ దిగజారుడు రాజకీయాలు స్పష్టమవుతున్నాయన్నారు. టీడీపీ జిల్లా అధ్యక్షుడు ఆర్.శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ నరేగా కింద జిల్లాలో చేపట్టిన పనులు ఫలితాలనిస్తున్నాయన్నారు. అభివృద్ధి, సంక్షేమ పథకాలతో అన్ని వర్గాల ప్రజలకు ప్రయోజనం చేకూర్చిన ఘనత చంద్రబాబుదేనన్నారు. సెప్టెంబర్ 10వ తేదీ నుంచి 60 రోజుల పాటు నిర్వహించే ఇంటింటా తెలుగుదేశం ద్వారా ప్రజలను చైతన్యపరుస్తామన్నారు. అన్ని బూత్‌కమిటీలను వేసి ప్రజల మధ్య వుండి 2019 ఎన్నికలలో జిల్లాలోని అన్ని స్థానాలు సాధిస్తామన్నారు. ఈ సమావేశంలో కేంద్ర మాజీ మంత్రి ఎ.సాయిప్రతాప్, పార్టీ పరిశీలకుడు, ఎమ్మెల్సీ దొరబాబు, కమలాపురం పార్టీ ఇన్‌చార్జి పుత్తా నరసింహారెడ్డి, మైదుకూరు ఇన్‌చార్జి పుట్టా సుధాకర్‌యాదవ్, ప్రొద్దుటూరు ఇన్‌చార్జి వరదరాజులరెడ్డి, శాసనమండలి మాజీ డిప్యూటీ చైర్మన్ సతీష్‌రెడ్డి, టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి బి.హరిప్రసాద్, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ఎస్.గోవర్ధన్‌రెడ్డి, వైవీయూ పాలక మండలి సభ్యులు విజయజ్యోతి, ఉపాధి హామీ కౌన్సిల్ సభ్యుడు పీరయ్య పాల్గొన్నారు.

ముస్లిం మైనార్టీలు ఐక్యతను చాటాలి



సమావేశంలో మాట్లాడుతున్న ముస్లిం మైనార్టీ వక్తలు

కడప, అర్బన్: ముస్లింలు ఐక్యతగా వుంటేనే గౌరవం వుంటుందని ఎవరికి వారులా వుంటే అందరి దృష్టిలో చులకన అవుతామని వక్తలు అన్నారు. అగాడి ఇనాయత్ ఖాన్ తాలీమ్ ఎదురుగా వున్న ఖాళీ మైదానంలో ఆదివారం రాష్ట్ర ముస్లిం ఐక్యవేదిక సభ జరిగింది. కన్వీనర్ డాక్టర్ గౌస్‌పీర్ అధ్యక్షతన జరిగిన ఈ సభలో మాజీ ఎమ్మెల్యేలు అబ్దుల్‌గని, మాజీ ఎంపీ నిజాముద్దీన్, మాజీ ఎమ్మెల్యే అబ్దుల్ గఫార్, ఎమ్మెల్యే అంజాద్‌బాష, మహిళా కమిషనర్ రాష్ట్ర సభ్యురాలు, ప్రముఖులు అమీర్‌బాబు, సుభాన్‌బాష, జిలానీబాష, ముక్తియార్, ఫారూక్, నజీర్ అహ్మద్, బాషలు మాట్లాడుతూ ముస్లింలు వర్గాలుగా విడిపోయి బలహీనమవుతున్నారని అందుకే ఏ పార్టీ అధికారంలోకి వచ్చినా ముస్లింలను ఓటు బ్యాంకుగా భావిస్తున్నదన్నారు. ఐక్యతలో దళితులను చూసి నేర్చుకోవాలన్నారు. ఐకమత్యంగా వుంటే హక్కులు సాధించుకోవచ్చున్నారు. కార్యక్రమంలో అబ్దుల్ అలీఖాన్, అజ్‌గర్, ఫజలే ఇలాహి, ముస్లింలు పాల్గొన్నారు.



సమావేశానికి హాజరైన ముస్లింలు

బూత్ స్థాయిలో వైసీపీ బలోపేతం

వచ్చే ఎన్నికలకు ఇప్పటి నుంచే సిద్ధం కండి: ఎంపీ మిథున్‌రెడ్డి



రైల్వేకోడూరులో నవరత్నాల సభలో మాట్లాడుతున్న ఎంపీ మిథున్‌రెడ్డి, సభకు హజరైన కార్యకర్తలు, నాయకులు

రైల్వేకోడూరు: బూతుస్థాయిలో వైసీపీని బలోపేతం చేస్తున్నామని, వచ్చే ఎన్నికలకు ఇప్పటి నుంచే కార్యకర్తలు, నాయకులు సిద్ధం కావాలని రాజంపేట ఎంపీ మిథున్‌రెడ్డి తెలిపారు. ఆదివారం రైల్వేకోడూరులోని శ్రీనివాస కళ్యాణ మండపంలో రైల్వేకోడూరు ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు ఆధ్వర్యంలో నియోజకవర్గ స్థాయి నవరత్నాల సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ బూతుస్థాయిలో ఉన్న వ్యక్తులు ప్రతిఇంటికి వెళ్లి వైసీపీ నవరత్నాల కరపత్రాలు ఇచ్చి ప్రజలకు వివరించాలని, రైల్వేకోడూరు నియోజకవర్గంలో 2000 మంది బూతుస్థాయిలో కార్యకర్తలు ఉన్నారన్నారు. వీరందరూ బృందాలుగా విడిపోయి గ్రామాల్లో ప్రజలకు టీడీపీ చేస్తున్న అసత్య ప్రచారాలను తిప్పికొట్టాలని, వచ్చే ఎన్నికలు త్వరగా వచ్చే అవకాశాలున్నాయని దీంతో ముందస్తుగానే ఎన్నికలకు సిద్ధంకావాలని కోరారు. వచ్చే ఎన్నికల్లో జగన్ సీఎం కావడం తథ్యమని, ప్రజల కష్టాలు తొలగిపోతాయన్నారు. జిల్లా పార్టీ అధ్యక్షుడు అమర్‌నాధ్‌రెడ్డి మాట్లాడుతూ నవరత్నాలు ప్రజలకు ఎంతోమేలు చేస్తాయని, గ్రామస్థాయి నుంచే ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టాలన్నారు. టీడీపీ అధికారంలోకి వచ్చి మూడేళ్లకు పైగా అయిందని ప్రజలకు ఇచ్చిన ఒక్కహామీ కూడా నెరవేరలేదన్నారు. రైల్వేకోడూరు ఎమ్మెల్యే శ్రీనివాసులు మాట్లాడుతూ రైల్వేకోడూరు నియోజకవర్గంలో టీడీపీ నాయకులు ఒక్క అభివృద్ధి పనికూడా చేయలేదని, ప్రజల సమస్యలు గాలికి వదిలేశారన్నారు. నియోజకవర్గ సీనియర్ నాయకుడు ముద్దా బాబుల్‌రెడ్డి మాట్లాడుతూ డ్వాక్రా అక్క చెల్లెమ్మలకు, పొదుపు సంఘాలకు, విద్యార్థులకు మేలు చేకూరుతుందని, మూడుదశల్లో మద్యనిషేధం ఉంటుందని జగన్ ప్రజలకు హామీలు ఇచ్చారని గుర్తుచేశారు. కార్యక్రమంలో రైల్వేకోడూరు జడ్పీటీసీ సభ్యురాలు రాజేశ్వరి, జిల్లా ప్రధాన కార్యదర్శి పంజం సుకుమార్‌రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు వెంకటరమణ, రైల్వేకోడూరు పార్టీ కన్వీనర్ సుధాకర్‌రాజు, సీనియర్ నాయకులు ఆదాం సాహెబ్, వెంకటసుబ్బమ్మ, చెవ్వు శ్రీనివాసులురెడ్డి, వత్తలూరి సాయికిషోర్‌రెడ్డి, రైల్వేకోడూరు పట్టణ కన్వీనర్ సీహెచ్ రమేష్‌బాబు, జిల్లా స్టీరింగ్ కమిటీ సభ్యులు నందాబాల, నియోజకవర్గ అధికార ప్రతినిధి మందల నాగేంద్ర, పట్టణ ఉపకన్వీనర్ రౌఫ్, ముస్తాక్, కొండూరు అజయ్‌రెడ్డి, ఆకేపాటి రంగారెడ్డి, సుదర్శన్‌రాజు, హరిక్రిష్ణారెడ్డి, మనోహర్, రామక్రిష్ణ, శేఖర్, జయపాల్‌రెడ్డి, సుబ్బిరామిరెడ్డి, సుబ్రమణ్యంరెడ్డి, మాజీ డీఎస్పీ, జిల్లా అధికార ప్రతినిధి సుబ్బారావు, కరిముల్లా, ఆర్వీ రమణ, జనార్ధన్‌రాజు, ముప్పాల హేమనవర్మ, ఎంపీటీసీ సభ్యులు సుబ్రమణ్యం, రవికుమార్, రవియాదవ్, తల్లెం వెంకటరమణారెడ్డి, జిల్లా ట్రేడ్ యూనియన్ నాయకులు తల్లెం భరత్‌కుమార్‌రెడ్డి, ముక్కా మధుసూధన్‌రెడ్డి పాల్గొన్నారు.

బర్క్‌తోనే ఉర్దూ సాహిత్యానికి గుర్తింపు

కడప, అర్బన్: జాతీయ ఉర్దూ కవి బర్క్‌తోనే జిల్లాలో ఉర్దూ సాహిత్యంలో గుర్తింపు లభిస్తుందని కర్నూలు విశ్వవిద్యాలయం వైస్ చాన్సులర్ డాక్టర్ అబ్దుల్‌హబ్, ఎమ్మెల్యే అంజాద్‌బాష ఉర్దూ అకాడమీ చైర్మన్ నౌమాన్‌లు అన్నారు. షాహి బాంక్వెట్ శనివారం రాత్రి ఉర్దూ వసీలా సంస్థ ఆధ్వర్యంలో స్వర్గీయ ఉర్దూ కవి బర్క్ జ్ఞాపకార్థం నిర్వహించిన ముషాయిరాలో పాల్గొని మాట్లాడారు. భవిష్యత్‌లో జాతీయ స్థాయి ఉర్దూ కవి సమ్మేళనం నిర్వహించేందుకు కృషి చేస్తామన్నారు. ఉర్దూ అంగన్‌వాడీ కేంద్రాల ఏర్పాటుకు కృషి చేస్తానని ఉర్దూ అకాడమీ చైర్మన్ నౌమాన్ అన్నారు. వసీలా ఉర్దూ సంస్థకు రూ.10వేలు చెక్కు అందించారు. ఈ కార్యక్రమంలో కవులు, జలీబ్, హషిం, ఖాసిం, ఖానూర్ అమీని, ఫల్కి, సత్తార్ ఫైజీ పాల్గొన్నారు.

బంగారాన్ని అప్పగించిన పోలీసులు

కడప, క్రైం : కడప నగరం ఎన్జీవో కాలనీకి చెందిన రాయం లక్ష్మీనారాయణ బంగారం వున్న బ్యాగు శనివారం పోగొట్టుకున్నాడు. చిన్నచౌకు పోలీసులకు బాధితుడు ఫిర్యాదు చేయడంతో సీఐ రామక్రిష్ణ, ఎస్ఐ మోహన్‌లు విచారణ చేపట్టారు. అందులో భాగంగా మోర్ సూపర్ మార్కెట్ వద్ద వున్న సీసీ కెమెరాల ద్వారా బంగారం వున్న బ్యాగును తీసుకున్న వ్యక్తిని గుర్తించారు. ఆ వ్యక్తి వద్ద నుంచి 13 తులాల బంగారు నగలను స్వాధీనం చేసుకొని ఆదివారం బాధితుడు లక్ష్మీనారాయణకు అప్పగించారు.



బాధితునికి బంగారు నగలు అప్పగిస్తున్న చిన్నచౌకు సీఐ, ఎస్ఐ

దినఫలాలు

అదృష్టసంఖ్యలు: 1, 9

మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): రుణాలు మంజూరవుతాయి. సన్నిహితుల ఆంతరంగిక విషయాల్లో జోక్యం చేసుకోవాల్సి రావచ్చు. పొదుపు పథకాల గురించి సహోద్యోగులతో చర్చిస్తారు. ఆస్పత్రులు, ఔషధ రంగాల వారికి ప్రోత్సాహకరం.

వృషభరాశి: (ఏప్రిల్21-మే20): స్పెక్యులేషన్లు లాభిస్తాయి. శ్రీవారు, శ్రీమతి విషయాల్లో శుభపరిణామాలు చోటుచేసుకుంటాయి. ప్రేమానుబంధాలు బలపడతాయి. కొత్త పరిచయాలు ఉల్లాసం కలిగిస్తాయి. ఆర్థిక పరిస్థితి ప్రోత్సాహకరం.

మిథునరాశి: (మే21-జూన్21): వృత్తి, వ్యాపారాల్లో మార్పులు, చేర్పులకు అనుకూలం. సహోద్యోగుల ఆంతరంగిక విషయాల్లో జోక్యం చేసుకోవాల్సి రావచ్చు. ఉద్యోగ ప్రయత్నాలు కొలిక్కివస్తాయి. ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపుతారు.

కర్కాటకరాశి: (జూన్22-జూలై23): పొదుపు పథకాలు, చిట్‌ఫండ్‌లు లాభిస్తాయి. మెయిల్స్, శుభ సందేశాలు అందుకుంటారు. సాంకేతిక విద్యా కోర్సుల్లో ప్రవేశానికి అనుకూలం. ప్రేమానుబంధాలు బలపడతాయి. విద్యార్థులకు శుభప్రదం.

సింహరాశి: (జూలై24-ఆగస్టు23): కుటుంబ సభ్యుల సహకారంతో ఆర్థిక విషయాల్లో లక్ష్యాలు సాధిస్తారు. ఇంటి కోసం విలువైన వస్తువులు కొనుగోలు చేస్తారు. ఆర్థిక విషయాలను సమీక్షించుకుంటారు. రుణాలు మంజూరవుతాయి.

కన్యారాశి: (ఆగస్టు24-సెప్టెంబర్23): సోదరీ, సోదరుల వ్యవహారాలు, ప్రయాణాలు, చర్చలకు అనుకూల సమయం. వాహనాలు కొనుగోలు చేస్తారు. స్టేషనరీ, ఏజెన్సీలు, మార్కెటింగ్, బోధన రంగాల వారికి శుభప్రదం. శుభవార్త అందుకుంటారు.

తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): ఆర్థిక వ్యవహారాలకు సంబంధించిన కీలక సమాచారం అందుకుంటారు. రాజకీయ, సినీరంగాల వారికి ఆర్థికంగా ప్రోత్సాహకరం. పెట్టుబడులను సమీక్షించుకుంటారు. పాత బకాయిలు వసూలవుతాయి.

వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): స్నేహానుబంధాలు విస్తరిస్తాయి. యూనియన్‌లు, సహకార సంఘాల కార్యక్రమాల్లో కీలకపాత్ర పోషిస్తారు. వేడుకల్లో పాల్గొంటారు. ఊరేగింపులు, ప్రదర్శనల్లో పాల్గొంటారు. సంకల్పం నెరవేరుతుంది.

ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): ఉన్నత విద్య, విదేశీ వ్యవహారాల్లో ప్రముఖుల సహకారంతో లక్ష్యాలు సాధిస్తారు. రాజకీయ, సినీ, బోధన రంగాల వారు గౌరవ పదవులు అందుకుంటారు. పూర్వానుభవంతో లక్ష్యాలు సాధిస్తారు.

మకరరాశి(డిసెంబర్22-జనవరి21): న్యాయ, రక్షణ, బోధన రంగాల వారికి ఆర్థికంగా ప్రోత్సాహకరం. పెట్టుబడులకు సంబంధించిన సమాచారం సేకరిస్తారు. బ్యాంకులు, ఆర్థిక సంస్థలతో పనులు పూర్తవుతాయి. సంకల్పం నెరవేరుతుంది.

కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): పెద్దల ఆరోగ్యం మెరుగుపడుతుంది. వృత్తి, వ్యాపారాల్లో పురోగతిని సమీక్షించుకుంటారు. ప్రముఖుల సహకారంతో ఆర్థికపరమైన లక్ష్యాలు సాధిస్తారు. శ్రమకు తగిన ఫలితం అందుకుంటారు.

మీనరాశి:(ఫిబ్రవరి19మార్చి20): బంధుమిత్రులతో ఉల్లాసంగా గడుపుతారు. న్యాయ, రక్షణ, బోధన రంగాల వారు ప్రణాళికాబద్ధంగా వ్యవహరించి లక్ష్యాలు సాధిస్తారు. సమావేశాలకు సన్నాహాలు చేస్తారు. సంకల్పం ఫలిస్తుంది.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

హక్కుల సాధన కోసం

యాదవులు సంఘటితం కావాలి

● టీటీడీ సభ్యుడు పుట్టా సుధాకర్ యాదవ్





మాట్లాడుతున్న పుట్టా సుధాకర్‌యాదవ్, విద్యార్థులకు నగదు అందిస్తున్న నాయకులు

కడప, మారుతీనగర్ : హక్కుల సాధన కోసం యాదవులంతా సంఘటితం కావాలని తిరుమల తిరుపతి దేవస్థాన సభ్యుడు పుట్టా సుధాకర్‌యాదవ్ అన్నారు. యాదవ్ సమైక్య కమ్యూనిటీ వెల్ఫేర్ అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు జి.నారాయణయాదవ్ ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక ప్రెస్‌క్లబ్‌లో గత విద్యా సంవత్సరం పదో తరగతి , ఇంటర్ మీడియట్ విభాగాలలో మంచి మార్కులు సాధించిన 10 మంది యాదవ కమ్యూనిటీ విద్యార్థినీ , విద్యార్థులు ఒక్కొక్కరికి 2 వేలు చొప్పున నగదు పారితోషికంతోపాటుగా సత్కార కార్యక్రమం నిర్వహించారు. దీంతోపాటుగా యాదవ విశ్రాంతి ఉద్యోగులను సత్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి పుట్టా సుధాకర్ యాదవ్ హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి మాట్లాడారు. ఇవాళ సమాజంలో మిగతా అన్ని వర్గాల వలే యాదవులు కూడా అన్నిరంగాలలో అభివృద్ధి దిశగా ముందుకు సాగాలన్నారు.. అనంతరం స్పెషల్ కలెక్టర్ నాగేశ్వరరావు, ఇంటెలిజెన్స్ డీఎస్పీ వేణుగోపాల్, ఏసీబీ డీఎస్పీ నాగరాజు సోషియల్ వెల్ఫేర్ డిప్యూటీ డైరెక్టర్ సరస్వతమ్మ మాట్లాడుతూ యాదవులుప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు ఫలాలను అందిపుచ్చుకొని అభివృద్ధి చెందాలని సూచించారు. సభకు అధ్యక్షత వహించిన నారాయణ యాదవ్ మాట్లాడుతూ 6 సంవత్సరాలుగా చదువులో ప్రతిభ కనబరుస్తున్న యాదవ విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులను అందిస్తున్నామన్నారు. న్యాయపరంగా సలహాలతోపాటు యాదవ్ వధూవరులకు ఉచిత వివాహ పరియచ వేదిక ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.

ఈ కార్యక్రమంలో ప్రత్యేక ఆహ్వానితులుగా ఏపీబీసి మహాసభ రాష్ట్ర కన్వీనర్ అవ్వారు మల్లికార్జున, మహాజన రాజ్యంపార్టీ అధ్యక్షుడు సంగటి మనోహర్, అసోసియేషన్ నాయకులు చిన్నయాదవ్, జయరామ్ యాదవ్, మురళీకృష్ణయాదవ్, రెడ్డప్ప, ఓబులేసు, నరసింహులు, పాములేటి, బాబు, పలు మండలాల నుంచి యాదవులు, విద్యార్థులు వారి తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

ఉపేంద్రకు పీహెచ్‌డీ

కడప, వైవీయూ : యోగివేమన విశ్వవిద్యాలయం తెలుగువిభాగం పరిశోధకుడు బి.ఉపేంద్రకు వైవీయూ పీహెచ్‌డీ ప్రదానం చేసింది. డాక్టర్ రమాదేవి పర్యవేక్షణలో ఒక దశాబ్దపు రాయలసీమ కథలు, ఒక పరిశీలన అనే అంశంపై ఉపేంద్ర పరిశోధన చేశారు. తెలుగువిభాగం హెడ్ ప్రొఫెసర్ రాంప్రసాద్‌రెడ్డి, పరిశోధకులు ఉపేంద్రను అభినందించారు.

విద్యుత్ తీగలు పడి వివాహిత మృతి

కడప, క్రైం : ఆలంఖాన్‌పల్లిలోని కట్టమీద శనివారం రాత్రి ప్రమాదవశాత్తూ విద్యుత్ తీగలుపడి ఓ వివాహిత మృతి చెందింది. ఆలంఖాన్‌పల్లికి చెందిన తిరుపతి వెంకటలక్ష్మమ్మ(30) శనివారం రాత్రి ఇంటి ముందు నిలిచి ఉన్నప్పుడుగాలి, వాన రావడంతో విద్యుత్ తీగలు తెగి ఆమె పై పడ్డాయి. దీంతో ఆమె మృతి చెందింది. మృతదేహాన్ని రిమ్స్‌కు తరలించినట్లు తెలిపారు.

బీసీ సంక్షేమసంఘం జిల్లా అధ్యక్షుడిగా వండాడి వెంకటేష్



నియామక పత్రాలు అందుకుంటున్న వెంకటేష్

కడప, మారుతీనగర్ : బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడిగా వండాడి వెంకటేష్ (రాయచోటి) ఎంపికయ్యారు. గుంటూరులో రామయ్య సమావేశ మందిరంలో ఆదివారం రాష్ట్ర బీసీ సంఘాల విస్తృత సమావేశం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా బీసీ సంక్షేమసంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్.క్రిష్ణయ్య హాజరై జిల్లా అధ్యక్షులను ప్రకటించారు. కడప జిల్లా బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడుగా వెంకటేష్‌ను ఎంపిక చేసి నియామక పత్రాలు అందించారు. వెంటనే జిల్లా కమిటీని వేయాలని ఆదేశించారు. తనపై నమ్మకంతో అప్పగించిన బాధ్యతను అంకితభావంతో పనిచేస్తానని బీసీ వర్గాల అబివృద్ధి, సంక్షేమం కోసం అవిశ్రాంతంగా కృషి చేస్తామని వెంకటేశ్ అన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం రాష్ట్ర అధ్యక్షుడు శంకరరావు, ప్రధాన కార్యదర్శి బాలక్రిష్ణయాదవ్, జిల్లా నాయకులు లింగమూర్తి, చేలో రవి, పీవీ రమణ, డాక్టర్ శ్రీనివాసులు పాల్గొన్నారు.

భారత ప్రభుత్వ ఉపకారవేతనాలకు దరఖాస్తులు చేసుకోండి

కడప, అర్బన్ : భారత ప్రభుత్వం మైనార్టీలైన ముస్లిం,క్రైస్తవులు, సిక్కులు, బౌద్ధులు, జైనులు, పార్శీల విద్యార్థులకు ప్రీమెట్రిక్, పోస్టుమెట్రిక్, మెరిట్‌కమ్ మీన్స్ ఉపకారవేతనాలు మంజూరు చేస్తున్నదని 2017-18 సంవత్సరానికి అర్హులైన విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్‌సంచాలకుడు జమీర్ అహ్మద్ ఒక ప్రకటనలో తెలిపారు. 50శాతం మార్కులు వుండే మార్కుల జాబితా, బ్యాంకు పాసుపుస్తకం జిరాక్స్, స్టడీ, ఆధార్ ధృవీకృత రిలీజియన్ సర్టిఫికెట్, స్టూడెంట్ సెల్‌నెంబరు, ఫొటో, పాఠశాల ఫీజు రశీదు, రేషన్‌కార్డు, ఆదాయ సర్టిఫికెట్ తదితర వాటిని ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేసుకోవాలని తెలిపారు. కొత్త పాఠశాలలు తమ పేరును జిల్లా కార్యాలయంలో రిజిస్టర్ చేసుకోవాలని పేర్కొన్నారు. లేకుంటే విద్యార్థులు దరఖాస్తు చేసుకునేందుకు వీలుండదన్నారు. వివరాలకు 08562-241137ఫోన్ చేసి తెలుసుకోవచ్చన్నారు.

పవిత్రమైన స్థలం..క్రీడామైదానం

కడప, స్పోర్ట్స్ : కులమతాలకు సంబంధం లేకుండా క్రీడామైదానంలో అడుగుపెట్టే ప్రతి క్రీడాకారుడు క్రీడాస్థలాన్ని దైవంలా తలచి అడుగు పెట్టాలని జిల్లా హాకీ అసోసియేషన్ కార్యదర్శి ఎస్.సుబాన్‌బాష సూచించారు. ఆదివారం కడప నగరంలోని డీఎస్ఏ మున్సిపల్ మైదానంలో జరిగిన జాతీయ క్రీడా వేడుకల ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసి మాట్లాడారు. ఒలంపిక్‌లో ప్రపంచానికి భారత్ హాకీ క్రీడాకారులను పరిచయం చేసిన మహోన్నత వ్యక్తి ధ్యాన్‌చంద్ అని అన్నారు. ఆయన హాకీ ఆడే సమయంలో తిండి, దుస్తులకు కూడా ఇబ్బందులు పడేవారని అయితే దేశం గర్వించేస్థాయికి ఎదిగారని ప్రస్తుత క్రీడాకారులు ఆయన్ను స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. జిల్లా క్రీడల అభివృద్ధి అధికారి ఉమాశంకర్ మాట్లాడుతూ క్రీడాకారుని జయంతిని జాతీయ క్రీడాదినోత్సవంగా జరుపుతున్నారంటే ఆయన చరిత్ర ఎటువంటిదో తెలుసుకోవాలన్నారు. అనంతరం ధ్యాన్‌చంద్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ నెల 29న జరిగే నేషనల్ స్పోర్ట్స్ డేకు సంబంధించి హాకీ, కబడ్డీ, వాలీబాల్ క్రీడాకారులను పరిచయం చేసుకొని పోటీలు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వాలీబాల్ కోచ్ గౌస్, కబడ్డీ, ఖోఖో కోచ్ షఫీ, హాకీ కోచ్ ఖాదర్ మొయినుద్దీన్‌ఖాన్, కబడ్డీ కోచ్ జనార్ధన్ పాల్గొన్నారు.





మాట్లాడుతున్న సుభాన్‌బాష, ధ్యాన్‌చంద్‌కు నివాళులర్పిస్తున్న దృశ్యం

మొదటిరోజు చిత్తూరు ఆధిక్యం

● అర్ధ శతకాలతో రాణించిన సాత్విక్, అచ్యుతానంద్

కడప, స్పోర్ట్స్ : కడప నగరంలోని వైఎస్ఆర్ ఆర్, ఏసీఏ కేఎస్ఆర్ఎం, కేవోఆర్ఎం క్రీడా మైదానంలో జరుగుతున్న అండర్-16 అంతర్‌జిల్లా క్రికెట్ పోటీల్లో చిత్తూరు జిల్లా మొదటిరోజు ఆధిక్యం కనబరచింది. అప్పుడప్పుడు వర్షం కురిసినా మ్యాచ్‌లు కొనసాగించారు.



అర్ధ శతకాలు చేసిన చిత్తూరు బ్యాట్స్‌మెన్లు

వైఎస్ఆర్ఆర్‌లో రాణించిన బ్యాట్స్‌మెన్స్

చిత్తూరు-పశ్చిమగోదావరి జిల్లాల మధ్య మ్యాచ్‌లో చిత్తూరు జిల్లా బ్యాటింగ్ ఎంచుకొని 82 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 288 పరుగులు చేసింది. ఇందులో సాత్విక్ 76, అచ్యుతానంద్ 66 పరుగులు చేశారు. పశ్చిమగోదావరి జిల్లా బౌలింగ్‌లో లిఖిత్ సాయిరాజ్, రూపేష్‌లు చెరో మూడు వికెట్లు తీసుకున్నారు.

కేఎస్ఆర్ఎంలో నువ్వానేనా

నెల్లూరు-తూర్పుగోదావరి మ్యాచ్ నువ్వానేనా అన్నట్లు జరిగింది. నెల్లూరు 80.1 ఓవర్లలో 140 పరుగులకు ఆలౌట్ అయింది. ఇందులో తరుణ్‌రాజ్ 21, భరద్వాజ్ 24 పరుగులు చేశారు. అనంతరం బ్యాటింగ్ చేసిన తూర్పుగోదావరి 5.3 ఓవర్లలో రెండు వికెట్ల నష్టానికి 4 పరుగులు చేశారు. నెల్లూరు బౌలింగ్‌లో ఫరత్‌ఖాదర్ ఒక వికెట్ చేశారు.

కేవోఆర్ఎంలో బౌలర్ల ఆధిపత్యం

క్రిష్ణ-విశాఖపట్నం మధ్య మ్యాచ్‌లో విశాఖపట్నం 45.3 ఓవర్లలో 88 పరుగులకు ఆలౌట్ అయింది. ఇందులో రాహుల్ కుమార్ 36, ధనరాజ్ 25 పరుగులు చేశారు. అనంతరం బ్యాటింగ్ చేసిన క్రిష్ణా జిల్లా 49 ఓవర్లలో 4 వికెట్ల నష్టానికి 83 పరుగులు చేసింది.



చిత్తూరు-పశ్చిమగోదావరి జిల్లా మధ్య మ్యాచ్

రూ.2.70 లక్షలకు లడ్డు సొంతం



లడ్డూను దక్కించుకన్న రంజిత్ కుమార్ కుటుంబ సభ్యులు

రైల్వేకోడూరు రూరల్: వినాయక నిమజ్జనం సందర్భంగా మండలంలోని పలు గ్రామాల్లో లడ్డు వేలం పాటలను నిర్వహించారు. మండలంలోని అనంతరాజుపేటలో నిర్వహించిన వేలంపాట పోటాపోటీగా సాగింది. గ్రామంలోని బొక్కసం బాలయ్య కుమారుడు బొక్కసం రంజిత్ కుమార్ లడ్డును రూ.2.70 లక్షలకు వేలంపాట పాడి సొంతం చేసుకున్నాడు. మండలంలో రికార్డు స్థాయిలో అనంతరాజుపేట లడ్డు 2.70 లక్షలు పలకడం విశేషం

గణపయ్య లడ్డు వేలం



వేలంపాటలో దక్కించుకున్న లడ్డు

కొండాపురం : మండలంలో గణేష్ నిమజ్జనాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. పెద్దఎత్తున వినాయకుడి విగ్రహాలను ఊరేగింపుగా తీసుకెళ్లి చెరువుల్లో, కుంటల్లో నిమజ్జనం చేశారు. ముఖ్యంగా కొండాపురం పట్టణంలో సుమారు 20 విగ్రహాలను భారీగా మేళతాళాలు, డప్పువాయిద్యాల మధ్య ఊరేగింపుగా తీసుకెళ్లి నిమజ్జనం చేశారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసు బందోబస్తు నిర్వహించారు. తిమ్మాపురంలో వినాయకుడి నిమజ్జనం సందర్భంగా సుమారు 21 కిలోలు ఉన్న లడ్డుకు వేలంపాట నిర్వహించారు. ఇదే గ్రామానికి చెందిన మారుతిరెడ్డి రూ.1.50 లక్షలకు లడ్డును దక్కించుకున్నారు.

వెంకయ్యకు అభినందనలు తెలిపిన కందుల

కడప, సెవెన్‌రోడ్స్: ఉపరాష్ట్రపతిగా బాధ్యతలు చేపట్టి చెన్నై రాజ్‌భవన్‌కు వచ్చిన వెంకయ్యనాయుడును బీజేపీ నాయకుడు కందుల రాజమోహన్‌రెడ్డి కలిసి పుష్పగుచ్ఛం ఇచ్చి అభినందనలు తెలిపారు. సుదీర్ఘ రాజకీయ అనుభవమే కాక పరిపాలనాదక్షతతో దేశంలో తన కంటూ ప్రత్యేకస్థానం సంపాదించుకున్న విశిష్ట వ్యక్తి వెంకయ్యనాయుడు అని పేర్కొన్నారు. ఆయన ఉన్నత పదవి అధిరోహించడం ఆనందదాయకమన్నారు.



వెంకయ్య నాయుడుకు శాలువా కప్పి సన్మానిస్తున్న కందుల రాజ మోహన్‌రెడ్డి

గణపయ్య సేవలో ఎంపీ సీఎం రమేష్



పొట్లదుర్తి చెన్నకేశవ స్వామి ఆలయంలో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహ నిమజ్జన కార్యక్రమంలో ఎమ్మెల్యే జయరాములుతో ఎంపీ సీఎం రమేష్

ఎర్రగుంట్ల: రాజ్యసభ సభ్యుడు సీఎం రమేష్ ఎర్రగుంట్ల మండలంలోని పొట్లదుర్తి చెన్నకేశవ స్వామి ఆలయంలో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహ నిమజ్జనంలో పాల్గొన్నారు. ఆదివారం మధ్యాహ్నం ఆయన ఆలయంలో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వినాయక విగ్రహ నిమజ్జనంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే జయరాములు, సుదర్శన్, మధు, నరసింహా, రామక్రిష్ణ పాల్గొన్నారు. కాగా విగ్రహాలను తిప్పలూరులోని వంకలో నిమజ్జనం చేశారు. ఎర్రగుంట్ల సీఐ శ్రీనివాసరెడ్డి పర్యవేక్షించారు.

గణనాథుడి లడ్డు రూ.1,63,000

చిన్నమండెం: మండలంలోని కలిబండ గ్రామంలో ఆదివారం నిర్వహించిన గణపతి లడ్డూ వేలం అంబరాన్ని తాకింది. లడ్డూ కోసం గ్రామ యువకులు పోటాపోటీగా వేలం పాటలో పాల్గొన్నారు. ఒకరు వెయ్యి అంటే మరొకరు రూ.10 వేలంటూ పోటీకి దిగారు. చినికి చినికి వేలం పాట అవదులు దాటింది. లడ్డూ వేలు, లక్షలు పలికింది, చివరికి గ్రామానికి చెందిన ఆముదాల మల్లికార్జున రూ.లక్ష 63 వేలు పాడి గణపతి లడ్డూ స్వాధీనం చేసుకున్నారు. ఈ విషయం మండలంలో చర్చనీయాంశమైంది. అందరూ లడ్డూ వేలంపాట విని నోళ్లు తెరచి ముక్కున వేలేసుకున్నారు. మండలంలోనే ఇంత ఎక్కువ ధర పలికిన గణపతి లడ్డూ ఇదే కావడం విశేషం.



లడ్డును స్వాధీనం చేసుకున్న కలిబండ యువకులు

ఆంధ్రజ్యోతి
9
మైదుకూరు
కడప • సోమవారం 28 ఆగస్టు 2017
మైదుకూరు • దువ్వూరు • ఖాజీపేట • బ్రహ్మంగారిమఠం • చాపాడు

వినాయక నిమజ్జనోత్సవ దృశ్యాలు




దువ్వూరు, ఖాజీపేటల వద్ద నిమజ్జనానికి తరలి వెళుతున్న గణనాథులు



దుంపలగట్టు వినాయకుడి వద్ద యువకుల, చిన్నారుల ఆనందోత్సాహం



గుండాపురం గ్రామంలో లడ్డూ ప్రసాదాలను అందుకుంటున్న రమణారెడ్డి, సుబ్బారెడ్డి



బి.మఠంలో పూజలు అందుకుంటున్న గణనాథుడు



మైదుకూరు మండలం ముద్దిరెడ్డిపల్లె సుగాలితాండాలో లడ్డును వేలం పాటలో దక్కించుకున్న లాలేనాయక్



ఖాజీపేట మండలం మల్లాయపల్లెలో వినాయక నిమజ్జనం సందర్భంగా అన్నదానం

స్నేహానికి మించిన బంధం లేదు...



వినాయకుడి విగ్రహం వద్ద శాంతినికేతన్ పాఠశాల పూర్వ విద్యార్థులు

మైదుకూరు : స్నేహమేర జీవితం..స్నేహానికి మించిన బంధం మరొకటి లేదని శాంతినికేతన్ పాఠశాల కరస్పాండెంట్ మదన్‌మోహన్‌రెడ్డి పేర్కొన్నారు. పాఠశాలలో 2013-14 విద్యాసంవత్సరానికి చెందిన పూర్వ విద్యార్థులు పాఠశాల ఆవరణలో గెట్ టూ గెదర్ కార్యక్రమం నిర్వహించారు. వివిధ ప్రాంతాల్లో చదువుకుంటున్న విద్యార్థులు అందరూ కలసి పాఠశాలలో వినాయక చవితి పండుగను నిర్వహించుకోవాలని నిర్ణయించారు. విజయవాడ, కర్నూలు, తిరుపతి, చెన్నై, బెంగుళూరు తదితర పట్టణాల్లో ఎంబీబీయస్, అగ్రికల్చర్, ఫిజియో థెరపీ, బీటెక్, డిగ్రీ తదితర చదువులు చదుకుంటున్న విద్యార్థులందరూ పాఠశాలకు చేరుకొని వినాయక చవితి పండుగను ఘనంగా నిర్వహించారు. వారంతా పాత జ్ఞాపకాలను నెమరేసుకున్నారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ మదన్‌మోహన్‌రెడ్డి విద్యార్థులను ఉద్దేశించి భవిష్యత్ యువత చేతుల్లో ఉందని, సామాజిక సేవ చేయడంతో పాటు అన్ని రంగాలల్లో రాణించాలన్నారు. స్నేహం విలువలపై తెలియచేశారు. అనంతరం వినాయకుని విగ్రహాన్ని సంబరాలు చేసుకుంటూ కుందూ నదిలో నిమజ్జనం చేపట్టారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ కోటేశ్వరరావు, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

మైదుకూరులో ఆర్టీసీ పార్సిల్ విభాగం ప్రారంభం



పార్శల్ విభాగాన్ని ప్రారంభిస్తున్న ఆర్టీసీ రీజనల్ సీటీఎం కిషోర్

మైదుకూరు : భారత దేశ రవాణా రంగంలో ఆర్టీసీ సంస్థ పేరు పొందిందని, ఇప్పుడు పార్శిల్ విభాగంలో అడుగు పెట్టి తక్కువ రేట్లతోనే వస్తువులను గమ్యస్థానం చేర్చుతామని ఆర్టీసీ రీజనల్ సీటీఎం కిషోర్ పేర్కొన్నారు. స్థానిక ఆర్టీసీ బస్టాండ్ ఆవరణంలో పార్శల్ విభాగాన్ని ఆయన వినియోగదారులచే ప్రారంభింపచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎల్ల వేళలా ప్రయాణికులను గమ్యస్థానాలకు చేర్చడంలో ముందున్న ఆర్టీసీ ఇప్పుడు పార్శల్ విభాగంలో కూడా మంచి ముందు ఉంటుందన్నారు. కేజీ బరువు ఉన్న కవర్ కూడా 70 రూపాయలు, 25 కేజీల లగేజీని 300 కిలోమీటర్లు లోపు 80 రూపాయలు, 50 కేజీలు ఉంటే రూ.150కే భద్రంగా గమ్యస్థానం చేర్చుతామని ఆయన తెలిపారు. పట్టణంలోని వ్యాపారస్తులు, ఇతరులు తమ లగేజీలను పంపుకోవచ్చని తెలిపారు. అలాగే పట్టణంలోని నాలుగు రోడ్ల కూడలిలో గల యేల్చూరి అనంత్‌ను ఏజెంట్‌గా నియమించామని ఆయన తెలిపారు. అనంతరం పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిపో మేనేజర్ మోషే, ఎస్‌టీఐ సుబ్బమ్మ, యూనియన్ నాయకులతో పాటు వినియోగదారులు పాల్గొన్నారు.

జాతీయ అంధత్వనివారణ సర్వే



కంటి పరీక్షలు చేస్తున్న వైద్య బృదం

ఖాజీపేట : మండల పరిధిలోని కొమ్మలూరు, తవ్వారిపల్లె గ్రామాలలో ఆదివారం జాతీయ అంధత్వ నివారణ సర్వే చేశారు. ఈ సర్వేలో డిల్లీకి చెందిన ఎయిడ్స్ ఆసుపత్రి టీమ్ ద్వారా హైదరాబాద్‌కు చెందిన పుష్పగిరి, ఎట్రియో రెటీనా, ఆసుపత్రి వైద్యురాలు డాక్టర్ జె.ప్రసన్న లక్ష్మిలు పాల్గొన్నారు. ప్రజలకు కంటి పరీక్షలు చేసి 26మందిని కంటి లోపం వుందని గ్రహించి, కడప రిమ్స్‌కు సిపార్సు చేశారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య విస్తరణాధికారులు ఎమ్.రాఘవయ్య, పి.శివశంకర్ రెడ్డి, మైదుకూరు కంటి అధికారి కె.జె.రఘురామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అమృతేశ్వరస్వామి ఆలయ నూతన కార్యవర్గం ఎన్నిక

ప్రొద్దుటూరు టౌన్: పెన్నాతీరంలోని అమృతేశ్వరస్వామి ఆలయం నూతన కార్యవర్గంను ఆదివారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడు నామా రమేష్‌బాబు, ఉపాధ్యక్షుడు టి.మారుతీప్రసాద్, కార్యదర్శి సి.సతీష్‌బాబు, సహాయ కార్యదర్శులు కామిశెట్టి నవీన్‌కుమార్, ఎ.కృష్ణ, కోశాధికారి టి.వి.సుబ్రమణ్యం, సహాయ కోశాధికారి జి.ప్రసాద్, పీఆర్‌వో ధారా సంతోష్‌కుమార్, గౌరవ సభ్యుడు చిప్పగిరి ప్రసాద్, 30 మంది సభ్యులను ఎన్నుకున్నట్లు రమేష్‌బాబు, మారుతీప్రసాద్ తెలిపారు.

ఘనంగా గణనాథుని నిమజ్జనం


రంగులు చల్లుకుంటున్న మహిళలు


నిమజ్జనానికి తరలుతున్న నేతాజీనగర్ వినాయకుడు

ప్రొద్దుటూరు టౌన్: భక్తులతో మూడు రోజులపాటు పూజలందుకున్న గణనాథులను పట్టణంలో వివిధ ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన వినాయకులను ఉత్సవ కమిటీల నిర్వాహకులు ఆదివారం నిమజ్జనం చేశారు. తెల్లవారుజామున వినాయక విగ్రహాలకు పూజా కార్యక్రమాలు నిర్వహించారు. మధ్యాహ్నం భక్తులకు అన్నదానం, మహిళలకు ముగ్గుల పోటీలు, ఉట్టికొట్టే కార్యక్రమాలు నిర్వహించారు. డప్పువాయిద్యాలతో, బాణసంచా పేలుళ్లతో యువకులు గ్రామోత్సవం నిర్వహించి నిమజ్జనానికి తరలించారు. కామనూరులోని కుందూనదిలో, చాపాడు పెన్నానదిలో నిమజ్జనం చేవారు. 5, 7, 9 రోజుల్లోనూ నిమజ్జనం చేయనున్నారు.


వినాయక ఉత్సవాల్లో నృత్యం చేస్తున్న చిన్నారి


ఉట్టికొడుతున్న మహిళ

రాజుపాళెంలో... గణపతి నిమజ్జన ఉత్సవాలను వైభవంగా నిర్వహించారు. కొర్రపాడు గ్రామంలో టీడీపీ మండలాధ్యక్షుడు ధనిరెడ్డి రామచంద్రారెడ్డి రూ.1.10 లక్షలు చెల్లించి వేలంలో లడ్డూను దక్కించుకున్నారు. కుందూ నది వద్ద తహసీల్దారు కిరణ్ జ్ఞానమూర్తి, ఎస్ఐ శ్రీనివాసులు ఆధ్వర్యంలో పోలీసులు, రెవెన్యూ అధికారులను భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా కుందూలో నిమజ్జనం పూర్తి చేశారు.




ప్రొద్దుటూరు పట్టణంలోని టీచర్స్ కాలనీలో పూజలందు కుంటున్న గణనాథుడు

గణనాథునికి విశేష పూజలు

ప్రొద్దుటూరు టౌన్: వినాయక చవితి పర్వదినం సందర్భంగా మండల పరిధిలోని టీచర్స్ కాలనీలో గణనాథునికి భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారికి విశేష పూజలు, అభిషేకాలు, అర్చనలు నిర్వహించారు. వరసిద్ధి వినాయక ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం మహిళలకు ముగ్గుల పోటీలు, ఆటల పోటీలు నిర్వహించారు. సోమవారం మధ్యాహ్నం అన్నదానం నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. విగ్రహాలను మంగళవారం నిమజ్జనం చేయనున్నట్లు తెలిపారు.

ఘనంగా వినాయక నిమజ్జనం

ప్రొద్దుటూరు కల్చరల్: గ్రామీణ ప్రాంతాల్లో వినాయక విగ్రహాల నిమజ్జనం ఆదివారం కోలాహలంగా జరిగింది. నంగనూరుపల్లెలో నాలుగు వినాయక విగ్రహాలను ఏర్పాటు చేశారు. ట్రాక్టర్‌పై వీధి వీధినా ఊరేగించారు. నిమజ్జన ఊరేగింపులో మహిళలు, పిల్లలు రంగులు చల్లుకుని ఉత్సాహంగా పాల్గొన్నారు. గ్రామం చివరన ఉన్న పెన్నానదిలో వినాయకున్ని సంప్రదాయబద్ధంగా నిమజ్జనం చేశారు. రేగుళ్లపల్లె గ్రామంలో ఒక్క వినాయక విగ్రహాన్ని ఏర్పాటు ఏశారు. గ్రామస్థులందరూ రం గులు చల్లుకుని నిమజ్జన ఊరేగింపులో పాల్గొన్నారు. మండలంలోని కొత్తపల్లె, దొరసానిపల్లె, చౌటపల్లె, గోపవరం తదితర గ్రామాల్లో నిమజ్జన కార్యక్రమాన్ని నిర్వహించారు.

మహిళలను కించపరిచిన మంత్రి ఆది క్షమాపణ చెప్పాలి

● వైసీపీని మూయించడం ఎవరితరం కాదు - ఎమ్మెల్యే రాచమల్లు ప్రసాద్‌రెడ్డి


విలేకరులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే రాచమల్లు ప్రసాద్‌రెడ్డి

ప్రొద్దుటూరు అర్బన్: మహిళలు సమావేశం నుంచి వెళ్లిపోతూ ఉంటే వారిని కించపరుస్తూ మాట్లాడిన మంత్రి ఆదినారాయణరెడ్డి వారికి క్షమాపణ చెప్పాలని ఎమ్మెల్యే రాచమల్లు ప్రసాద్‌రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం వైసీపీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ మంత్రి ఆదినారాయణకు నోటిదురుసు బాగా పెరిగిందని, అందుకు నిదర్శనగా ఆయన ఇటీవల దళితులను అవమానపరుస్తూ మాట్లాడటం మహిళలను కించపరచడం అన్నారు. అంతేకాకుండా నంద్యాలలో రాళ్లదాడిని చిన్న గొడవగా మాట్లాడటం చూస్తే ఆయన నైజం తెలిసిపోతుందన్నారు. నంద్యాల ఉప ఎన్నిక నోటిఫికేషన్ విడుదలైనప్పటి నుండి జగన్ ప్రభంజనాన్ని చూసి ముఖ్యమంత్రి క్యాబినెట్ మంత్రులు పూర్తిగా నంద్యాలలో మకాం వేసి టీడీపీ గెలుపుకోసం చేయరాని దుర్మార్గం లేదన్నారు. రెండు విడతలుగా నంద్యాల ఓటర్లకు రూ.5 వేలు వంతున రూ.100 కోట్లు పంపిణీ చేశారన్నారు. కోకలు, ముక్కుపుడకలు, కుట్టుమిషన్లు పంచారన్నారు. రైతులకు ట్రాక్టర్లు, యువకులకు మోటారు బైకులు, చోటా నేతలకు లక్షలు పంచినారన్నారు. ఇవి కాకుండా నంద్యాలలో రూ.1300 కోట్లు నిధులు కేటాయించినట్లు పేపరుపై కనబరుస్తూ నంద్యాల ఓటర్లను మభ్యపెట్టే ప్రయత్నంం చేస్తున్నారన్నారపు. ఇన్ని ప్రలోభాలతో మీరు గెలిచినా దాన్ని విజయమంటారా అని ప్రశ్నించారు. ప్రజల పేదరికాన్ని ఆసరా చేసుకుని ప్రజలను వంచించే ప్రయత్నం చేస్తున్నారన్నారు. గృహ నిర్మాణ పథకంలో టీడీపీ మ్యానిఫేస్టోలో ఏమి చెప్పింది, ఇప్పుడు చేస్తున్నదేమిటని ప్రశ్నిస్తే దానికి సమాధానం చెప్పే ధైర్యం టీడీపీ నేతలకు లేక నేను ధుర్యోధనుడిగా అడ్డుకుంటున్నానని విమర్శించడం ఏమిటన్నారు. వచ్చే ఎన్నికల్లో జమ్మలమడుగులో కనీసం సీటు దక్కుతుందో లేదో మంత్రి ఆదినారాయణ ఆలోచించుకోవాలన్నారు. చంద్రబాబు వాడుకున్నంతవరకే నీకు ఉనికి ఉం టుందన్నారు. వైసీపీని మూయించడం ఎవరితరం కాదని, మీ రాజకీయ భవిష్యత్తును కాపాడుకోవాలని హితవు పలికారు. వైసీపీ పట్టణ అధ్యక్షుడు చిప్పగిరిప్రసాద్, మండల అధ్యక్షుడు దేవీప్రసాద్‌రెడ్డి, ఖాజా, ఓబయ్య పాల్గొన్నారు.

తప్పని పండుగ తిప్పలు

టిక్కెట్లు దొరక్క ప్రయాణికుల ఇక్కట్లు

ప్రొద్దుటూరు పుట్టపర్తి సర్కిల్: వినాయక చవితి పండుగకు సొంత గ్రామాలకు వచ్చిన జిల్లా వాసులు తిరుగు ప్రయాణానికి బస్సుల్లో, రైళ్లల్లో టిక్కెట్లు దొరక్క తీవ్ర ఇబ్బందులు పడ్డారు. రాష్ట్రంలోని ఇతర ప్రాంతాల్లో, ఇతర రాష్ట్రాల్లో చదువుకుంటున్న వారు, ఉద్యోగులు, వ్యాపారులు శుక్రవారం జిల్లాకు సొంత ప్రాంతాలకు పండుగ కోసం వచ్చారు. వీరంతా ఆదివారం తిరుగు ప్రయాణమయ్యారు. రావడానికి ఇబ్బందులు పడ్డ వీరంతా తిరుగు ప్రయాణంలోనూ తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వచ్చింది. బస్సుల్లో, రైళ్లలో నెలలు తరబడి ముందుగానే టికెట్లన్నీ బుక్ అయ్యాయి. తర్వాత ప్రయాణం నిర్ణయించుకున్నవారికి టిక్కెట్లు దొరకలేదు. స్పెషల్ బస్సుల్లోనూ ముందస్తుగానే సీట్లన్నీ నిండిపోయాయి. దీంతో ముందస్తుగా రిజర్వేషన్లు చేసుకొని ప్రయాణికులు టిక్కెట్లు దొరక్క ఇబ్బందులు పడ్డారు. ఆర్టీసీలో రోజువారి సర్వీసుల్లో మామూలు ధరలతోనే టిక్కెట్లు ఇచ్చారు. స్పెషల్ సర్వీసుల్లో మాత్రం అదనపు ఛార్జీలను వసూలు చేశారు. దూర ప్రాంతాలకు స్పెషల్ సర్వీసులుగా ఎక్స్‌ప్రెస్ బస్సులను నడపడంతో ప్రయాణికులు ఇబ్బందులు పడ్డారు. ప్రైవేటు బస్సు ఆపరేటర్లు రోజువారి బస్సుల్లోనూ టిక్కెట్లను రెట్టింపు చేశారు. బస్సుల్లో సీట్ల మధ్యలో ప్లాస్టిక్ కుర్చీలు, స్టూళ్లు వేసి వాటిలో ప్రయాణికులను కూర్చోబెట్టారు. దీంతో ప్రయాణికులు ఇబ్బందులు పడ్డారు. ప్రొద్దుటూరు నుంచి విజయవాడ, హైదరాబాదు, చెన్నై, బెంగుళూరులకు ఆర్టీసీ స్పెషల్ సర్వీసులను నడిపింది. ప్రైవేటు ఆపరేటర్లు విజయవాడ, హైదరాబాదు, బెంగుళూరు ప్రాంతాలకు అదనపు బస్సులను నడిపారు. అయినా రద్దీ ఎక్కుగా ఉంది. దీంతో బస్సుల్లో టిక్కెట్లు దొరకనివారు ప్రొద్దుటూరు సమీపంలోని ఎర్రగుంట్ల నుంచి రైళ్లలో ఇబ్బందులు పడుతూ ప్రయాణం చేశారు. రైళ్లలో హైదరాబాద్, చెన్నై, పూనే, ముంబాయి, తంజావూరు, తిరుచ్చి తదితర దూర ప్రాంతాలకు రిజర్వేషన్ దొరకనివారు జనరల్ బోగీల్లో ఇబ్బంది పడుతూ ప్రయాణం చేశారు. సెప్టెంబరులో దశరా ఉత్సవాలు ప్రొద్దుటూరులో ఘనంగా జరుగుతాయి. దశరాకు ప్రొద్దుటూరుకు అన్ని బస్సుల్లో ముందుగానే టిక్కెట్లన్నీ అయిపోయాయి. రైళ్లలోనూ ముందస్తు టిక్కెట్లన్నీ అయిపోయాయి. దీంతో సెప్టెంబరులో దసరా పండుగకు ప్రయాణానికి ఇబ్బందులు పడాల్సి ఉంటుందని ఆవేదన వ్యక్తం చేశారు.

హలో.. ఆంధ్రజ్యోతి (Hello Andhra Jyothi)
మీ ప్రాంతంలో ఉన్న సమస్యలు తెలపాలన్నా, ఇతరత్రా సమాచారం ఇవ్వాలన్నా 'ఆంధ్రజ్యోతి'ని ఈ క్రింది నెంబర్లలో సంప్రదించండి

కడప సిటీ	: 9985411176	వినాయకనగర్	: 9849744014	మారుతీనగర్	: 9849117632
సెవెన్‌రోడ్స్	: 9985921355	కడప అర్బన్	: 9052239140	స్పోర్ట్స్	: 9059064398
కోటిరెడ్డిసర్కిల్	: 9347422385	ఐటిఐసర్కిల్	: 8886959903	వైవీయూ	: 9492563188
కడప క్రైం	: 9885477301	రూరల్	: 8520888323	ప్రకాష్‌నగర్	: 9866445574
రిమ్స్	: 9160619141	ఎర్రముక్కపల్లె	: 7702707108	రవీంద్రనగర్	: 9949232217

సమస్యల్లో సాయిపేట

లో ఓల్టేజీతో ముప్పుతిప్పలు ● రాత్రివేళల్లో విషపురుగుల సంచారం ● పట్టించుకోని యంత్రాంగం



రోడ్లపైన నిలుచున్న మురుగునీరు



ఇళ్లమధ్యలో చెత్త

కడప, రవీంద్రనగర్ : పురపాలకస్థాయి నుంచి కడప నగరపాలకగా మారి ఇప్పటికి 13ఏళ్లు కావస్తోంది. అప్పటికి ఇప్పటికీ ఏమైనా తేడా వుందా అని ప్రశ్నిస్తే మాత్రం అసౌకర్యాలు పెరగడంతో పాటు ప్రగతికి దూరం కావడం తప్ప పరిస్థితులలో ఏమార్పు రాలేదనడానికి ప్రత్యక్ష సాక్ష్యం సాయిపేట. నగరంలో అతిపెద్ద కాలనీలలో సాయిపేట ఒకటి.ఇక్కడముస్లిం మైనార్టీలు ఎక్కువగా నివసిస్తూ వుంటారు. సాయిపేటలోని ఆల్ఫాస్కూల్ ప్రాంతం రోడ్లు, మురుగుకాలువలు లేక డ్రైనేజీ నీరంతా రోడ్లపైనే వుండి తాండవం చేస్తోంది. ఈ మురుగునీరు కాలువలు, రోడ్లు లేక తీవ్ర దుర్గంధం భరించలేకున్నారు.పారిశుధ్య కార్మికులు రాకపోవడంతో చెత్త ఎక్కడపడితే అక్కడ దర్శనమిస్తోంది. ఏ వీధి చూసినా అరకొర సౌకర్యాలే. పట్టించుకునే నాధుడు లేడు. కనీస వసతులు కల్పించడంలో నగరపాలక సంస్థ విఫలమైంది. ఇదిలా వుంటే విద్యుత్‌కోత ఎక్కువగా వుంటోంది. లో ఓల్టేజీతో నిత్యం విద్యుత్ అంతరాయం ఏర్పడుతోంది. ముఖ్యంగా విద్యుత్ సరఫరా రాత్రి వేళల్లో తీసేస్తున్నారు. దీంతో వీధులన్నీ చీకటిగా మారాయి. ఇళ్లలోకి విషపురుగులు వస్తున్నాయని ప్రజలు వాపోతున్నారు. ఇటు అధికారులు, రాజకీయ నాయకులు ఎవరూ పట్టించుకోవడం లేదని ఆవేదన చెందుతున్నారు. ఈ కాలనీలోకి నగరపాలక అధికారులు తొంగి చూడడంలేదు. అధికారులు, ప్రజాప్రతినిధులు సాయిపేట సమస్యలు పరిష్కరించాలని స్థానికులు కోరుతున్నారు.

లో ఓల్టేజీతో రాత్రిపూట ఇబ్బందిగా వుంది



బిల్లులు వేలకు వేలు కట్టించుకుంటున్నా లో ఓల్టేజీతో రాత్రివేళల్లో చాలా ఇబ్బందికరంగా వుంటుంది. కరెంటు లేకపోవడంతో దోమలు స్వైరవిహారం చేస్తున్నాయి. రాత్రివేళల్లో తీవ్రమైన నరకాన్ని చూస్తున్నాం.

● రియాజ్, స్థానికుడు

కరెంటు పోవడం వల్ల విషపురుగులు వస్తున్నాయి



రాత్రిపూట కరెంటు సరఫరా తీయడం వల్ల లో వోల్టేజీ కారణంగా ఇక్కడ చెట్లు వుండడంతో పాములు, తేళ్లు ఇళ్లలోకి వస్తున్నాయి. దీంతో చాలా భయంగా బతుకుతున్నాం. ● హసీనాఖాన్, స్థానికురాలు

విజయవంతంగా సాగుతున్న

ఎమ్మార్ టీకా

ఈశ్వరయ్య, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ మీడియా ఎక్స్‌టెంక్షన్ ఆఫీసర్



Interview ఇంటర్వ్యూ

కడప, వినాయకనగర్ : జిల్లాలో మీజల్స్ - రుబెల్లా వ్యాక్సినేషన్ కార్యక్రమం జిల్లాలో విజయవంతంగా కొనసాగుతోంది. ఇప్పటి వరకు లక్ష్యానికి సమీపంలో పిల్లలకు ఎమ్మార్ టీకాలు వేశాం. ఎక్కడా వికటించిన దాఖలాలు లేవంటూ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ మీడియా ఎక్స్‌టెంక్షన్ ఆఫీసర్ డి.ఈశ్వరయ్య తెలిపారు. ఆయన **ఆంధ్రజ్యోతి**కి ఇచ్చిన ఇంటర్వ్యూలో అనేక విషయాలు వివరించారు.

ప్రశ్న: జిల్లాలో మీజల్స్ - రుబెల్లా టీకా కార్యక్రమం ఎప్పటి నుంచి ఎప్పటి వరకు కొనసాగుతుంది?

జవాబు : ఈ కార్యక్రమం సెకెండ్ ఫేజ్‌లో ఆగస్టు 1న ప్రారంభించి సెప్టెంబర్ 8వ తేదీ వరకు కొనసాగుతుంది.

ప్రశ్న : ఈ కార్యక్రమం పై ముందస్తుగా ఎలాంటి కార్యక్రమాలు చేశారు.

జవాబు : ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా అమలు చేసేందుకు జిల్లా, అన్ని మండల స్థాయిలో ఈ టీకా కార్యక్రమం పై అవగాహన, ర్యాలీలు నిర్వహించాం. అంతే కాకుండా అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల టీచర్లు, తల్లిదండ్రులతో అవగాహన సమావేశం నిర్వహించడం, వివిధ శాఖల సమన్వయంతో అవగాహన కార్యక్రమం విస్తృతంగా నిర్వహించాం.

ప్రశ్న : జిల్లాలో ఇప్పటి వరకు ఈ కార్యక్రమంలో పిల్లలు ఏమైనా ఇబ్బందులకు గురయ్యారా?

జవాబు : జిల్లాలో ఇప్పటి వరకు టీకా వేయించుకున్న పిల్లలు ఎలాంటి ఇబ్బందికరమైన పరిస్థితులు తలెత్తలేదు.

ప్రశ్న : ఇప్పటి వరకు జిల్లాలో ఈ టీకాను ఎంత మంది పిల్లలకు వేశారు?

జవాబు : ఇంచుమించు 6 లక్షల మంది పిల్లలకు టీకాలు వేశాం.

ప్రశ్న : ప్రస్తుతం చేపడుతున్న అవగాహన కార్యక్రమాలు ఏమిటి ?

జవాబు : ఎంఆర్ టీకా కార్యక్రమాన్ని జిల్లాలో 100 శాతం నిర్వహించేందుకు చైతన్య కార్యక్రమాలు చేపడుతున్నాం. ముఖ్యంగా గోడ, కర పత్రాలను , సమాచార దీపికలను, బ్యానర్లను, ఫ్లెక్సీలు, ఇంటింటికి స్టిక్కర్లు ఏర్పాటు చేయడం జరుగుతోంది. అంతే కాకుండా ఉర్దూ మీడియంలో కరపత్రాలు, బ్యానర్లు ముద్రించి ముస్లింలను చైతన్యవంతం చేయడం జరుగుతోంది. అన్ని గ్రామాల్లో ఎంఆర్ టీకా కార్యక్రమానికి ముందు దండోరా వేయించడం జరుగుతోంది.

నేడు వైవీయూలో నిరసన దీక్ష

కడప, వైవీయూ : వైవీయూకు అనుబంధంగా వున్న కొన్నిడిగ్రీ కళాశాలల్లో నకిలీ ధృవపత్రాలతో వైవీయూ నుంచి అనుమతి పొందినందుకు నిరసనగా వైవీయూ ప్రధానగేటు వద్ద సోమవారం దీక్ష చేస్తున్నట్లు ఆర్‌ఎస్‌ఎఫ్ రాష్ట్ర కన్వీనర్ భాస్కర్, జిల్లా కన్వీనర్ నాగార్జున, వైవీయూ కన్వీనర్ భరత్ తెలిపారు. వైవీయూ అనుబంధంగా వున్న కొన్ని డిగ్రీ కళాశాలలు రెండెకరాలు భూమి లేకున్నా వున్నట్లు చూపించి నకిలీ పత్రాలను జతచేసి వైవీయూ నుంచి అనుమతి పొందాయని కళాశాలల రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఆ కళాశాలల విద్యార్థులను ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చేర్పించాలని వైవీయూ అధికారులను వెంటనే చర్యలు చేపట్టారు. కళాశాల గుర్తింపు రద్దు చేసే వరకు న్యాయపోరాటం చేస్తామన్నారు.

కాంట్రాక్టు వర్కర్స్‌ను రెగ్యులర్ చేయాలి

కడప, అర్బన్ : విద్యుత్ కాంట్రాక్టు వర్కర్లను రెగ్యులర్ చేయాలని యునైటెడ్ ఎలక్ట్రిసిటీ కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ గౌరవ అధ్యక్షుడు, సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు చంద్రశేఖర్ యుఈసీడబ్ల్యు ప్రధాన కార్యదర్శి కె.శ్రీనివాసులు డిమాండ్ చేశారు. స్థానిక సీఐటీయూ జిల్లా కార్యాలయంలో ఆదివారం ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ 28వ తేదీ సమ్మెను జయప్రదం చేయాలని వేలాది కార్మికులు తరలి రావాలని పిలుపునిచ్చారు.

సినిమాగైడ్

కడప సినిమాలు

మురళి	: జయజానకి నాయక
రవి	:నేనే రాజు నేనే మంత్రి
సుధ	: ఫిదా
ప్రతాప్	: ఆనందో బ్రహ్మ
అమీర్	: అనబెల్
రమేష్	: గౌతమ్‌నంద
తాహర్	: జనతాగ్యారేజ్
అప్సర	: నిన్నుకోరి
రాజా	: వివేకం
ఎస్ఆర్	: లై

జర్నలిస్టులకు భద్రత కల్పించాలి

కడప, ఎర్రముక్కపల్లె : జర్నలిస్టులకు భద్రత కల్పించాలని ఆంధ్రప్రదేశ్ ఎడిటర్స్ అండ్ జర్నలిస్టు అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సి.సూర్యనారాయణ డిమాండ్ చేశారు. ఆదివారం ఇన్‌చార్జి మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డికి ఏపీఈజేఏ ఆధ్వర్యంలో వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విధి నిర్వహణలో వున్న చెన్నూరు విలేఖరులపై దాడులు చేయడం దుర్మార్గమన్నారు. చెన్నూరు బ్రాహ్మణవీధిలో వినాయకచవితి ఉత్సవాల్లో ఏర్పాటు చేసిన నృత్యాలను పోలీసుల దృష్టికి తీసుకెళ్లి నిలిపేశారనే అపోహతో దాడులు చేశారని దీన్ని తాము తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. దీనికి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. నాయకులు ప్రసన్నకుమార్‌రెడ్డి, జార్జి, శ్రీనివాసులు, నందకుమార్ తదితరులు పాల్గొన్నారు.

సీఎం రమేష్‌కు కేంద్ర మంత్రి పదవి ఇవ్వాలి

కడప, సెవెన్‌రోడ్స్ : టీడీపీ సీనియర్ నాయకుడు, రాజ్యసభ సభ్యుడు సీఎం రమేష్‌కు కేంద్ర కేబినెట్‌లో స్థానం కల్పించాలని టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి రెడ్యం వెంకటసుబ్బారెడ్డి ఒక ప్రకటనలో ముఖ్యమంత్రిని కోరారు. పార్టీకి అన్నివేళలా అందుబాటులో వున్న ఆయనకు కేంద్ర మంత్రి పదవి ఇవ్వడం సమంజసమన్నారు.

విశ్వనాథ్, నాసిర్‌హుస్సేన్ ప్యానెళ్లను గెలిపించండి

కడప, మారుతీనగర్ : ఈ నెల 28వ తేదీన కోఆపరేటివ్‌కాలనీలోని సొసైటీ కల్యాణ మండపంలో కడప సహకార గృహనిర్మాణ సంఘం లిమిటెడ్‌కు జరగనున్న ఎన్నికలలో తమ ప్యానెల్ మద్దతుతో బరిలో వున్న 11 మంది అభ్యర్థులను గెలిపించాలని విశ్వనాథ్, నాసిర్ హుసేన్ కోరారు. ఆదివారం ప్రెస్‌క్లబ్‌లో విలేఖరులతో మాట్లాడారు.

మిలియన్ మార్చ్‌కు పీఎస్‌టీయూ సంపూర్ణ మద్దతు



ప్రసంగిస్తున్న జమాల్‌రెడ్డి

కడప, ఎర్రముక్కపల్లె : సీపీఎస్ విధానం రద్దుకు జరిగే మిలియన్ మార్చ్‌కు పీఎస్‌టీయూ సంపూర్ణ మద్దతు ప్రకటిస్తుందని ఈ కార్యక్రమానికి వేలాదిగా తరలిరావాలని జిల్లా అధ్యక్షుడు లెక్కల జమాల్‌రెడ్డి పిలుపునిచ్చారు. పీఎస్టీయూ జిల్లా కార్యాలయంలో ఆదివారం కార్యవర్గ సమావేశంలో ఆయన మాట్లాడుతూ 11వ పీఆర్‌సీ వెంటనే వేయాల్సిన ప్రభుత్వం దాన్ని అడగకూడదనే పదో పీఆర్‌సీ అరియర్స్ ఇవ్వకుండా నిర్లక్ష్యంగా వుందని వెంటనే ఇవ్వాలని డిమాండ్‌చేశారు. ఏపీ రెసిడెన్షియల్ రాష్ట్ర మాజీ అధ్యక్షుడు జోజిరెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి పీవీ సుబ్బారెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షుడు రామాంజనేయరెడ్డి మాట్లాడుతూ స్పెషల్ టీచర్లకు నోషనల్ ఇంక్రిమెంట్లు ఇవ్వాలని, సర్వీసు రూల్స్ వెంటనే ప్రకటించి జేఎల్‌లకు, డైట్ లెక్చరర్లకు డీవైఈవో పోస్టులు వెంటనే పదోన్నతులు భర్తీ చేయాలన్నారు. రెండు విడతల డీఏ ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు మోహన్‌రెడ్డి, సుధాకర్‌రెడ్డి, కొండారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా అమ్మవారికి పూజలు

లక్కిరెడ్డిపల్లె: వినాయకుడి పండుగను పురస్కరించుకుని గంగమ్మజాతరలో వెలసిన అమ్మవారికి ఆదివారం ఘనంగా పూజలు నిర్వహించారు. పక్కనే ఉన్న వరసిద్ధి వినాయక, షిరిడీ సాయిబాబా, శివాలయాల్లో పూజలు నిర్వహించారు. అమ్మవారి సన్నిధికి వచ్చిన భక్తులు విల్లు, బోనాలు సమర్పించారు.



అంబరాన్నంటిన నిమజ్జన సంబరాలు



వెలిగల్లు ప్రాజెక్టులో గణనాథులను నిమజ్జనం చేస్తున్న దృశ్యం

చిన్నమండెం: మండలంలోని పలుగ్రామాలలో ఆదివారం గణేష్ నిమజ్జన కార్యక్రమాలు రంగరంగ వైభవంగా నిర్వహించారు. కేశాపురం, రెడ్డివారిపల్లె, దేవలంపేట, చాకిబండ కస్పా, బలిజపల్లె, అంబాబత్తిన వాండ్లపల్లె, దిగువగొట్టివీడు, వండాడి, బోనమల, సీ.పొలిమేరపల్లె, రెడ్డివారిపల్లె హరిజనవాడ, ముండ్లవాండ్లకోట, గ్రామాలలో నిమజ్జన కార్యక్రమాలు నిర్వహించారు. మండల వ్యాప్తంగా 35 విగ్రహాలను ఆదివారం నిమజ్జనం చేశారని పోలీసులు తెలిపారు. మండల కేంద్రమైన చిన్నమండెం బలిజపల్లెలో ఆదివారం నిర్వహించిన గణేష్ నిమజ్జన సంబరాలు అంబరాన్ని తాకాయి. చెక్క భజనలు, బళ్లారి డ్రమ్ముల వాయిద్యాలు ప్రజలను ఎంతగానో ఆకట్టుకున్నాయి. చిన్నమండెం బలిజపల్లె రామాలయం నుంచి ఆదివారం ఉదయం 12 వినాయక విగ్రహాల నిమజ్జన ఊరేగింపు కార్యక్రమం ప్రారంభమైంది. ఈ సందర్భంగా యువకులు, మహిళలు, పిల్లలు, పెద్దలు, వృద్ధులు అనే తారతమ్యం లేకుండా రంగులు చల్లుకుంటూ నీళ్ళు చల్లుకుంటూ హోలీని మరిపించేలా చేశారు. ఊరేగింపు ముందు బలిజపల్లె భజన బృందం చెక్కభజనలు చేశారు. ఆదివారం సాయంత్రం ఊరేగింపు కార్యక్రమం ఆద్యంతం ఉత్సాహభరితంగా సాగింది. ఈ ఉత్సవాలను తిలకించడానికి చిన్నమండెం నుంచే కాక మండల నలుమూలలనుంచి ప్రజలు వేల సంఖ్యలో తరలి వచ్చారు. అనంతరం మండిపల్లె నాగిరెడ్డి జలాశయంలో నిమజ్జనం చేశారు. బలిజపల్లె వినాయక లడ్డూ వేలం రూ.27,500 పలికింది. బలిజపల్లెకు చెందిన ఎద్దుల సుబ్బరాయుడు ఈలడ్డును సొంతం చేసుకున్నారు. మండలంలోని సీ.పొలిమేరపల్లె పంచాయతీ పరిధిలోని కాయలవాండ్లపల్లె, సీ.పొలిమేరపల్లె గ్రామాలలో ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్‌రెడ్డి, జడ్పీ మాజీ చైర్మన్ దేవనాథరెడ్డి గణనాథులకు ప్రత్యేక పూజలు చేశారు.

లక్కిరెడ్డిపల్లెలో...: మండలంలో మూడు రోజులుగా ఏర్పాటు చేసిన గణనాథునికి ప్రతి రోజు ఘనంగా పూజలు నిర్వహించారు. ప్రతి మందిరం వద్ద అన్నదానాలు, రాత్రిసాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఆదివారం అత్యంత వైభవంగా ఈడిగపల్లె, చౌటపల్లె, గొల్లపల్లె, రవీంద్రనగర్, లక్కిరెడ్డిపల్లె, పందిళ్లపల్లె, యర్రగుడి గ్రామాల్లో యువకులు అతి ఉత్సాహంగా గణనాథుడిని ఊరేగింపు చేశారు. లక్కిరెడ్డిపల్లె సమీపంలోని దొర్రి చెరువు వద్ద నిమజ్జనం చేశారు.

గణనాథుని లడ్డు రూ.8 వేలు

గొల్లపల్లెలో వినాయకుడి విగ్రహం వద్ద ఏర్పాటు చేసిన ప్రసాదం లడ్డును గొల్లపల్లెకు చెందిన రాంమోహన్ రూ.8 వేలకు దక్కించుకున్నారు. ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో హరినాథ లక్కిరెడ్డిపల్లె మూడు రోడ్ల కూడలిలో అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు.

సంబేపల్లెలో...: గంగాతనయుడిని గంగమ్మ ఒడికి చేర్చారు. మండల వ్యాప్తంగా వినాయక చవితి సందర్భంగా ఏర్పాటు చేసిన విగ్రహాలను మూడో రోజు ఆదివారం పలుచోట్ల నిమజ్జనం చేశారు. యువత ఉత్సాహాల నడుమ స్వామి వారి ఊరేగింపు పురవీదుల్లో ఘనంగా నిర్వహించారు. పెద్దకోడివాండ్లపల్లె, నగిరి, గాండ్లపల్లె ప్రాంతాల్లో వినాయక నిమజ్జన కార్యక్రమం ఉత్సవ కమిటీ సభ్యులు చేపట్టారు. సమీపంలో కుంటల్లో, చెరువుల్లో వినాయక వినాయక విగ్రహాలను నీటిలో కలిపి ఉండ్రాలయ్యా ఇక ఉంటామయ్యా అంటూ నినాదాలు చేశారు.

గాలివీడులో...: మండలంలోని వెలిగల్లు ప్రాజెక్టులో గణనాథుల నిమజ్జనం ఘనంగా నిర్వహించారు. గణనాథుల వెంట భజనలు, ఆర్కెస్ట్రా వంటి కార్యక్రమాలను నిర్వహించారు. నిమజ్జనం కార్యక్రమంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా లక్కిరెడ్డిపల్లె సీఐ పుల్లయ్య, ఎస్ఐ మంజునాథ పటిష్ట బందోబస్తును ఏర్పాటు చేశారు.

రాయచోటిలో....: రాయచోటి పట్టణంలో కొత్తపేట, రాజులకాలనీ, ఎస్ఎన్‌కాలనీ, భట్టువీధి తదితర గ్రామాల్లో ఏర్పాటు చేసిన వినాయకుని విగ్రహాలను నిమజ్జనం చేశారు. ఈ సందర్భంగా యువత, పెద్దలు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని నిమజ్జన కార్యక్రమంలో పాల్గొన్నారు. అలాగే శిబ్యాల గ్రామం అన్నరాజుగారిపల్లెలో సాయికుమార్‌రాజు, వెంకటశివరాజు, ఆంజనేయరాజు, ప్రవీణ్‌కుమార్‌రాజు, మనోహర్‌రాజు, విజయకుమార్ రాజుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయకుడిని పురవీధుల్లో ఊరేగింపు నిర్వహించి నిమజ్జనం చేశారు.

రామాపురంలో...: మండలంలోని పలు గ్రామాల్లో గణేష్ విగ్రహాలకు గత మూడు రోజులుగా ఉదయం, రాత్రి వేళల్లో ప్రజలు భజనలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఆదివారం స్వామి వారి విగ్రహాలను మండలంలోని కర్నపువాండ్లపల్లె, సూర్యనారాయణపురంలో రెండు, రామాపురంలో చరణ్‌కుమార్, పురుషోత్తం, వెంకటాద్రి, అభి, వెంకటేష్, సాయి, విష్ణు తదితరులు పూజలు చేశారు. గౌతం ఇంగ్లీష్ మీడియం హైస్కూల్‌లో ఏర్పాటు చేసిన వినాయకుని విగ్రహానికి నల్లగుట్టపల్లె మార్కెట్ కమిటీ చైర్మన్ ఎం. రమేష్‌రెడ్డి, నల్లగుట్టపల్లె ఎంపీటీసీ రవికుమార్‌రెడ్డి పూజలు చేశారు. గువ్వలచెరువు, కొత్తపల్లె, కసిరెడ్డిగారిపల్లె, ఓబుల్‌రెడ్డిగారిపల్లె, కల్పనాయునిచెరువు, బీసీ కాలనీ, కడవకూటివాండ్లపల్లె, బయారెడ్డిగారిపల్లె తదితర గ్రామాల్లో గణేష్ నిమజ్జన ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. మండల కేంద్రంలోని రామాపురంలో గణేష్ యువసేన చరణ్‌కుమార్, పురుషోత్తం, అభి, వెంకటేష్, సాయి, విష్ణులు గణేష్ ఉత్సవాల్లో భాగంగా వారు వంద మొక్కలను ఇంటింటికి పంపిణీ చేశారు. కార్యక్రమంలో ధర్మయ్య, బలయ్య, వెంకట్రమణ, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

పూజలు నిర్వహించిన నాయకులు

రాయచోటిటౌన్: పట్టణ పరిధిలోని బోస్‌నగర్, రాజీవ్‌స్వగృహాల్లో కాలువుదీరిన వినాయకుని వద్ద ఆదివారం ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి, జెడ్పీ మాజీ వైస్ చైర్మన్ దేవనాథరెడ్డి ప్రత్యేక పూజలు చేశారు. అలాగే అన్నంరాజుగారిపల్లెలో కాలువుదీరిన వినాయకుని వద్ద ఆదివారం వైసీపీ నియోజకవర్గ నాయకుడు మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో వైసీపీ యువజన విభాగం రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ మదన్ మోహన్‌రెడ్డి, ఉత్సవ కమిటీ శ్రీనివాసులు, వైసీపీ నాయకులు రాజారెడ్డి, ఆనందరెడ్డి, యువనాయకుడు మోక్షిత్, కిశోర్, రమేష్, సుధాకర్‌రెడ్డి, జయరాంరెడ్డి, శివారెడ్డి, వెంకట్రామిరెడ్డి, నారాయణరెడ్డి, రాముడుయుసేన కొండారెడ్డి, వినాయక విగ్రహ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



సి.పొలిమేరపల్లెలో ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డిని సన్మానిస్తున్న కమిటీ సభ్యులు



శిబ్యాలలో పూజలు చేస్తున్న రాంప్రసాద్‌రెడ్డి



శ్రీనివాసపురం రిజర్వాయర్‌లో నిమజ్జనం చేస్తున్న దృశ్యం



చిన్నమండెంలో...





అన్నంరాజుగారిపల్లెలో...



రామాపురంలో నిమజ్జనానికి తరలుతున్న గణనాథులు











రంగులు పూసుకుంటూ ఆనందంగా... లక్కిరెడ్డిపల్లెలో ఊరేగింపు.. చిన్నమండెం బస్టాండులో కోలాట నృత్యాలను తిలకిస్తున్న జనం.. బలిజపల్లె గణేశుడి నిమజ్జన ఊరేగింపు దృశ్యం

విద్యుత్ కాంట్రాక్టు కార్మికుల ర్యాలీని జయప్రదం చేయండి

గాలివీడు: నేడు జరిగే ర్యాలీని జయప్రదం చేయాలని యునైటెడ్ ఎలక్ట్రిసిటీ కాంట్రాక్టు వర్కర్స్ నాయకులు నాగభూషణం, ప్రధాన కార్యదర్శి శ్రీనివాసులరెడ్డి, ఉపాధ్యక్షుడు ఈశ్వరయ్య పేర్కొన్నారు. ట్రాన్స్‌కో కార్యాలయాల్లో పనిచేసే వాచ్‌మెన్‌లు, హెల్పర్ల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సోమవారం కడపలోని ఎస్‌పీడీసీఎల్ ఎస్ఈకి సమ్మె నోటీసును ఇవ్వనున్నామని పేర్కొన్నారు. ఈ నోటీసు కార్యక్రమానికి ప్రతి ఒక్కరూ హాజరుకావాలని కోరారు. సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, తమిళనాడు, తెలంగాణాలో సహా విలీనం చేసుకోవాలని వారు డిమాండ్ చేశారు.

సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలి

గాలివీడు: ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన సీపీఎస్ (కాంట్రీబ్యూటరీ పెన్షన్) విధానాన్ని వెంటనే రద్దు చేయాలని ఎస్టీయూ జిల్లా ఉపాధ్యక్షుడు కుడుముల రామక్రిష్ణారెడ్డి, రీజనల్ కన్వీనర్ రెడ్డెన్న పిలుపునిచ్చారు. మండల కేంద్రంలో ఆదివారం వారు మాట్లాడుతూ ఈనెల 29న కలెక్టర్ కార్యాలయం ముందు చేపట్టనున్న ధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. లక్షల మంది సంతకాలతో కూడిన వినతి పత్రాన్ని ప్రభుత్వానికి నివేదిస్తామన్నారు. ఇప్పటికే ఎమ్మెల్సీ కత్తి నరసింహారెడ్డి ప్రభుత్వానికి ఈ విధానం రద్దుపై పలుమార్లు విజ్ఞప్తి చేయడం జరిగిందన్నారు. సీపీఎస్ విధానం రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని ప్రవేశపెట్టేవరకు ఎస్టీయూ పోరాటం సాగిస్తుందన్నారు. ఈ నిరసన కార్యక్రమంలో ఉద్యోగ, ఉపాధ్యాయ నాయకులు పాల్గొని జయప్రదం చేయాలన్నారు. కార్యక్రమంలో టీవీ రమణారెడ్డి, భాస్కర్, చంద్రశేఖర్‌రాజు, అంతాల్‌బాషా పాల్గొన్నారు.

17 మందికి కంటి ఆపరేషన్‌లు

రాయచోటిటౌన్: స్థానిక లయన్ కంటి ఆసుపత్రిలో ఆదివారం జరిగిన కంటి వైద్యశిబిరంలో 17 మందికి ఆపరేషన్‌లు చేశారు. ఈ సందర్భంగా రాయచోటి నియోజకవర్గంతో పాటు వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన వారికి పరీక్షలు చేశారు. అలాగే గతంలో ఆపరేషన్‌లు చేయించుకున్న వారికి పరీక్షలు చేసి ఉచితంగా మందులు, అద్దాలు పంపిణీ చేశారు. రోగుల సౌకర్యార్థం లయన్స్ చార్టర్ ప్రెసిడెంట్, చిన్నపిల్లల వైద్యుడు డాక్టర్ బయారెడ్డి, సంగమ్మ దంపతులు అన్నదాన ం ఏర్పాటు చేశారు. ఈ అన్నదాన కార్యక్రమానికి మున్సిపల్ కమిషనర్ శివప్రసాద్‌రాజు హాజరై ప్రారంభించారు. కార్యక్రమంలో కంటి ఆసుపత్రి చైర్మన్ స్వరూపగుప్త, కోశాధికారి శివప్రసాద్‌రెడ్డి, డిస్ట్రిక్ట్ చైర్మన్ చెన్నూరు అన్వర్‌బాషా, చెన్నముక్కపల్లె సర్పంచ్ శ్రీనివాసులరెడ్డి, లయన్ ఫజిల్, లయన్ మహమ్మద్ పర్వేజ్, డాక్టర్లు సురేషబాబు, భార్గవి, ఆప్తాల్మిక్ అసిస్టెంట్లు పుష్పరాజు, రాజగోపాల్‌రెడ్డి, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.



అన్నం వడ్డిస్తున్న మున్సిపల్ కమిషనర్ ప్రసాద్‌రాజు, డాక్టర్ బయారెడ్డి



కలసపాడులో నిమజ్జనానికి ఊరేగింపుగా తీసుకువెళుతున్న భక్తులు



అట్లూరులో ఊరేగింపు

గంగ ఒడిని చేరిన గణనాథుడు

వాడవాడలా ఘనంగా నిమజ్జనం



బద్వేలు: బద్వేలు నియోజకవర్గ వ్యాప్తంగా ఆదివారం గణేష్ నిమజ్జనాలు పెద్ద ఎత్తున సాగాయి. యువత ఉత్సాహంగా నిమజ్జనోత్సవంలో పాల్గొన్నారు. లంబోధరుడు... భక్త జన వల్లభుడు వ ి నా డ ు రోజులు పూజ లందుకున్నాడు.

గంగవడికి చేరేందుకు ఆదివారం బయలుదేరాడు. బాణా సంచా పేలుళ్లు, వసంతాలు చల్లుకుంటూ, డప్పు వాయిద్యాలకు తన్మయత్వంతో నృత్యాలు చేస్తూ భక్తగణాలు వెంటనడవగా ఘననాథుని నిమజ్జన సంబరం నింగినంటింది. బద్వేలు నియోజకవర్గ వ్యాప్తంగా గణేశుడి నిమజ్జనోత్సవం కన్నులపండువగా సాగింది. పలు ప్రాంతాల్లో వెలసి ఉన్న విఘ్నేశ్వరుడి విగ్రహాల్లో ఆదివారం చాలా వరకు గంగవడికి చేరాయి. గణేశ్ పందిళ్లవద్ద మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమాలు పెద్ద ఎత్తున నిర్వహించారు. నిమజ్జనం కార్యక్రమం బద్వేలు పోరుమామిళ్ల సర్కిల్ పరిధిల్లో ఆదివారం డీఎస్పీ శ్రీనివాసులు, సీఐ రెడ్డప్ప, ఎస్ఐ చలపతినాయుడు ఆధ్వర్యంలో కట్టుదిట్టమైన బందోబస్తు మధ్య ప్రశాంతంగా జరిగింది. విగ్రహాలను బద్వేలు పెద్ద చెరువు, నందిపల్లె సగిలేరు, సిద్దవటం పెన్నానదికి తరలించారు. బద్వేలులో సుమారు 70 విగ్రహాలను నిమజ్జనం చేశారు. ఈ సందర్భంగా గ్రామాల్లో, పట్టణాల్లో సందడి వాతావరణం నెలకొంది.

లడ్డూ వేలం...

భావనారాయణనగర్‌లో గణేశుని వద్ద పెట్టిన లడ్డు పాలెంపల్లె సుబ్బరాయుడు రూ. 52వేలకు పాడారు. గొడుగునూరులో ఎంపీపీ ప్రతాప్‌రెడ్డి రూ. 45వేలు, రెడ్డెయ్యమఠం వీధిలో కటారు నాగయ్య రూ. 21వేలు, అమ్మవారిశాల వీధిలో పవన్ రూ. 18వేలకు బొజ్జగణపయ్య లడ్డులను వేలంపాటలో దక్కించుకున్నారు.

గోపవరం మండలంలో...

చవితి పర్వదినం సందర్భంగా మండలంలోని గ్రామాల్లో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహాలు మూడు రోజులు పూజలు అందుకుని ఆదివారం సాయంత్రం నిమజ్జనానికి తరలివెళ్లాయి. మండలంలో 62 విగ్రహాలు ఏర్పాటు చేయ గా, 54 విగ్రహాలు నిమజ్జనం చేశారు. పెద్దగోపవరంలో విఘ్నేశ్వరుని వద్ద ఉంచిన లడ్డు వేలంలో రూ. 20,500లకు తోట రామసుబ్బయ్య దక్కించుకున్నారు.

పోరుమామిళ్ల మండలంలో...

వినాయక చవితి పండుగ సందర్భంగా గ్రామాల్లో, పోరుమామిళ్ల వీధుల్లో ఏర్పాటు చేసిన ఘననాథుని విగ్రహాలను ఆదివారం సాయంత్రం రాజాసాహెబ్‌పేటలోని చెరువులో నిమజ్జనం చేశారు. పోరుమామిళ్లలోని తంబాబావి వీధిలో గణేష్ నిమజ్జనం సందర్భంగా ఎమ్మెల్యే జయరాములు ప్రత్యేక పూజలు నిర్వహించారు. నిమజ్జనం సందర్భంగా బ్రాహ్మణవీధిలో మహిళలు భక్తిశ్రద్ధలతో నృత్యం చేశారు. సాయంత్రం వినాయకనగర్, పట్టణంలోని అన్ని విగ్రహా లు ఊరేగింపుగా చెరువు వద్ద కు తీసుకుని వచ్చి నిమజ్జనం నిర్వహించారు. కార్యక్రమంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సీఐ పద్మనాభన్, ఎస్ఐ పెద్ద ఓబన్న, తహసీల్దార్ శేషారాంసింగ్, చర్యలు చేపట్టారు. కార్యక్రమంలో తులసి సుధాకర్, తులసి వెంకటసుబ్బయ్య, జనార్ధన్‌శెట్టి, శ్రీనివాసులు పాల్గొన్నారు.

పోరుమామిళ్లలో...

వినాయకనగర్‌లో ఏర్పాటు చేసిన గణపయ్య విగ్రహం దగ్గర ఉన్న లడ్డును తిరుమలయ్య రూ. 41వేలకు వేలంపాటలో దక్కించుకున్నారు. వెంకటేశ్వరస్వామి ఆలయంలో వినాయక విగ్ర హం దగ్గర లడ్డును బ్రహ్మయ్య రూ.16వేలకు పాడి దక్కించుకున్నారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు ఆయనను సన్మానించారు. బద్వేలు మాజీ ఎమ్మెల్యే డాక్టర్ వి. శివరామక్రిష్ణను వెంకటే శ్వ ర ఆ ల య ం క మిటీ సభ్యులు ఘనంగా సన్మానించారు, మెమెంటో అందజేశారు. చవితి పండుగ సందర్భంగా వర్షాలు కురవాలని, చెరువులు, కుంటలు నిండాలని, రైతుల పొలాలు సశ్యశ్యామలం కావాలని కోరుతూ వెంగమాంబ హైస్కూలు కరెస్పాండెంట్ పుల్లప్పనాయుడు వినాయకనగర్‌లో ఏర్పాటు చేసిన విగ్రహాల దగ్గర 101 టెంకాయలను కొట్టారు.

కలసపాడు మండలంలో...

మండలంలో గణేష్ నిమజ్జనం ఘనంగా నిర్వహించారు. గ్రామాల్లో వినాయక చవితి సందర్భంగా విఘ్ననాయకుని ప్రతిమలను ఏర్పాటు చేశారు. 3వ రోజు మేలతాళాలతో ఊరేగింపు నిర్వహించారు. యువత రంగులు చల్లుకుంటూ ఊరేగింపులో పాల్గొన్నారు. అనంతరం నిమజ్జనం నిర్వహించారు. ఎక్కడా ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగలేదని పోలీసులు తెలిపారు.

బి.కోడూరు మండలంలో...

మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో ఆదివారం వినాయక చవితి నిమజ్జనం మేళతాలాలు, బాణాసంచాల మధ్య ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా గోవిందాయప ల్లె లో వి నా య ం కుని లడ్డుపాట రూ. 21,500 వెంగల సిద్దారెడ్డి, రెడ్డివారిపల్లెలో రూ. 21వేలకు గోపారపు గురివిరెడ్డి, సిరిగిరిపల్లెలో రూ. 34వేలకు గోవిందాయపల్లె గురవయ్య, అమ్మవారిపేటలో రూ. 50వేలకు తదితర గ్రామాల్లో వినాయకుని లడ్డుపాట ఘనంగా నిర్వహించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎస్ఐ ఘనమద్దిలేటి కట్టుదిట్ట భద్రత ఏర్పాటు చేశారు.

కాశినాయన మండలంలో...

మండలంలో పిట్టికుంట, వరికుంట్ల, అమగంపల్లె, నాయునిపల్లె తదితర గ్రామాల్లో గణేష్ నిమజ్జనం అట్టహాసంగా నిర్వహించారు. 3వ రోజు ఆదివారం ఉదయం నుంచే భక్తులు గణేష్ మండపాల వద్ద స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్వామివారిని ఊరేగింపుగా తీసుకువెళ్లి నీటి కొలనుల్లో నిమజ్జనం చేశారు. పలు గ్రామాల్లో వినాయకుని లడ్డుకు వేలంపాటల్లో భక్తులు పోటీపడి పాల్గొన్నారు. పిట్టికుంటలో వినాయకుని లడ్డు బాలవెంకటరెడ్డి రూ. 12వేలు పాడి దక్కించుకున్నారు. వరికుంట్లలో కొండా నరసింహారెడ్డి రూ. 8వే లు పాటపాడి స్వామివారి ప్రసాదం కైవసం చేసుకున్నారు.



గోవిందాయపల్లెలో...



గోపవరంలో...



పోరుమామిళ్లలో...



శివరామక్రిష్ణారావును సన్మానిస్తున్న కమిటీ

అట్లూరు మండలం...

మండల పరిధిలోని వినాయకునికి మూడు రోజులు పూజలు నిర్వహించి ఘనంగా నిమజ్జన వేడుకలు నిర్వహించారు. భక్తులు భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించి మేళతాళాలతో, భజనలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి బాణాసంచా పేల్చుతూ నిమజ్జనం చేశారు.

ఆకట్టుకుంటున్న భారీ సెట్టింగులు



కొర్రపాడు రోడ్డులో టెంపుల్ సెట్టింగ్

ప్రొద్దుటూరు టౌన్: పిల్లల నుంచి పెద్దల వరకు ఉత్సాహం ఇచ్చే పండుగ వినాయక చవితి. వినాయక ఉత్సవ కమిటీల ఆధ్వర్యంలో వాడవాడలా గణనాథులను కొలువు తీర్చారు. వినాయక చవితి ఉత్సవాలకు కొన్ని చోట్ల లక్షల రూపాయలు వెచ్చించి భారీ సెట్టింగులు ఏర్పాటు చేశారు. కొర్రపాడు రోడ్డులో ఏర్పాటు చేసిన టెంపుల్ సెట్టింగ్ భక్తులను ఆకర్షిస్తోంది. లోపలివైపు అబ్రిల్లా సెట్టింగ్, సెట్టింగ్‌లో దేవతామూర్తులు భక్తుల మదిని దోచుకుంటున్నాయి. వైఎంఆర్ కాలనీ సరస్వతి విద్యామందిరం వద్ద భారీ దేవాలయం సెట్టింగులు ఆకర్షణీయంగా ఉన్నాయి. దీంతో భక్తులు సెట్టింగుల వద్ద నిలబడి సెల్ఫీలు తీసుకుంటున్నారు.



సెట్టింగులో కొలువుతీరిన దేవతామూర్తులు

బడుగు, బలహీన వర్గాల పక్షాన పూలే, అంబేద్కర్



సెమినార్‌లో మాట్లాడుతున్న ప్రొఫెసర్ అంజయ్య

ప్రొద్దుటూరు క్రైం : జ్యోతిరావు పూలే, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ బడుగు, బలహీన వర్గాల పక్షాన పోరాడారని అచార్య నాగార్జున యూనివర్శిటీ ప్రొఫెసర్ అంజయ్య అన్నారు. ఆదివారం స్థానిక తల్లంసాయి రెసిడెన్సీలో ప్రొగ్రెసివ్ ఫోరమ్ ఆధ్వర్యంలో పూలే, అంబేద్కర్ అలోచనా విధానాలపై సెమినార్ జరిగింది. ఈ సెమినార్‌కు ఆ ఫోరం గౌరవాధ్యక్షుడు బి.రామయ్య అధ్యక్షత వహించగా, వక్తలుగా ప్రొఫెసర్ అంజయ్య, సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి జేవీవీ సత్యనారాయణమూర్తి, సీపీఐ జిల్లా కార్యదర్శి ఈశ్వరయ్య హాజరై మాట్లాడారు. బ్రాహ్మణ భావజాలానికి వ్యతిరేకంగా పూలే పోరాటం చేశారని గుర్తు చేశారు. ఆ భావజాలానికి శూద్రులు, ఆదిశూద్రులు ఏ విధంగా పీడనకు గురయ్యారో పూలే చెప్పారన్నారు. అందుకే పూలేను తన గురువుగా అంబేద్కర్ ప్రకటించారని చెప్పారు. బ్రాహ్మణ మత భావజాలాన్ని విమర్శనాత్మకంగా అంబేద్కర్ చూపినంతగా ఎవ్వరు చూపలేదన్నారు. దళితులను విముక్తులను చేయడానికి వలసపాలన అంతమయ్యేలోపే సాధించాలని భావించారని, అంతేగాక గాంధీజీని ఒక సూటి ప్రశ్న వేశారని, అప్రశ్న ఏమిటంటే నాకు దేశం ఎక్కడుందనేది మనుషులుగా మమ్ముల్ని గుర్తించని దేశం నా దేశం ఏలా అవుతుందని అడిగాడన్నారు. కుల నిర్మూలన జరగాలంటే కులం ఏ సంస్కృతిలో పుట్టింది, ఆ సంస్కృతికి మూలమైన భౌతిక పరిస్థితులు నిర్మూలనకు కులనిర్మూలన జోడించి కార్యాచరణకు పోవాలని పిలుపు ఇచ్చారు. సెమినార్‌కు విరసం రాష్ట్ర కార్యదర్శి వరలక్ష్మి, మానవ హక్కుల వేదిక జిల్లా కన్వీనర్ జయశ్రీ, బీసీ ప్రజాచైతన్య వేదిక నాయకులు రామాంజనేయులు, న్యాయవాది దాదాహయాత్, రైతు సంఘం నాయకులు చంద్ర, దళితహక్కుల పోరాట సమితి నాయకులు వెంకటశివ, హ్యూమన్ రైటర్స్ శివారెడ్డి, ఎఐటీయుసీ నాయకులు మంజుల, కుమార్, చైతన్య, రూబెన్, చైతన్య మహిళా సంఘం నాయకురాలు పద్మ, సర్తాజ్, ఎఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి గంగా సురేష్, ప్రజానాట్యమండలి నాయకుడు పల్లవోలు రమణ తదితరులు పాల్గొన్నారు.

శంఖారావానికి తరలి వెళ్లిన ముస్లింలు

ప్రొద్దుటూరు అర్బన్: కడపలో ఆదివారం జరిగే ముస్లిం సమైఖ్యతా శంఖారావానికి ప్రొద్దుటూరు నుంచి మాజీ మున్సిపల్ ఇన్‌ఛార్జి చైర్మన్ అంజుమన్ అధ్యక్షుడు వి.ఎస్.వి ముక్తియార్ ఆధ్వర్యంలో ముస్లింలు భారీగా తరలి వెళ్లారు. ఈ సందర్భంగా ముక్తియార్ మాట్లాడుతూ ముస్లిం సమాజాన్ని చైతన్యం చేసి వారి హక్కులు సాధించుకోవడానికి శంఖారావంలో చర్చించనున్నట్లు తెలిపారు. ముస్లిం సమైఖ్యతా సాధనకు ఈ సభ నాందికావాలని అకాంక్షించారు. మాజీ వక్ఫ్‌బోర్డు చైర్మన్ ముర్తుజాహుస్సేన్ అంజుమన్ కార్యదర్శి అబ్దుల్‌ఖాదర్, షేర్ ఆలీ, దాదాపీర్ పాల్గొన్నారు.

'ఎస్సీ వర్గీకరణపై బీజేపీ నమ్మకద్రోహం'



మాట్లాడుతున్న ఎమ్మార్పీఎస్ నేత దండు వీరయ్యమాదిగ

ప్రొద్దుటూరు కల్చరల్: ఎస్సీ వర్గీకరణ బీజేపీ ప్రభుత్వం మభ్య పెడుతూ మాదిగలకు నమ్మకద్రోహం చేస్తోందని ఎంఆర్‌పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు దండు వీరయ్యమాదిగ ఆదివారం తెలిపారు. బీజేపీ పార్టీ 2014 ఎన్నికల మేనిఫేస్టోలో ఉంచిన డిమాండ్‌ను అధికారంలోకి వచ్చిన ఆ పార్టీ ఎస్సీ వర్గకరణ ప్రస్తావన లేదని కేంద్ర మంత్రులు ప్రకటించడం మాదిగలను మోసం చేయడమేనని దండువీరయ్యమాదిగ చెప్పారు. కొన్నేళ్లుగా మాజీ కేంద్ర వెంకయ్యానాయుడు, మందక్రిష్ణమాదిగలు వర్గీకరణ బిల్లు పడుతున్నామని చెప్పిన మాటల్లో వాస్తవం లేదని తేటతెల్లమైందన్నారు. వర్గీకరణపై సెప్టెంబరు 4న విజయవాడలో రాష్ట్ర కార్యవర్గ సమావేశాన్ని ఏర్పాటు చేసి కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తామన్నారు. ఆ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు యల్లయ్య, రాష్ట్ర కార్యదర్శి బాలలక్షుమయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి సుధాకర్, జిల్లా ఎంఈఎఫ్ కన్వీనర్ అధ్యక్షుడు గోపాల్, ఆర్టీపీపీ ఎంఈఎఫ్ వర్కింగ్ ప్రెసిడెంట్ శాంతకుమార్, జిల్లా యువజన ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్, ఎర్రగుంట్ల మండల అధ్యక్షుడు ఈశ్వరయ్య పాల్గొన్నారు.

తెలుగు భాషా పరిరక్షణకు కృషి చేయాలి-ఒంటేరు



సమావేశంలో మాట్లాడుతున్న ఒంటేరు శ్రీనివాసులరెడ్డి

ప్రొద్దుటూరు క్రైం : తెలుగు భాషా పరిరక్షణకు కృషి చేయాలని తెలుగు భాషా పరిరక్షణ సంఘ సమన్వయకర్త ఒంటేరు శ్రీనివాసులరెడ్డి భాషాభిమానులకు పిలుపునిచ్చారు. ఆదివారం స్థానిక గీతాంజలి హైస్కూల్‌లో ఆ సంఘం సమావేశం జరిగింది. సమావేశానికి పెద్ద సంఖ్యలో తెలుగు భాషాభిమానులు హాజరై పలు తీర్మానాలను ఏకగ్రీవంగా అమోదించారు. వాటిల్లో వ్యవహార భాషోద్యమ పిత గిడుగు రామ్మూర్తినాయుడు జన్మదినం అయిన ఆగస్టు 29న ప్రభుత్వం అన్ని కార్యాలయాల్లో, విద్యాలయాల్లో అధికారంగా తెలుగుభాషా దినోత్సవ వేడుకలను నిర్వహించాలని, ప్రాచీన భాషా హోదా కల్గిన తెలుగు భాషా పీఠాన్ని మైసూరు నుంచి వెంటనే తెలుగు రాష్ట్రాలని తరలించాలి. నవ్యాంధ్రప్రదేశ్ తెలుగు ఆకాడమి ప్రారంభించాలి. తెలుగు విశ్వవిద్యాలయం ఏర్పాటు చేసి సంగీత, సాహిత్య, నాటక ఆకాడమిలను ఏర్పాటు చేయాలి. పాలనా వ్యవహారాలన్నీ తెలుగులోనే జరిగేటట్లుగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి. అధికార భాషా సంఘం అధ్యక్షున్ని వెంటనే నియమించి, సంఘ కార్యకలాపాలను పునరుద్ధరించాలి. ప్రపంచ తెలుగు మహాసభలు రెండేళ్లకు ఒకసారి తప్పనిసరిగా నిర్వహించాలి. వ్యాపార ప్రకటన సూచీలు అన్ని తెలుగులోనే ఉండేలా చర్యలు తీసుకోవాలి. అన్ని పాఠశాలల్లో తెలుగు మాధ్యమ తరగతులు తప్పనిసరిగా కొనసాగేటట్లు చర్యలు తీసుకోవాలి. ప్రతి నియోజకవర్గంలో తెలుగు భాషా పరిరక్షణ సంఘం ఏర్పాటు చేయాలని తీర్మానించుకున్నారు. ఈ తీర్మానాలకు అనుగుణంగా తెలుగు భాషాభిమానులు కృషి చేయాలని ఒంటేరు శ్రీనివాసులరెడ్డి తన ఉపన్యాసంలో మరో మారు విజ్ఞప్తి చేశారు. ప్రముఖ కవులు జింకా సుబ్రమణ్యం, బద్రిపల్లె శ్రీనివాసులు, పల్లా రామారావు, భాషోపాధ్యా య సంఘం రాష్ట్ర అధ్యక్షులు అంకాల్ కొండయ్య, సాయి కుమార్, దేవేంద్రు డు, భాస్కర్‌రావు, రంగారావు, రామసుబ్బారెడ్డి, వెంకటసుబ్బయ్య, బాబా పాల్గొన్నారు.

స్పిర్చువల్ టూబ్లేట్ పై వర్క్‌షాపు

కడప, అర్బన్ : కడప శివారుల్లోని శ్రీ ఆంజనేయ పిరమిడ్ ధ్యాన కేంద్రాలు కడప స్పిర్చువల్ సొసైటీ ఆధ్వర్యంలో తిరుపతి పిరమిడ్ స్పిర్చువల్‌సొసైటీ సీనియర్ ప్రసన్నచే స్పిర్చువల్ టూబ్లెట్ అనే అంశం పై ఒక్క రోజు ఆత్మజ్ఞాన శిక్షణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ధ్యానం, మొక్కల ఆవశ్యకత , నిత్య జీవనంలో తీసుకోవాల్సిన మార్పులు, ఆధ్యాత్మికత గురించి ఆమె పూర్తిగా వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ శేషారెడ్డి, డాక్టర్ ఊర్మిళాదేవి తదితరులు పాల్గొన్నారు.

వినాయక చవితి సందర్భంగా ... పలుచోట్ల అన్నదానం





నల్లరాతి మిద్దె వద్ద అన్నదానంలో మేయర్ సురేష్‌బాబు, మట్టిపెద్దపులి వద్ద అఫ్జల్‌ఖాన్, జర్నలిస్ట్ కాలనీలో రాజారెడ్డి

కడప, ఎర్రముక్కపల్లె : అన్నదానం మహాపుణ్యకార్యమని మేయర్ సురేష్‌బాబు పేర్కొన్నారు. నల్లరాతి మిద్దె వద్ద ఏర్పాటు చేసిన వినాయక ఉత్సవాల్లో ఆదివారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ప్రారంభించి ఆయన మాట్లాడుతూ 11ఏళ్ల నుంచి వినాయక ఉత్సవాలు ఇక్కడ నిర్వహించడం జరుగుతోందన్నారు. ఆడిటర్ కుమార్, వైసీపీ నేతలు బాబు, శ్రీనివాసరెడ్డి, గిరి, నరసింహ, లక్ష్మీనరాయణరెడ్డి పాల్గొన్నారు.

మట్టిపెద్దపులి వీధిలో...

మట్టిపెద్దపులివీధిలో ఏర్పాటు చేసిన వినాయక ఉత్సవంలో ఆదివారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని వైసీపీ జిల్లా అధికార ప్రతినిధి టీకే అఫ్జల్‌ఖాన్ ప్రారంభించి మాట్లాడారు.ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు సురేంద్ర, నరేంద్ర, రామచంద్ర, సురేష్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

జర్నలిస్టు కాలనీలో...

కడప, ఐటీఐసర్కిల్ : రామాంజనేయపురంలోని జర్నలిస్టుకాలనీలో జాప్ రాష్ట్ర నాయకుడు, పాత్రికేయుల రాష్ట్ర వేతన కమిటీ సభ్యుడు సి.రాజారెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయకుడుమూడురోజులుగా భక్తుల నుంచి పూజలు అందుకున్నారు. ఆదివారం మధ్యాహ్నం అన్నదానం నిర్వహించారు. అనంతరం వైభవంగా నిమజ్జన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆంజనేయులు, కొండయ్య, వెంకటేష్, ఈశ్వరయ్య, పీవీకొండయ్య, నరసయ్యయాదవ్, గంగాధర్, నరసింహ పాల్గొన్నారు.

మహిళలకు చీరల పంపిణీ...

కడప, అర్బన్ : స్థానిక విజయదుర్గా కాలనీలో ఆదివారం వినాయక చవితి ఉత్సవాల సందర్భంగా విజయదుర్గాదేవి మహిళా మండలి ఆధ్వర్యంలో మహిళలకు చీరలు పంపిణీ చేశారు.
ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఓబుల సుబ్బారెడ్డి, ఏసీ కొండారెడ్డి, జిల్లా కబడ్డీ అసోసియేషన్ ఉపాధ్యక్షులు గోవిందు , నాగరాజు పాల్గొని మండలి సభ్యులను అభినందించారు.

శ్రీవిజయదుర్గా ఆఫీసర్స్ కాలనీలో...

కడప, మారుతీనగర్ : వినాయకుడి చవితి ఉత్సవాలలో భాగంగా ఆదివారం గణేష్‌నిమజ్జనం సందర్భంగా బిల్టప్ సమీపంలోని శ్రీవిజయదుర్గా ఆఫీసర్స్ కాలనీలో స్వర్గీయ సీఆర్‌ఐ సుబ్బారెడ్డి ఇంటి బయట ఏర్పాటు చేసిన ఏకదంతుని విగ్రహం వద్ద నిర్వాహకులు అన్నదానం, సంహపంక్తి భోజనం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కాలనీవాసులతో పాటు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని సహపంక్తి భోజనం చేశారు.



హిందీ పండిత ఉచిత శిక్షణ

కడప, అర్బన్ : ట్రైనీ టీచర్స్ హిందీ పండిట్ శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని టీడీపీ మైనార్టీసెల్ రాష్ట్ర నాయకుడు అమీర్‌బాబు పిలుపునిచ్చారు. నబీకోట కుమ్మరివీధిలో జీఆర్‌కిడ్స్ స్కూలులో ఆదివారం ఉచిత భాషా శిక్షణ వాల్‌పోస్టర్లు విడుదల చేసి మాట్లాడారు. ఈ నెల 29న మంగళవారం సాయంత్రం 5 నుంచి ఉచిత హిందీభాష శిక్షణ ప్రారంభమవుతుందన్నారు. స్కూలు హెడ్మాస్టర్ రేవతి మాట్లాడుతూ వివరాలకు 9553892223కు ఫోన్ చేసి తెలుసుకోవచ్చన్నారు.

ఘనంగా ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి జన్మదిన వేడుకలు



కేక్ పంచుకుంటున్న వైసీపీ నేతలు

కడప, ఎర్రముక్కపల్లె : కడప లోక్ సభ సభ్యుడు వైఎస్ అవినాష్‌రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. కడప వైఎస్ ఆర్ సీపీ జిల్లా కార్యాలయంలో ఆదివారం నగర అధ్యక్షుడు బండి నిత్యానందరెడ్డి అధ్యక్షతన జన్మదిన వేడుకలు చేశారు. మేయర్ సురేష్‌బాబు, ఎమ్మెల్యే అంజద్‌బాష కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్‌ఆర్‌సీపీ నాయకులు టి.శివశంకర్, కార్పొరేటర్ పాకా సురేష్, షఫి, మహిళ నాయకులు బోలా పద్మావతి, టీపీ వెంకట సుబ్బమ్మ, పత్తి రాజేశ్వరితోపాటు పలువురు పాల్గొన్నారు.

వాల్మీకులను ఎస్టీలుగా పునరుద్ధరించాలి



హాజరైన నాయకులు

కడప, ఎర్రముక్కపల్లె : వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చాలని వాల్మీకి ఎంప్లాయిస్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ (వీఈపీఏ) జిల్లా అధ్యక్ష కార్యదర్శులు బీవీ రమణ, వారాల శ్రీనివాస్ డిమాండ్ చేశారు. కడప ఎన్జీవోహోంలో ఆదివారం జరిగిన వాల్మీకుల కార్యవర్గ సమావేశంలో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వాల్మీకులుగా ఎంతో కాలంగా బీసీఏలుగా చలామణి అవుతూ నిరాదరణకుగురవుతున్నారన్నారు. తక్షణం వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చాల్సిన అవసరం వుందన్నారు.

నూతన కార్యవర్గం... వీఈపీఏ నూతన జిల్లా అధ్యక్షుడిగా బీవీ రమణ, ప్రధాన కార్యదర్శిగా వారాల శ్రీనివాసులు ఏకగ్రీవంగా ఎంపికయ్యారు. కోశాధికారి ఎం.వీరభద్రయ్య, గౌరవ అధ్యక్షుడుగా ఈశ్వరయ్య, అసోసియేట్ అధ్యక్షులు రామచంద్రయ్య, పి.నరసింహులు, జిల్లా ఉపాధ్యక్షులుగా ఎం.శంకరయ్య, సత్యనారాయణ, సంయుక్త కార్యదర్శిగా పేటా నాగరాజు, వీరయ్య, ప్రసాద్, సునీల్, తులసీధర్ ఎంపికయ్యారు.

పోరాటాల ద్వారానే సమస్యల పరిష్కారం

కడప, అర్బన్ : భవన నిర్మాణ కార్మికుల సమస్యల పరిష్కారం కావాలంటే ఉద్యమాలే శరణ్యమని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి నాగసుబ్బారెడ్డి కార్మికులకు పిలుపునిచ్చారు. ఈశ్వరరెడ్డి హాలులో ఆదివారం జరిగిన భవన నిర్మాణ కార్మికసంఘం జిల్లా సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం భవన నిర్మాణకార్మికుల సంక్షేమ నిధి నుంచి కోట్లాది రూపాయలు దారి మళ్లించి కార్మికులకు ద్రోహం చేస్తోందని విమర్శించారు. కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మికసంఘం అధ్యక్ష,కార్యదర్శులు వెంకటయ్య, లింగన్న మాట్లాడుతూ కార్మికశాఖ నిర్లక్ష్యానికి రాష్ట్ర ప్రభుత్వ ఉదాసీనత విధానానికి నిరసనగా భవిష్యత్‌లో ఉద్యమాలు చేపడతామన్నారు. భవన నిర్మాణ కార్మిక సంఘం సభ్యులు వెంకటసుబ్బయ్య, ఓబులేసు, రామాంజనేయులు, యేసోబు పాల్గొన్నారు.




మాట్లాడుతున్న ఏఐటీయూసీ నేతలు

రేపటి నుంచి
ఆరోగ్యమాత నవదినప్రార్థనలు

కడప,మారుతీనగర్ : రైల్వేస్టేషన్ సమీపంలోని ఆరోగ్యమాత జన్మదిన వేడుకల్లో భాగంగా 29వ తేదీ మంగళవారం నుంచి ఆరోగ్యమాత పుణ్యక్షేత్రంలో నవదిన ప్రార్థనలు ప్రారంభిస్తున్నట్లు పుణ్యక్షేత్రం డైరెక్టర్ కన్నాజయన్న పేర్కొన్నారు. వచ్చే నెల 7, 8 తేదీలలో కన్నుల పండువగా ఆరోగ్యమాత ఉత్సవాలు నిర్వహిస్తున్నామన్నారు. ఆయన ఆరోగ్యమాత పుణ్యక్షేత్రంలో విలేఖరులతో మాట్లాడారు. గోడపత్రాలను ఆవిష్కరించారు. రేపు సాయంత్రం 5 గంటలకు విజయవాడ పీఠాధిపతి టి.జోసెఫ్ రాజారావు చేతుల మీదుగా కార్యక్రమాలు ప్రారంభంకానున్నాయని సెప్టెంబర్ 6వరకు ప్రతిరోజు సాయంత్రం 5.30 గంటలకు కార్యక్రమాలు ప్రారంభమవుతాయన్నారు. కార్యక్రమంలో మేత్రాసన వికార్ జనరల్ మోన్సిగ్నోర్, ఈరి లూర్దు మరియన్న, సహాయక గురువులు ఫాదర్ రాజన్న, ప్రభుకుమార్, ఆరోగ్యమాత సభ మదర్ కేథలిన్, ప్రసాద్ పాల్గొన్నారు.

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు
ఉక్కు పరిశ్రమను స్థాపించాలి

కడప, రవీంద్రనగర్ : జిల్లాలో ఉక్కు పరిశ్రమ స్థాపించాలని వెంటనే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు చేపట్టాలని కౌన్సిలర్ బోలాపద్మావతి డిమాండ్‌చేశారు. ఆర్‌సీపీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉక్కు దీక్షలకు మద్ధతుగా ఆమె ఆదివారం దీక్షాశిబిరం సందర్శించారు. అనంతరం మాట్లాడుతూ ఉక్కు పరిశ్రమకై హామీ ఇచ్చినా ఇంతవరకు ప్రభుత్వాలు స్పందించలేదని ఆరోపించారు. రాయలసీమ అత్యంత వెనుకబడిన ప్రాంతమని అందులో కడప జిల్లా మరింత వెనుకబడిందన్నారు. ఇక్కడ ఉక్కు పరిశ్రమ ఏర్పాటు అవసరం వుందన్నారు. ఇప్పటికైనా ఉక్కు పరిశ్రమ స్థాపించి యువత ఉపాధికి కృషి చేయాలన్నారు.



మద్దతు తెలుపుతున్న బోలాపద్మావతి

మదర్‌థెరిస్సాను ఆదర్శంగా తీసుకోవాలి

కడప, ఎర్రముక్కపల్లె : మదర్‌థెరిస్సాను ఆదర్శంగా తీసుకోవాలని మదర్‌థెరిస్సా సేవా సంస్థ అధ్యక్షుడు కొమ్మలపాటి సుబ్బరాయుడు పేర్కొన్నారు. ఎస్‌పీ చర్చి సమీపంలో ఉన్న మదర్‌థెరిస్సా జయంతి పురస్కరించుకొని ఆమె విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మదర్ చేసిన సేవలను కొనియాడారు. ప్రతి ఒక్కరూ ఆమెను ఆదర్శంగా తీసుకొని సేవ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కోశాధికారి ఇంద్రావతి, డైరెక్టర్ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

పాలకులు మారినా ప్రగతి శూన్యం

● ఆ గ్రామాల్లో అభివృద్ధి ఎక్కడ వేసిన గొంగళి అక్కడే...



సిమెంటు రోడ్డుకు నోచుకోని బండలవీధి

సంబేపల్లె: పాలకులు మారినా, పార్టీలు మారినా గ్రామాల్లో అభివృద్ధి మాత్రం శూన్యమనే చెప్పవచ్చు. ఆ గ్రామాల్లో అభివృద్ధి ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న సామెతగా ఉంది. నేటికీ కనీస మౌలిక వసతులకు దూరంగా నాగరికతకు బారెడు దూరంలో జీవిస్తున్నారు ఆ గ్రామ ప్రజలు. ఇందుకు నిదర్శనం.. మండలంలోని ఎస్. సోమవరం గ్రామం దిగువనల్లగుట్టపల్లె. జాతీయ రహదారికి నాలుగు కిలోమీటర్ల దూరంలో ఉంది. అక్కడ సుమారు 45 కుటుంబాలు కలవు. ఆ ఊరిలో కనీసం సిమెంటు రోడ్లు కూడా లేవు. వీధి దీపాలు లేవు. డ్రైనేజీ అసలే లేదు. నేటికీ పురాతన కాలంలో పరిచిన బండరాళ్ల వీధులు దర్శనమిస్తున్నాయి. ఊరి ప్రజల దాహార్తిని తీర్చేందుకు వేసిన నీటి పథకం నీరు రాక ఇళ్ల ముందర గుంతలు కొట్టారు. గుంతలు కొట్టినా ప్రస్తుతం బోరుబావిలో నీరు రాక ఇబ్బందులు పడుతున్నారు. ప్రజాప్రతినిధులు, అధికారులు గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతులే లక్ష్యమని చెబుతున్నా ఆ అభివృద్ధి మాత్రం గ్రామాల్లో కనిపించలేదని చెప్పవచ్చు. సిమెంటు రోడ్డుకు నోచుకోని బండరాళ్ల వీధులున్నాయి. ఈ వీధుల్లో వృద్ధులు, పిల్లలు నడవాలంటే ఇబ్బంది పడుతున్నారు. రాత్రివేళల్లో వీధుల్లో తిరగాలంటే భయమేస్తోంది. విషపురుగులు తిరిగే ప్రమాదం ఉందంటున్నారు. వీధి దీపాలు అసలే లేవు. నేటికీ దిష్టిబొమ్మల్లా విద్యుత్ స్తంభాలు దర్శనమిస్తున్నా యి. గ్రామాల్లో ప్రజల కష్టాలను చూడాల్సిన బాధ్యత మండల అధికారులపై ఉంది. అధికారులు, ప్రజాప్రతినిధులు గ్రామీణ ప్రాంతాలను పట్టించుకోకపోవడం దారుణమంటున్నారు. ఊరికి వెళ్లే దారి వర్షాలకు నారవలు కోసి వాహనాలు వెళ్లేందుకు కూడా ఇబ్బందిగా ఉందంటున్నారు. ఇప్పటికైనా అధికారులు కనీసం మౌలిక వసతులు కల్పించాలని కోరుతున్నారు.

తాగునీరు కల్పించి పుణ్యం కట్టుకోండి...



తాగునీరు లేక చాలా రోజులుగా ఇబ్బందులు పడుతున్నాం. గుక్కెడు మంచినీళ్ల కల్పించి పుణ్యం కట్టుకోండి సారూ అంటోంది.

- నారాయణమ్మ, దిగువ నల్లగుట్టపల్లె



గుంతలు కొట్టినా బిందెడు నీళ్లు రాని దృశ్యం.. వీధి దీపాలు లేని విద్యుత్ స్తంభాలు

ఎమ్మెల్యేకి సమస్యల వినతి



సమస్యలపై ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డికి వివరిస్తున్న ప్రజలు

చిన్నమండెం: తమ గ్రామంలో నెలకొన్న సమస్యలను కాయలవాండ్లపల్లె ప్రజలు ఆదివారం గ్రామానికి వచ్చిన ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి, జడ్పీ మాజీ వైస్ చైర్మన్ దేవనాథరెడ్డిలకు వివరించారు. గ్రామంలో ఏర్పాటు చేసిన తాగునీటిపథకం మోటరుకు విద్యుత్ సరఫరా లేదని, అలాగే గ్రామంలో సిమెంటు రోడ్ల ఏర్పాటు, బస్‌సౌకర్యం ఇతర విషయాలపై చర్చించారు. వెంటనే సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. కార్యక్రమంలో లోకేష్‌కుమార్‌రెడ్డి, వెంకట్రామిరెడ్డి, ఉపసర్పసంచ్ రమణయ్య, ఆనందరెడ్డి, నాగేశ్వర, మురళి తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యలను పరిష్కరిస్తాం - రమేష్‌రెడ్డి

రామాపురం: గ్రామంలో ఏఏ వీధులకు సిమెంటు రోడ్లు, డ్రైనేజీ కాలువలు లేవో వివరాలు తెలియజేస్తే వాటిని అధికారుల దృష్టికి తీసుకెళ్లి వెంటనే పరిష్కరిస్తామని టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్యే రమేష్ రెడ్డి పేర్కొన్నారు. మండలంలోని కసిరెడ్డిగారి పల్లె పంచాయతీ సూర్యనారాయణపురం ప్రజానీకం గ్రామ సమస్యలను ఏకరువు పెట్టారు. ఆదివారం సూర్యనారాయణపురంలో ఏర్పాటు చేసిన గణేష్ నిమజ్జన ఉత్సవాలకు ఆయన హాజరై పూజలు చేశారు. ఈ సందర్భంగా ప్రజలు తమ గ్రామంలో డ్రైనేజీ, సీసీరోడ్లు లేక చాలా ఇబ్బందులు పడుతున్నామని ఆయన దృష్టికి తెచ్చారు. గ్రామంలో సమస్యలను, అర్హులైన వారి వివరాలను తెలపాలని రమేష్‌రెడ్డి పేర్కొన్నారు. వారికి పక్కా గృహాలు, పింఛన్లు, రేషన్‌కార్డులు మంజూరు చేస్తామన్నారు. వినాయక పండుగను భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని, నిమజ్జన సమయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఉత్సవ కమిటీ సభ్యులకు సూచించారు. ఆయన వెంట సర్పంచ్ సీతారాంనాయక్, టీడీపీ నాయకులు కడవకూటి సుబ్బరాయుడు, రాజానాయక్, బాలయ్య, గంగయ్య, క్రిష్ణానాయక్, యర్రయ్య, వెంకటస్వామి, మామిళ్లపల్లె శివయ్య, వెంకటేశ్వర్లు తదితరులు ఉన్నారు.



సమస్యలపై ప్రజలను అడిగి తెలుసుకుంటున్న రమేష్‌రెడ్డి

కానాల ఇరగమ్మ ట్రస్టు సేవలు మరువలేనివి

గాలివీడు: కానాల ఇరగమ్మ మెమోరియల్ ట్రస్టు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సేవలు మరువలేనివని ఎంపీపీ బండి చిన్నరెడ్డి కొనియాడారు. ఆదివారం మండలంలోని పందికుంట పంచాయతీ దేవరపల్లెలో కానాల ఇరగమ్మ వర్ధంతి కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిధిగా హాజరయ్యారు. కార్యక్రమంలో కానాల ఇరగమ్మ మెమోరియల్ ట్రస్టు అధ్యక్షుడు రిటైర్డ్ లెక్చరర్ బయారెడ్డి, మనోహర్ రెడ్డి, యోగీశ్వర్‌రెడ్డి, సౌభాగ్యమ్మ, సుశీలమ్మ, సాయిబాబా తదితరులు పాల్గొన్నారు.

'నీరు-చెట్టు'తో జలవనరుల కళకళ

● పొంగుతున్న చెక్‌డ్యాములు

నడింపల్లె పెద్దవంక వద్ద పొంగుతున్న చెక్‌డ్యాం



లక్కిరెడ్డిపల్లె: ఎన్ని ప్రభుత్వాలు వచ్చినా రైతుల కోసం ప్రత్యేక పథకాలు ప్రవేశ పెట్టినా ఏ ఒక్క పథకం కూడా సరైన మార్గం కనపడడం లేదు. ప్రస్తుత ప్రభుత్వాల జల వనరులు పెంచితే భూగర్భజలాలు పెరిగి రైతులకు న్యాయం జరుగుతుందనే ఉద్దేశంతో ప్రభుత్వం నీరు-చెట్టు కార్యక్రమం ప్రవేశపెట్టింది. దీంతో భూమిపై పడిన వర్షపునీరు వృథా కాకుండా నీటి నిల్వ కుంటలు, చెక్‌డ్యాంలు నిర్మించారు. దీంతో బోరుబావుల్లో నీరు ఉండడం వలన రైతులు అడపాదడపా పంటలు సాగు చేసుకుంటున్నారు. నీరు-చెట్టు కార్యక్రమం ప్రభుత్వ లక్ష్యంగా పెట్టుకున్న ఈ కార్యక్రమం రైతుల్లో ఆనందాన్ని నింపింది. మండలంలో ఈ మధ్యన కురిసిన వర్షాలకు పాలెంగొల్లపల్లె, చిన్నపోతలపల్లె, మావిరెడ్డిగారిపల్లె, నడింపల్లె గ్రామాల్లో రామరాజు వంక, నడింపల్లె పెద్దవంక, మావిరెడ్డిగారిపల్లె, హరిజనవాడ వద్ద వంకల్లో ఏర్పాటు చేసిన చెక్‌డ్యాంల్లో జలకళ, శేషాచల అడవుల్లో కురిసిన నీరంతా వృథాగా వెళ్లి గంగనేరు నుంచి ఏటిలో కలిసిపోయాయి. పాలెం ప్రాంతంలో చెక్‌డ్యాంలు ఏర్పాటు చేయడం వల్ల బోర్లలో నీరు పుష్కలంగా ఉన్నాయని రైతులు ఆనందం వ్యక్తం చేశారు. బోర్ల కింద సాగు చేసిన వరిసాగుకు సమాయత్తం అవుతున్నారు. ఇప్పటికే పాలెం, చిన్నపోతులపల్లె, బీ.యర్రగుడి గ్రామాల్లో వరినాట్లు వేస్తున్నారు. ఏది ఏమైనా నీరు-చెట్టు కార్యక్రమం రైతుకు ఎంతో శ్రేయస్కరం.



హలో.. ఆంధ్రజ్యోతి

మీ ప్రాంతంలో ఉన్న సమస్యలు తెలపాలన్నా, ఇతరత్రా సమాచారం ఇవ్వాలన్నా 'ఆంధ్రజ్యోతి'ని ఈ క్రింది నెంబర్లలో సంప్రదించండి.

రాయచోటి	9985411187
రాయచోటి టౌన్	9441794427
రాయచోటిరూరల్	9676860131
సంబేపల్లె	9703163108
గాలివీడు	9441049010
చిన్నమండెం	8886297090
లక్కిరెడ్డిపల్లె	8897095884
రామాపురం	9441079032

సీపీఎస్ రద్దుపై రేపు కలెక్టరేట్ వద్ద ధర్నా

లక్కిరెడ్డిపల్లె: కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానం రద్దుపై ఈనెల 29వ తేదీన కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహిస్తున్నట్లు లక్కిరెడ్డిపల్లె ఎస్టీయూశాఖ ఉపాధ్యాయులు మారుతీ, జగదీష్, రవీంద్రారెడ్డి తెలిపారు. ఆదివారం లక్కిరెడ్డిపల్లెలో పాత పెన్షన్ విధానం అమలుపర్చాలని కరపత్రాలను విడుదల చేశారు. మండల అధ్యక్షుడు రాజారెడ్డి మాట్లాడుతూ లక్ష మంది సంతకాలు సేకరించి రాష్ట్ర ప్రభుత్వానికి వినతిపత్రం సమర్పించాలన్న ధ్యేయంతో ఉపాధ్యాయులందరూ తమ సంతకాలతో నిరసన తెలిపారన్నారు. రాష్ట్ర కార్యదర్శి రవీంద్రనాథరెడ్డి ఆధ్వర్యంలో ధర్నా నిర్వహిస్తున్నామని, ఈ ధర్నాకు అందరూ తరలిరావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఎస్టీయూ ఉపాధ్యాయులు చంద్రశేఖర్, ఇమ్రేజ్, నాగార్జున తదితరులు పాల్గొన్నారు.



సంతకాలతో కరపత్రాలు చూపిస్తున్న ఎస్టీయూ ఉపాధ్యాయులు

సినిమాగ్రేడ్

రాయచోటి	
ప్రసాద్	: అర్జున్‌రెడ్డి
గౌతమ్	: నేనేరాజు నేనేమంత్రి
సాయి	: వివేకం
సోనీరాజ్	: జయజానకినాయక
గాలివీడు	
పావని	: బాహుబలి-2

పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి

Interview ఇంటర్వ్యూ — శంఖవరం రెవెన్యూ పంచాయతీ సెక్రటరీ


జగన్‌మోహన్‌రెడ్డి

కలసపాడు : ఇటీవల పడుతున్న వర్షాలతో పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి సారిస్తామని శంఖరం రెవెన్యూ పంచాయతీ సెక్రటరీ జగన్‌మోహన్‌రెడ్డి తెలిపారు. గ్రామాల్లో ప్రజలందరూ స్వచ్ఛందంగా పేడదిబ్బలను తొలగించాలన్నారు. లేని పక్షంలో నోటీసులు జారీ చేసి కేసులు నమోదు చేస్తామన్నారు.

ప్రశ్న : గ్రామాల్లో పారిశుధ్యంపై ఎలాంటి చర్యలు చేపట్టారు ?

జ : పారిశుధ్యంపై అన్నిరకాల చర్యలు చేపట్టాం. పేడదిబ్బలను తొలగించడం ఇప్పటికే పూర్తిచేశాం. ఇంకా ఉంటే ప్రజలే స్వచ్ఛందంగా తొలగించుకోవాలి.

ప్రశ్న : గ్రామాల్లో మురుగునీరు నిల్వ ఉంటోందా ?

జ : మురుగునీరు ఎక్కడా నిల్వ ఉండటం లేదు. నిల్వఉన్న చోట్ల సర్పంచ్‌ల సహకారంతో మట్టిని తోలిస్తున్నాం.

ప్రశ్న : వ్యాధులు ప్రబలకుండా ఎలాంటి చర్యలు చేపట్టారు ?

జ : ప్రస్తుతం గ్రామాల్లో అంటువ్యాధులు ఎక్కడా లేవు. వర్షాలు ఆగిన వెంటనే ఎక్కడైనా నీరు నిలబడితే బ్లీచింగ్ చల్లిస్తాం.

ప్రశ్న: గ్రామాల్లో ప్రజలకు తాగునీటిని సక్రమంగా అందిస్తున్నారా ?

జ : గ్రామాల్లో తాగునీటిని సక్రమంగా అందిస్తున్నాం. సర్పంచ్‌ల సహకారంతో డైరెక్ట్ పంపింగ్‌స్కీం బోర్లతో పాటు ట్యాంకర్లద్వారా తాగునీటిని అందిస్తున్నాం.


ప్రశ్న: గ్రామాల్లో వీధిలైట్లు వెలుగుతున్నాయా ?

జ : 80శాతం మేర వీధిలైట్లు వెలుగుతున్నాయి. ఇటీవల వర్షాలతో కొన్నిలైట్లుపాడయ్యాయి. వాటి స్థానంలో కొత్తవి వేస్తాం.

ప్రశ్న : పంచాయతీల్లో ఏయే అభివృద్ధి పనులు చేపట్టారు ?

జ : పంచాయతీల్లో సిమెంట్ రోడ్లు లేని కాలనీల్లో సిమెంట్‌రోడ్లు వేయిస్తున్నాం. ఉన్నతాధికారులకు కొన్ని ప్రతిపాదనలు పంపాం, అవి వచ్చిన వెంటనే పనులను ప్రారంభిస్తాం.

బద్వేలు పెద్ద చెరువుకు జలకళ


వర్షపునీటితో జలకళలాడుతున్న బద్వేలు పెద్ద చెరువు

బద్వేలు : బద్వేలు పెద్ద చెరువు నీటితో కళకళలాడుతోంది. గత కొంతకాలంగా నీటి జాడ లేని పెద్ద చెరువు ఎడారిలా దర్శనమిచ్చేది. రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు చెరువులోకి ఒక్కసారిగా పెద్ద ఎత్తున నీరు రావడంతో రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఇక.. వినాయక చవితి పర్వదినానికి నీటి సమస్య వస్తుందేమో అనుకున్న నిర్వాహకులకు ఊరట లభించింది. యువత కేరింతలు కొడుతూ గణనాథుని నిమజ్జనం చేశారు. అడపా దడపా వర్షాలు కురిస్తే చెరువుకు మరికొంత నీరుచేరితే రైతులు పంటలు సాగుచేసుకునే అవకాశం ఉంటుంది. మొత్తం మీద చాలాకాలం తరువాత చెరువుకు నీరు చేరడంతో రైతులతో పాటు ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

ఆర్టీసీ పార్శిల్ విభాగంలో మెరుగైన సేవలు


ఆర్టీసీ పార్శల్‌విభాగాన్ని ప్రారంభిస్తున్న సీటీఎం కిషోర్‌బాబు

బద్వేలు టౌన్ : ఏపీఎస్ ఆర్టీసీ ఆదాయం పెంచే క్రమంలో ఆర్టీసీ పార్శల్ విభాగం ద్వారా మెరుగైన సేవలు అందించి, రవాణా వ్యవస్థను బలోపేతం చేసేందుకు కృషి చేస్తామని సీటీఎం కిషోర్‌బాబు అన్నారు. ఆదివారం ఆర్టీసీ బస్టాండు ఆవరణలో ఆర్టీసీ పార్శల్ సర్వీసును, కొరియర్‌ను ఆయన ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్టీసీ పార్శల్ ద్వారా రూ.125 కోట్ల లక్ష్యాన్ని అధిగమించాలన్నారు. రవాణా వ్యవస్థలో డ్రైవర్ పాత్ర ముఖ్యమని ఆయన అన్నారు. ఏపీఎస్ ఆర్టీసీలో సొంతంగా రవాణా వ్యవస్థలో పార్శల్ విభాగాన్ని ఏర్పాటు చేశామని, జిల్లాలో 7 గంటల్లో ఎక్కడైనా పార్శల్ తీసుకోవచ్చని ఆయన అన్నారు. ఆర్టీసీకి ఆదాయం పెంచడానికి పార్శల్ విధానం చాలా ఉపయోగపడుతుందన్నారు. కార్యక్రమంలో కమర్షియల్ అసిస్టెంట్ మేనేజర్ క్రిష్ణమూర్తి, డీఎం రామసుబ్బయ్య, ఎస్‌టీఐ పెద్దిరాజు పాల్గొన్నారు.

సీపీఎస్ రద్దు అంశాన్ని శాసనసభలో తీర్మానం చేయాలి

బద్వేలు : సీపీఎస్ రద్దు అంశాన్ని శాసనసభలో తీర్మానం చేయాలని ఎస్టీయూ జిల్లా అదనపు ప్రధాన కార్యదర్శి సునీల్‌కుమార్ అన్నారు. ఆదివారం ఆయన విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ జీవిత కాలంలో 30సంవత్సరాలు పైబడి సమాజానికి, ప్రభుత్వానికి వివిధ రూపాల్లో సేవలు అందించి పదవీ విరమణ చేసే వేతన జీవులైన ఉద్యోగ, ఉపాధ్యాయులకు పెన్షన్ లేకుండా చేసిన సీపీఎస్‌ను రద్దు చేసి, పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరిస్తూ శాసనసభలో తీర్మానం చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రపంచ బ్యాంకు నిబంధనలకు తలవంచి కేంద్ర ప్రభుత్వం ఉద్యోగులకు, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు పెన్షన్, గ్రాడ్యుటీలను రద్దు చేస్తూ, నాటి ప్రభుత్వాలు వెన్నుపోటు పొడిచాయన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఎస్టీయూ ఆధ్వర్యంలో ఈ నెల 29న కలెక్టరేట్ ఎదుట తలపెట్టిన నిరసన దీక్షను వేలాదిగా ఉద్యోగులు తరలి వచ్చి జయప్రదం చేయాలన్నారు.

హలో.. ఆంధ్రజ్యోతి

Hello Andhra Jyothi

మీ ప్రాంతంలో ఉన్న సమస్యలు తెలపాలన్నా, ఇతరత్రా సమాచారం ఇవ్వాలన్నా 'ఆంధ్రజ్యోతి'ని ఈ క్రింది నెంబర్లలో సంప్రదించండి.

బద్వేలు	9885304960
బద్వేలుటౌన్	9640614371
పోరుమామిళ్ల	9441284007
కలసపాడు	9491946171
కాశినాయన	9985408967
గోపవరం	8374482744
బి.కోడూరు	9441815476
అట్లూరు	8142454286

ఘనంగా ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి జన్మదిన వేడుకలు


కేక్ కట్‌చేస్తున్న వైసీపీ నాయకులు

బద్వేలు టౌన్ : స్థానిక ఆర్‌అండ్‌బీ అతిథిగృహంలో ఆదివారం కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి జన్మదిన వేడుకలను వైసీపీ నాయకులు, అభిమానులు, కార్యకర్తలు కేక్‌ను కట్‌చేసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వైసీపీ నాయకులు గురుమోహన్, సుందరరామిరెడ్డిలు మాట్లాడుతూ వైఎస్ అవినాష్‌రెడ్డి నిండు నూరేళ్లు ఆరోగ్యంగా ఉండాలని పూజలు చేశామన్నారు. ఎంపీ అవినాష్‌రెడ్డి మరెన్నో పుట్టినరోజులు జరుపుకోవాలని ఆకాంక్షించారు. అనంతరం కార్యకర్తలకు స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో వైసీపీ నాయకులు ఎద్దారెడ్డి, పుత్తారాములు, భూపాల్‌రెడ్డి, బాలాజీ, శ్రీను, బిజ్జం రమణ, గుజరాత్, సురేంద్ర, శ్రీనుయాదవ్, కరీముల్లా, తదితరులు పాల్గొన్నారు.

ప్రశాంతంగా గణేష్ నిమజ్జనం చేసుకోవాలి


రామేశ్వరం గ్రామస్థులకు కౌన్సిలింగ్ ఇస్తున్న సీఐ పద్మనాభన్

పోరుమామిళ్ల : స్నేహపూర్వకంగా ప్రశాంత వాతావరణంలో గణేష్ నిమజ్జనం జరుపుకోవాలని సీఐ పద్మనాభన్ అన్నారు. ఆదివారం స్థానిక పోలీస్‌స్టేషన్ ఆవరణలో రామేశ్వరం గ్రామస్థులకు కౌన్సిలింగ్ నిర్వహించారు. వ్యక్తిగత కక్షలు మనసులో పెట్టుకొని ఈనిమజ్జన కార్యక్రమాన్ని అడ్డంగా చేసుకొని గొడవలు చేయాలని ప్రయత్నిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఎలాంటి సమస్యలు తలెత్తకుండా చూడాలన్నారు. అలాగే మండలంలో నిమజ్జన కార్యక్రమం ప్రశాంతంగా నిర్వహించుకోవాలన్నా రు. కార్యక్రమంలో ఎస్‌ఐ పెద్ద ఓబన్న, నాగరాజు, ఏఎస్‌ఐ పుల్లన్న పాల్గొన్నారు.

గుంతలు తేలిన గొరిగెనూరు రోడ్డు

జమ్మలమడుగు రూరల్: గొరిగెనూరు గ్రామానికి వెళ్లే రోడ్డు గుంతలు తేలింది. ప్రొద్దుటూరు రోడ్డు నుంచి గ్రామానికి వెళ్లే వరకు రోడ్డు ఇబ్బందిగా ఉంది. వర్షం కురవడంతో నీళ్లు గుంతల్లో చేరాయి. అధికారులు స్పందించి రోడ్డు బాగు చేయాలని, డ్రైనేజీ కాలువను శుభ్రం చేయాలని గ్రామస్థులు కోరుతున్నారు.



క్యాన్సర్ బాధితురాలికి వితరణ



రూ.లక్ష చెక్కును అందజేస్తున్న దృశ్యం

జమ్మలమడుగు రూరల్: సమాజంలో ప్రతి వ్యక్తి ఆరోగ్యంగా, ఆనందంగా జీవించాలని తేగులపల్లె అచ్చమ్మసేవా సదన్ స్వచ్ఛంద సంస్థ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ గుద్దేటి నరసింహారెడ్డి అన్నారు. ఆదివారం పెద్దముడియం మండలంలోని గుండ్లకుంట గ్రామంలో శివాలయం వద్ద బెంగుళూరులోని బాప్టిస్ట్ ఆస్పత్రిలో బ్లడ్ క్యాన్సర్‌తో బాధపడుతున్న చిన్నారి లేహా అనే బాధితురాలికి వైద్య చికిత్సల కోసం వారి తల్లి దండ్రులకు ఆయన రూ. లక్ష చెక్కును వితరణ చేశారు. దీంతో బాధితురాలి తండ్రి ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్జీవో రాష్ట్ర కోశాధికారి షేక్ హారూన్, బాధితురాలి తండ్రి అనిల్‌కుమార్ పాల్గొన్నారు.

గ్రంథాలయం ప్రారంభమెప్పుడో?

జమ్మలమడుగు: ఎంపీడీవో కార్యాలయ ఆవరణంలో రూ.48 లక్షల ఖర్చుతో అన్ని హంగులతో పునరుద్ధరించబడిన గ్రంథాలయం ప్రారంభోత్సవానికి ఎదురుచూస్తోంది. జిల్లా గ్రంథాలయాల ఛైర్మన్ జంబాపురం రమణారెడ్డి జమ్మలమడుగులో అందరికి విజ్ఞానాన్ని అందించాలన్న తపనతో శిథిలావస్థకు చేరిన గ్రంథాలయ పునర్నిర్మాణానికి రూ.48 లక్షలు మంజూరు చేయించారు. నూతనంగా నిర్మించబడిన గ్రంథాలయం రెండు అంతస్థుల భవనం (గ్రౌండ్‌ఫ్లోర్)లో పేపర్ సిస్టం, వెయిటింగ్ హాలు ఉంటాయి. పై అంతస్థులో బుక్ సెక్షన్, ఇంటర్నెట్ సౌకర్యాలు ఉంటాయి. 1800 సభ్యులతో గ్రంథాలయం, 29 వేల వివిధ రకాల పుస్తకాలు ఉన్నాయి. ప్రతిరోజు 150 నుంచి 200మంది పాఠకులు గ్రంథాలయాన్ని సందర్శిస్తారు.



ముస్తాబై ప్రారంభానికి ఎదురు చూస్తున్న గ్రంథాలయ భవనం

పుస్తకాలు, ఫర్నీచర్ వితరణ చేయండి - ఛైర్మన్

గ్రంథాలయంలో పుస్తకాలు, ఫర్నీచర్, ఇంటర్నెట్ ఏర్పాటుకు గ్రంథాయాల అభివృద్ధికి దాతలు, ఎన్ఆర్ఐలు సహకరించాలని గ్రంథాలయ అభివృద్ధి కమిటీ ఛైర్మన్ బండారు శ్రీనివాసులు పేర్కొన్నారు. జనప్రియ, డాక్టర్ ఎం.ఎల్.నారాయణరెడ్డి తన కుమార్తె డాక్టర్ ఇందిర ద్వారా లక్ష రూపాయలు వితరణ చేశారన్నారు. రోజా డ్రెసెస్ ప్రతినిది శ్రీనివాసులరెడ్డి రూ.20 వేలు వితరణ చేశారన్నారు.



లోతట్టు ప్రాంతాలు జలమయం



ఇళ్ల చుట్టూ నిలిచిన వర్షపునీరు

జమ్మలమడుగు రూరల్: జమ్మలమడుగు నగర పంచాయతీ పరిధిలోని వెంకటేశ్వర కాలనీ, భాగ్యనగర్ కాలనీ, తదితర చోట్ల వర్షపునీరు ఇండ్లచుట్టూ నిలిచి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇటీవల రెండు రోజులు కురిసిన భారీ వర్షానికి లోతట్టు ప్రాంతాల్లో వర్షపునీరు నిలిచింది. ఇండ్ల ముందు నీరు ఆగడం వలన దోమలు, కప్పలు ఉన్నాయని స్థానికులు వాపోతున్నారు. ఇండ్ల ముందు నిలిచిన నీటిని మున్సిపల్ అధికారులు తొలగించాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

ఘనంగా ఎంపీ అవినాష్‌రెడ్డి జన్మదిన వేడుకలు



కేక్ కట్ చేస్తున్న విద్యార్థులు

జమ్మలమడుగు రూరల్: కడప జిల్లా పార్లమెంటు సభ్యుడు వైఎస్ అవినాష్‌రెడ్డి జన్మదిన వేడుకలు జమ్మలమడుగు మండలంలోని హనుమంతగిరి మండల ప్రాథమిక పాఠశాల ఆవరణంలో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమం వైసీపీ యువజన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్కిరెడ్డి హనుమంతరెడ్డి ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా పాఠశాలలో విద్యార్థుల మధ్య ఆ పార్టీ కార్యకర్తలు కేక్ కట్ చేసి స్వీట్లు పంచిపెట్టారు. అనంతరం విద్యార్థులకు అన్నం ప్లేట్లు అందజేశారు. అక్కడి నుంచి గాయత్రి వృద్ధాశ్రమం, గూడెం చెరువులోని మానసిక వికలాంగు కేంద్రంలో మధ్యాహ్న భోజనం, పండ్లు, బ్రెడ్డు అందజేశారు. ఉపాధ్యాయులు పద్మజరాణి, రమణ, రమేష్, మురళి, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ షాక్‌తో
చిన్నారి మృతి

ఎర్రగుంట్ల: ఎర్రగుంట్ల మండలంలోని కర్చుకుంటపల్లెలో ఆదివారం రాత్రి జరిగిన విద్యుత్‌షాక్ సంఘటనలో చందు (4) అనే చిన్నారి మృతిచెందింది. ఈ చిన్నారి ఇంటి వద్ద ఆడుకుంటుండగా ప్రమాదవశాత్తు విద్యుత్‌వైరు తగిలిషాక్‌కు గురైంది. దీంతో ఆ చిన్నారిని ప్రొద్దుటూరుకు చికిత్స నిమిత్తం తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతిచెందినట్లు సమాచారం. ఈవిషయంపై పోలీసులను అడుగుగగా తమకెలాంటి ఫిర్యాదు అందనట్లు తెలిపారు.

స్లాబ్ మూస కూలి బేల్దారి మృతి

ఎర్రగుంట్ల: నిర్మాణంలో వున్న భవన స్లాబ్ మూస కూలిన సంఘటనలో ఎర్రగుంట్లకు చెందిన పోట్లదుర్తి చిన్న నరసింహులు(40) ఆదివారం మృతిచెందాడు. ఎస్ఐ వీర బ్రహ్మం వివరాల మేరకు... ఎర్రగుంట్లకు చెందిన చిన్ననరసింహులు ఆదివారం వలసపల్లె గ్రామంలో స్లాబ్ మూసను తొలగించేందుక తోటి కార్మికులతో కలిసి వెళ్లాడు. అయితే స్లాబ్‌కు సపోర్టుగా ఉంచిన వాటిని తీసేసమయంలో మూస అతనిపై పడింది. దీంతో నరసింహులుకు తలకు గాయాలు అయ్యాయి. ఆసుపత్రికి తరలిస్తుండగా మృతిచెందినట్లు ఎస్ఐ తెలిపారు. మృతుని భార్య లక్ష్మిదేవి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తుచేస్తున్నట్లు ఆయన తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరికి గాయాలు

ఎర్రగుంట్ల: ఎర్రగుంట్ల కడప రోడ్డు సాయిబాబా గుడి వద్ద తిరుపతి నుంచి ఎర్రగుంట్లకు వస్తున్న బొలోరో వాహనాన్ని ఎర్రగుంట్ల నుంచి కడప వైపు వెళుతున్న కంటైనర్ ఆదివారం రాత్రి ఢీకొంది. దీంతో బొలోరో డ్రైవర్ హరి(45)కి తీవ్ర గాయాలు అయ్యాయి. ఆయన అపశ్మారక స్థితిలో ఉన్నాడు. ఎస్ఐలు వెంకటనాయుడు, వీర బ్రహ్మం, ఏఎస్ఐ శ్రీనివాసులు వెళ్లారు.

ఇరువర్గాల ఘర్షణ-సర్దిచెప్పిన పోలీసులు




ఘర్షణకు దిగినవారికి సర్దిచెబుతున్న పోలీసులు

జమ్మలమడుగు రూరల్: గొరిగెనూరు గ్రామంలో మంత్రి ఆదినారాయణరెడ్డి వర్గం, ఎమ్మెల్సీ రామసుబ్బారెడ్డి వర్గం ఉన్నారు. గత కొంత కాలంగా ఆ రెండు వర్గాలు ఆ గ్రామంలో కొనసాగుతున్నాయి. వినాయక చవితి పండుగ సందర్భంగా గ్రామంలో పలు చోట్ల వినాయక విగ్రహాలను భక్తజన కమిటీవారు ఏర్పాటు చేశారు. మూడవ రోజు ఆదివారం విగ్రహాలను నిమజ్జనం కోసం తరలించేందుకు సిద్ధమయ్యారు. ఈ సందర్భంగా గ్రామంలో వాగ్వాదం చోటు చేసుకున్నట్లు తెలిసిందని సీఐ ప్రవీణ్‌కుమార్ తెలిపారు. వెంటనే అక్కడికి చేరుకుని ఇరువర్గాల వారికి సర్దిచెప్పామని ఆయన పేర్కొన్నారు.

'నా పొలాన్ని ఆక్రమించారు.. న్యాయం చేయండి'

జమ్మలమడుగు రూరల్ : పొన్నతోట గ్రామ పొలంలో సర్వే నంబరు 56, 67లో ఉన్న 1.80 ఎకరాల భూమిని అదే గ్రామానికి చెందిన ఓ వ్యక్తి ఆక్రమించాడని, తన పొలానికి తనకు ఇప్పించి న్యాయం చేయాలని ఆదివారం దప్పెర్ల గ్రామానికి చెందిన శేషం దానం అధికారులను విన్నవించారు. 56 సర్వే నంబరు పైభాగాన బి.పిచ్చన్న కుమారు సాగనబోయిన చిన్నపుల్లయ్య 2.20 ఎకరాల భూమి ఉంది. తన బావి నుంచి నీరు వచ్చేందుకు తన పొలం గట్టు వెంబడి సాగనబోయిన పుల్లయ్యతో నీళ్లు తెచ్చుకునేందుకు 31.3.1982 సంవత్సరంలో 20 సెంట్లకు మాత్రం అగ్రిమెంటు ఉందన్నారు. 2017 సంవత్సరంలో అది తన అనుభవంలో ఉందని, తన పొలానికి నీరు కట్టుకాలువగా వాడుకుంటున్నానని తెలిపారు. కాగా ఇటీవల



బాధితుడు శేషం దానం

చాగనబోయిన లక్ష్మీనారాయణ తన భూమిని ఆక్రమించాడని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయంపై జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ, స్థానిక రెవెన్యూ అధికారులు పరిశీలించి తనకు న్యాయం చేయాలని కోరుతున్నాడు. ఈ సమస్యపై స్థానిక రెవెన్యూ అధికారులకు వినతి పత్రం అందజేశానని తెలిపారు.

ఘనంగా గణేశ్ నిమజ్జనం

మూడు రోజులుగా పూజలందుకొన్న గణేషుని విగ్రహాలను ఆదివారం రోజున కడప నగరాన్ని ఆనుకొని ఉన్న జలాశయాల్లో నిమజ్జనం చేశారు. జిల్లా అధికారులు ఆధ్వర్యంలో బచ్చుంపల్లి చెరువును నిమజ్జనానికి ఎంపిక చేశారు. జిల్లా ఎస్పీ పర్యవేక్షణలో కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేశారు. ప్రతి ప్రాంతానికి ప్రత్యేక మార్గాలు సూచించి సురక్షితంగా నిమజ్జన కార్యక్రమానికి చేయూతనిచ్చారు. ఎర్రముక్కపల్లె, ఐటీఐ, కూడళ్ళ నుంచి వినాయకనగర్ ఆలంఖాన్‌పల్లి మీదుగా ఒక మార్గం, ఆర్టీసీ, ఓల్డ్ బైపాస్, వైఎస్ఆర్ విగ్రహం తిరుపతి రోడ్డు మీదుగా బచ్చుంపల్లె చేరునట్లు మార్గనిర్దేశం చేశారు. కాగా పోలీసులు గట్టి పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. యువత , పిల్లలు, మహిళలు , వృద్ధులు తేడా లేకుండా నృత్యాలు చేయడం, రంగులు చల్లుకోవడం రిబ్బన్ బ్యాండ్లు ధరించి, డప్పులు వాయిస్తూ సంబరంగా ఊరేగింపు నిర్వహించారు. పిల్లలు మహిళలు బచ్చుంపల్లి చెరువు వరకు ట్రాక్టర్ల మీద ఆల్విన్ వాహనాల్లోతరలి వచ్చి వీడ్కోలు పలికారు.

కడప, కల్చరల్


నాగరాజుపేటలో వేలంలో లడ్డూ ప్రసాదం పొందిన యువకుడు


బచ్చుంపల్లె చెరువు వద్ద నిమజ్జన కార్యక్రమాన్ని పర్యవేక్షిస్తున్న డీఎస్పీ, ఆర్డీవో, పోలీసు అధికారులు


పాలెంపల్లెలో యువకుల అన్నదానం


నిమజ్జనానికి తరలివస్తున్న గణాధిపతులు


అశోక్‌నగర్‌లో చిన్నారుల కేరింతలు


శేషయ్యగారిపల్లెలో..


వన్‌టౌన్ సమీపంలో...

వృద్ధులను ఆదుకోవడంలో మహా ఆనందం

కడప, అర్బన్ : స్థానిక ఆజాద్‌నగర్‌లో ఉన్న బృందా వృద్ధాశ్రమంలో ఆదివారం ఎంఎం హాస్పిటల్స్ అధినేత డాక్టర్ మహబూబ్‌పీర్ వృద్ధుల దుస్తుల కోసం ఆర్థిక సహాయాన్ని అందించారు. అనంతరం మాట్లాడుతూ నేటి యువకులే రేపటి వృద్ధులని, అందుకని వృద్ధులను నిర్లక్ష్యం చేయరాదన్నారు. పేదలైన వృద్ధులను తనకున్న దానిలో నుంచి ఎంతో కొంత అందించి ఆదుకోవాలని అందులోనే మహా ఆనందం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఆశ్రమం మేనేజర్ సుధారాణి తదితరులు పాల్గొన్నారు.

నాణ్యతతో పనులు నిర్వహించాలి

కడప, ఎర్రముక్కపల్లె : రోడ్డు పనులు నాణ్యతతో నిర్వహించాలని మేయర్ సురేష్‌బాబు పేర్కొన్నారు. కడప 4వ డివిజన్ ఎస్సీ కాలనీలో రూ. 4 లక్షల వ్యయంతో ఆదివారం సీసీ రోడ్డు పనులు చేపట్టారు. ఈ కార్యక్రమానికి భూమి పూజ నిర్వహించిన ఆయన మాట్లాడుతూన చేపట్టిన పనులు పదికాలల పాటు నిలవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ శివ కోటిరెడ్డి, లక్ష్మయ్య, నాయకులు ఎం.కిరణ్, ఆర్.బాబు, సాల్మన్, పి.శ్రీనివాసులరెడ్డి, బాబురెడ్డి, లక్ష్మీరెడ్డి తదితరులు పాల్గొన్నారు.


పనులు ప్రారంభిస్తున్న మేయర్

నేడు హౌస్ బిల్డింగ్ సొసైటీ ఎన్నికలు

పులివెందుల టౌన్: హౌస్ బిల్డింగ్ సొసైటీ ఎన్నికలు సోమవారం జరగనున్నట్లు ఎన్నికల అధికారి కొండారెడ్డి, సహాయ ఎన్నికల అధికారి మహమ్మద్ రఫి తెలిపారు. ఆదివారం వారు మాట్లాడుతూ ఈ ఎన్నికలు పట్టణంలోని బొగ్గుడుపల్లె సొసైటీ కార్యాలయంలో నిర్వహించడం జరుగుతుందన్నారు. ఓటర్లు తమ ఓటుహక్కును వినియోగించుకోవాలని కోరారు. పోలింగ్ కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలులలో ఉంటుందని, ఎలాంటి ఘర్షణలకు దిగరాదని సూచించారు.

ఘనంగా అవినాష్‌రెడ్డి జన్మదిన వేడుకలు




పులివెందులలో ఎంపీ అవినాష్‌రెడ్డి జన్మదిన కేక్‌ను కట్‌చేస్తున్న వైసీపీ నేతలు, వేంపల్లెలో రోగులకు బ్రెడ్లు, పండ్లు పంపిణీ చేస్తున్న వైసీపీ నేతలు

పులివెందుల టౌన్: కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి పుట్టిన రోజు వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. స్థానిక వైఎస్ రాజారెడ్డి భవన్‌లో వైసీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి రసూల్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు. వైసీపీ రాష్ట్ర లీగల్‌సెల్ ప్రధాన కార్యదర్శి లాయర్ ఓబుళరెడ్డి ఆధ్వర్యంలో రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. ఆస్పత్రి ఆవరణలో వైఎస్ అవినాష్‌రెడ్డి బర్త్‌డే కేక్‌ను కట్ చేసి అందరికీ పంపిణీ చేశారు. జిల్లా కార్యదర్శి లక్ష్మినారాయణరెడ్డి, రైతు విభాగం నేతలు సర్వోత్తంరెడ్డి, జిల్లా సంయుక్త కార్యదర్శి వీరభద్రారెడ్డి, ఎస్సీ నేతలు యర్రగుడిపల్లె కృష్ణమూర్తి, సూరి, బీసీ నేతలు చంద్రమౌళి, సంపత్, మైనార్టీ నేతలు బాబావల్లి, సాధక్, కౌన్సిలర్ రామ్‌నాథ్ తదితరులు పాల్గొన్నారు.

మండలంలోని ఎర్రబల్లె పంచాయితీ సుగాలి తాండా ప్రాథమిక పాఠశాలలో కడప ఎంపీ పుట్టిన రోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆదివారం జడ్పీటీసీ వెంగముని, వైసీపీ మండల పరిశీలకుడు బలరామిరెడ్డి ఆధ్వర్యంలో భారీ కేక్‌ను కట్ చేశారు. మాజీ సర్పంచు బాదుల్లా నాయక్, వైసీపీ యువనేత పాపయ్య, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

వేంపల్లెలో...

వేంపల్లె: వైసీపీ నేతలు, కార్యకర్తలు విరివిగా సేవా కార్యక్రమాలు నిర్వహించాలని వేంపల్లె ఎంపీపీ రవికుమార్‌రెడ్డి, వైసీపీ మండల కన్వీనర్ చంద్ర ఓబుళరెడ్డి పిలుపునిచ్చారు. కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి పుట్టిన రోజు పురస్కరించుకుని వేంపల్లె ప్రభుత్వ వైద్యశాలలో ఇడుపులపాయ మాజీ ఉపసర్పంచు చలపతి ఆధ్వర్యంలో రోగులకు పండ్లు, బ్రెడ్లు ఎంపీపీ, కన్వీనర్ పంపిణీ చేశారు. గండిరోడ్డులోని నాగమ్మ నగర్ అనాథశరణాలయంలో వైసీపీ యువనాయకుల ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహించారు. సొసైటీ అధ్యక్షుడు చంద్రశేకర్‌రెడ్డి, వైసీపీ ముస్లిం మైనార్టీ కన్వీనర్ మునీర్, ఎంపీటీసీలు టోపీవల్లి, కురాకుల వెంకటేశ్, నాగన్న, బ్రహ్మయ్య, ఇడుపులపాయ ఉపసర్పంచు శంకరయ్య, రామగంగిరెడ్డి, రాఘవరెడ్డి, మైనార్టీ నేతలు షెక్షావల్లి, తాజ్, మాజీ ఎంపీపీ కొండయ్య, మాజీ దేవస్థాన ఛైర్మన్ రాఘవయ్య, మల్లన్న, మహిళా నాయకురాలు ఝాన్సీ పాల్గొన్నారు.

తొండూరులో....

తొండూరు: కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. మల్లేల శివాలయంలో ఎంపీపీ భూమిరెడ్డి జయప్రద, వైసీపీ కార్యకర్తలు కేక్‌కట్ చేసి పంపిణీ చేశారు. వైసీపీ నేతలు రవీంద్రారెడ్డి, మధుసూధన్‌రెడ్డి, కార్యకర్తలు పాల్గొన్నారు.

సింహాద్రిపురంలో...

సింహాద్రిపురం: సింహాద్రిపురంలో అవినాష్‌రెడ్డి పుట్టిన రోజు వేడుకలను ఆదివారం వైసీపీ నేతలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి పుట్టిన రోజు వేడుకలను చేసుకున్నారు. కార్యక్రమంలో వైసీపీ నేతలు మధుసూధన్‌రెడ్డి, అరుణ్‌రెడ్డి, అమర్‌నాథరెడ్డి, వైసీపీ మైనార్టీ జిల్లా సెక్రటరీ ముల్లా మహ్మద్, బీసీ జిల్లా సెక్రటరీ అన్నం సురేష్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

మెప్పు కోసం హింసించడం తగదు

పీసీసీ ఉపాధ్యక్షుడు తులసిరెడ్డి



వేంపల్లెలో విలేకరులతో మాట్లాడుతున్న పీసీసీ ఉపాధ్యక్షుడు తులసిరెడ్డి

వేంపల్లె: భారత ఉపరాష్ట్రపతి వెంకయ్యానాయుడు మెప్పు కోసం నాలుగు గంటలు డ్వాక్రా మహిళలు, విద్యార్థులను రోడ్డుపై నిల్చోబెట్టి హింసించడం ముఖ్యమంత్రి చంద్రబాబుకు తగదని పీసీసీ ఉపాధ్యక్షుడు నర్రెడ్డి తులసిరెడ్డి హితవు పలికారు. మొదటిసారి బెజవాడకు వచ్చిన ఉపరాష్ట్రపతికి ఘనస్వాగతం పలకడం అభినందనీయమే. కానీ చేసిన పద్ధతి బాగలేదన్నారు. వేంపల్లెలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ భవిష్యత్తులో ఇలాంటివి జరగకుండా వెంకయ్య ఖండించాలని విజ్ఞప్తి చేశారు. కేంద్రమంత్రిగా వెంకయ్యనాయుడు రాష్ట్రానికి తీసుకురావాల్సిన ప్రయోజనాల్లో తీవ్రంగా విఫలమయ్యారని విమర్శించారు. ప్రత్యేక హోదా, విభజన చట్టంలోని రాయలసీమకు, ఉత్తరాంధ్రకు ప్రత్యేక ప్యాకేజీ, రాష్ట్రానికి రావాల్సిన లోటుబడ్జెట్ రెవెన్యూలోటు, నెల్లూరు జిల్లాకు దుగ్గరాజపట్నం ఓడరేవు, కడప జిల్లాలో ఉక్కు కర్మాగారం, విశాఖలో కొత్త రైల్వేజోన్ మంజూరు చేయించడంలో వెంకయ్య విఫలమయ్యారన్నారు. కేంద్ర పట్టణాభివృద్ధి మంత్రిగా వెంకయ్య తమిళనాడుకు 13 స్మార్ట్‌సిటీలు మంజూరు చేయగా, ఆంధ్రప్రదేశ్‌కు నాలుగు మాత్రమే మంజూరు చేశారన్నారు. సమావేశంలో కాంగ్రెస్ నేతలు డాక్టర్ సుబ్రహ్మణ్యం, ధృవకుమార్‌రెడ్డి, ఉత్తన్న, నరసింహారెడ్డి, సుబ్బరాయుడు, కొండయ్య, రవి పాల్గొన్నారు.

ఈఓ సేవలు అభినందనీయం



నాగభూషణంరెడ్డిని సత్కరిస్తున్న బయారెడ్డి

వేంపల్లె: వేంపల్లె ఈఓగా పనిచే స్తూ సామాజిక సేవా కార్యక్రమా ల్లో తమ వంతు సేవలందిస్తున్న ఈఓ నాగభూషణంరెడ్డి అభినందనీయులని గాలివీడు మండలం పందికుంట కానాల ఇరగమ్మ మెమోరియల్ ట్రస్ట్ నిర్వాహకులు కానాల బయారెడ్డి పేర్కొన్నారు. విశిష్ట సేవలు అందించిన జిల్లాలోని పలువురిని ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆదివారం సత్కరించారు. వేంపల్లె ఈఓ నాగభూషణంరెడ్డిని సత్కరించారు. ప్రజా సమస్యల పరిష్కారంలో తమవంతు బాధ్యతగా నాగభూషణంరెడ్డి సేవలందిస్తున్నారని ఆయన కొనియాడారు.

వేంపల్లెలో బైకు చోరీ

వేంపల్లె: వేంపల్లె శ్రీరాంనగర్‌లో రాజశేఖర్‌రెడ్డి బైకు చోరీకి గురైంది. ఇంటి ఎదుట పార్కు చేసి లాక్ చేసిన డిస్కవరీ బైకును తెల్లవారుజామున 3 గంటలకు గుర్తుతెలియని వ్యక్తులు తీసుకెళ్లారు. రెండు నెలల్లో వేంపల్లెలో పలుచోట్ల చోరీకి గురయ్యాయి. గుర్తుతెలియని వ్యక్తులు బైకు చోరీ చేసేందుకు రాత్రివేళల్లో నిఘా వేసి ఉన్నట్లు స్థానికులు చర్చించుకుంటున్నారు. పోలీసులు రాత్రివేళ గస్తీని ముమ్మరం చేయాలని కోరుతున్నారు.



వేంపల్లె పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో...



భద్రంపల్లెలో నిమజ్జన ఊరేగింపు



చక్రాయపేటలో



చౌడమ్మ బజార్‌లో అన్నదానం నిర్వహిస్తున్న మహిళలు



రోటరీపురంలో వేలంలో లడ్డు దక్కించుకున్న విజయ్‌కుమార్‌రెడ్డి



నిమజ్జన కార్యక్రమంలో ఆనందోత్సాహాలు



నదుల రక్షణ, భారత సంరక్షణ అంటూ నినాదాలు చేస్తున్న చిన్నారులు

సాంస్కృతిక ప్రదర్శనలో చిన్నారులు



ఖాజీపేట : వినాయకుడి లడ్డును వేలం పాటలో దక్కించుకున్న భక్తుడు

ఉంటామయ్యా... ఉండ్రాళ్లయ్యా

యువత సంబరాల మధ్య ఘనంగా గణనాథుని నిమజ్జనోత్సవం

మైదుకూరు / మైదుకూరు రూరల్ : యువత కేరింతలు కొడుతూ.. రంగులు చల్లుకుంటూ.. డ్యాన్సులు చేస్తూ.. వినాయకుని నిమజ్జన వేడుకలను ఆదివారం మైదుకూరులో ఘనంగా జరుపుకున్నారు. వినాయక చవితి పండుగ సందర్భంగా మైదుకూరు పట్టణంతో పాటు మండలంలోని పలు ప్రాంతాల్లో బొజ్జగణపయ్యలను ఏర్పాటు చేశారు. చిన్న,పెద్ద అని తేడా లేకుండా కుల మతాలకు అతీతంగా గణనాధుడికి ఘనంగా పూజలు నిర్వహించి ఘనంగా వీడ్కోలు పలికారు. ఈసందర్భంగా ఆదివారం మధ్యాహ్నం భక్తాదులకు అన్నదానం ఏర్పాటు చేశారు. కొన్ని ప్రాంతాల్లో ఉట్టి కొట్టే కార్యక్రమం ఏర్పాటు చేశారు. సాయంత్రం పట్టణంలో బొజ్జగణపయ్యల నిమజ్జన వేడుకల్లో యువత కేరింతలు.. మేళ తాళాలు, భాజా భజంత్రీల నడుమ రంగులు చల్లుకుంటూ, పటాసులు పేలూస్తు సంబరాలు చేసుకున్నారు. అనంతరం చాపాడు మండలంలోని అల్లాడుపల్లె వద్ద ప్రవహిస్తున్న కుందూ నదిలో గణనాధులను నిమజ్జనం చేపట్టారు. అలాగే మండలంలోని వనిపెంట, ఆదిరెడ్డిపల్లె, తిప్పిరెడ్డిపల్లె, ముద్దిరెడ్డిపల్లె, జీ.వి.సత్రం, గంగాయపల్లె, జాండ్లవరం, తువ్వపల్లె, శ్రీరామ్‌నగర్ తదితర గ్రామాలలో పండుగను ఘనంగా జరుపుకున్నారు. బ్యాండు బాజాలతో, బాణాసంచా పేలుస్తూ.. రంగులు చల్లుకుంటూ గణేష్ మహరాజ్‌కుజై అంటూ నినాదాలు చేసుకుంటు గణనాధుడిని చెరువుల్లో, కాలువల్లో, నదులలో నిమజ్జనం చేశారు.

పలు చోట్ల లడ్డు వేలం పాటలు : ఆది వినాయకుని చేతిలోని మహాప్రసాదమైన లడ్డూ వేలం పాటను చాలా ప్రాంతాల్లో నిర్వహించారు. పట్టణంలోని వెంకటేశ్వర థియేటర్ వీధిలో ఏర్పాటు చేసిన విగ్రహం వద్ద భూమిరెడ్డి క్రిష్ణయ్య 42 వేల రూపాయలతో లడ్డూను దక్కించుకున్నారు. అలాగే ప్రొద్దుటూరు రోడ్డులోని మూలబాట యూత్ ఆధ్వర్యంలో ఆధ్వర్యంలో నిర్వహించిన లడ్డూను రూ.19,500లకు పందిటి బ్రదర్స్ వారు వేలం పాటలో దక్కించుకున్నారు. మండలంంలోని ముద్దిరెడ్డిపల్లె సుగాలి తాండాలో ఎన్నడులేని విధంగా ఈ సారి లడ్డూను లాలేనాయక్ రూ.32వేల రెండు వందల రూపాయలతో వేలం పాట పాడి దక్కించుకున్నారు. అలాగే చాలా గ్రామాల్లో లడ్డూ వేలం పాట నిర్వహిం చారు.

భారీ బందోబస్తు : వినాయక చవితి పండుగ సందర్భ ంగా పట్టణ సీఐ వెంకటేశ్వర్లు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. సాయంత్రం వేళ నిమజ్జనం కావడంతో వందలాదిమంది తమ గణపతి విగ్రహాలతో ఊరేగింపులు నిర్వహించారు. ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా సీఐ తమ సిబ్బందితో పెట్రోలింగ్ నిర్వహించారు.



మైదుకూరు : నిమజ్జనానికి బారులు తీరిన బొజ్జగణపయ్యలు



మైదుకూరు : వేలంపాటలో దక్కించుకున్న లడ్డూతో భక్తులు



దువ్వూరు : నిమజ్జనోత్సవంలో యువకుల వేషధారణలు

ఖాజీపేట మండలంలో...

ఖాజీపేట: తొలి పూజ్యుడు.. ఆటంకాలు తొలగించే దేవుడవు... నీకు భక్తి శ్రద్ధలతో పూజలు చేశామయ్యా... మమ్మల్ని కరువు కాటకాల నుండి సిరిసంపదలు కురిపించే బాధ్యత నీదేస్వామి సెలవికా అంటూ భక్త జనం గననాథు డిని నిమ్జనం చేశారు. మండలంలో ఖాజీపేట టీచర్స్‌కాలనీ, అగ్రహారం, బీచువారిపల్లె రోడ్డు, కె.సుంకేసుల, బీచువారిపల్లె, దుంపలగట్టు, తదితర గ్రామాలలో గణనాథు డిని ఏర్పాటు చేసి ప్రత్యేక పూజలు చేశారు. ఆదివారం బ్యాండు వాయిద్యాల మధ్య టపాసులు పేల్చుతూ జైబోలో గణేష్ మహరాజ్‌కీ జై అంటూ యువత కేరిం తలు కొడుతూ... రంగులు చల్లుకుంటూ ఊరేగింపుగా తరళి వెళ్ళి నిమజ్జనం చేశారు. పెన్నా నదిలో నీరు కూడా పుష్కలంగా వుండడంతో నిమజ్జనానికి ఆటంకాలు తొలగాయి. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా స్థానిక ఎస్ఐ యం.రంగారావు, సిబ్బంది ప్రత్యేక భద్రతా చర్యలు చేపట్టారు.

రూ.90 వేలు పలికిన లడ్డు: దుంపలగట్టులోని వినాయకుని వద్ద వున్న లడ్డు ఏకంగా రూ.90వేలకు ఓ భక్తుడు దక్కించుకున్నాడు. స్వామి వారికి కరెన్సీ నోట్లతో దండను అల్లి వేయడంతో ప్రత్యేతను సంచరించుకుంది. టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి రెడ్యం వెంకటసుబ్బారెడ్డి, మండల టీడీపీ అధ్యక్షుడు రెడ్యం చంద్రశేఖర్ రెడ్డి ఆగ్రామ సర్పంచ్ రెడ్యం అరుణాదేవి, ప్రత్యేక పూజలు చేశారు.

మల్లాయపల్లెలో... : జైబోలో గణేష్ మహరాజ్‌కు జై అంటూ నినాదాలు చేస్తూ వినాయకుని నిమజ్జన వేడుకలను ఆదివారం మండలపరిధిలోని మల్లాయపల్లెలో ఘనంగా జరుపుకున్నారు. వినాయక చవితి పండుగ సందర్భంగా బొజ్జగణపయ్యను ఏర్పాటు చేసి మూడురోజులు పూజలు నిర్వహించి, మూడవ రోజు ఆదివారం మధ్యాహ్నం భక్తాదులకు అన్నదానం ఏర్పాటు చేశారు. అనంతరం మేళ తాళాలు, యువత కేరింతల మధ్య రంగులు చల్లుకుంటూ, పటాసులు పేలూస్తు గ్రామోత్సవం నిర్వహించి ఆంజనేయకొట్టాలు చెరువులో గణపయ్యను నిమజ్జనం చేపట్టారు.



ఖాజీపేట : బొజ్జ గణపయ్యను పెన్నానదిలో నిమజ్జనం చేస్తున్న భక్తులు



ఖాజీపేట : మల్లాయపల్లెలో నిమజ్జనానికి తరలివెళుతున్న గణనాథుడు

దువ్వూరు మండలంలో...

దువ్వూరు : వినాయక చవితి సందర్భంగా మూడు రోజులుగా వాడవాడలా వినాయక విగ్రహాలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆదివారం నిమజ్జనోత్సవం సందర్భంగా మండల పరిధిలోని దువ్వూరు, గుడిపాడు, రామాపురం, కానగూడూరు, రాంసాయినగర్ తదితర గ్రామాల్లోని విగ్రహాలను నిమజ్జనం చేశారు. ఈ సందర్భంగా పలు చోట్ల స్వామి వారి లడ్డూ వేలం పాట నిర్వహించారు. దువ్వూరులో యువకులు ఉత్సాహంగా నిమజ్జనోత్సవంలో పలు రకాల వేషధారణలతో ఆకట్టుకున్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా దువ్వూరు ఎస్ఐ విద్యాసాగర్ పటిష్ఠ చర్యలు చేపట్టారు. దువ్వూరులోని ఆనకట్ట, కుందూ నది, సబ్సిడరీ రిజర్వాయర్ -1లో నిమజ్జన కార్యక్రమాలు చేపట్టారు.

చాపాడు మండలంలో...

చాపాడు : మండలంలోని అన్నవరం, సీతారామపురం గ్రామాల్లో గణేష్ నిమజ్జనాన్ని ఘనంగా నిర్వహించారు. చాపాడు, మైదుకూరు, ప్రొద్దుటూరు ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు కుందూ నదిలో వినాయక విగ్రహాలను వదిలారు. భారీ సంఖ్యలో ట్రాక్టర్లలో, ఆటోల్లో, మినీ లారీల ద్వారా తీసుకొచ్చారు. నది వద్ద రెండు చోట్ల పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు. ప్రొద్దుటూరు డీఎస్పీ శ్రీనివాసులు, ఫ్యాక్షన్ జోన్ డీఎస్పీ శ్రీనివాసులరెడ్డి, సీఐ ఓబులేసు, ఎస్ఐ శివశంకర్ బందోబస్తును పర్యవేక్షించారు.

బ్రహ్మంగారిమఠం మండలంలో...

బ్రహ్మంగారిమఠం : మండలంలోని గుండాపురం గ్రామంలో మూడు రోజుల నుంచి బొజ్జగణపయ్యకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. మూడో రోజు మైదుకూరు మార్కెట్‌యార్డు డైరెక్టర్ మేరి రమణారెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిమజ్జన కార్యక్రమం చేపట్టారు. ఉదయం గ్రామంలో భారీగా అన్నదాన కార్యక్రమాన్ని రమణారెడ్డి ఏర్పాటుచేశారు. అనంతరం గ్రామంలో బొజ్జగణపయ్యకు గ్రామోత్సవం నిర్వహించి, బ్రహ్మంసాగర్‌లో నిమజ్జనం చేశారు.

అంతకు ముం దు స్వామివారి లడ్డూ వేలం పాట నిర్వహించగా రూ. 40వేలకు సుబ్బారెడ్డి అనే వ్యక్తి పాట పాడి కైవసం చేసుకున్నారు. నిమజ్జనం కార్యక్రమంలో యువకులు, మహిళలు, గ్రామస్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

కాగా స్థానిక వీరబ్రహ్మేంద్రస్వామి నివాస గృహం వీధిలో నెలకొల్పిన వినాయక విగ్రహం వద్ద 3వ రోజు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. అలాగే వీరబ్రహ్మేంద్ర స్వామి ముఖద్వారం ఉన్న విఘ్నేశ్వరస్వామికి, కొత్తూరు గ్రామంలో వెలసిన వరసిద్ధి వినాయకునికి ప్రజలందరూ అత్యంత వైభవంగా పూజలను నిర్వహించారు.

నేడు నగర పంచాయతీ సాధారణ సమావేశం

జమ్మలమడుగు: నగర పంచాయతీ కార్యాలయ సమావేశ మందిరంలో సోమవారం ఉదయం 11 గంటలకు కౌన్సిలర్ల సాధారణ సమావేశం ఛైర్‌పర్సన్ తాతిరెడ్డి తులశమ్మ ఆధ్వర్యంలో నిర్వహించనున్నట్లు కమిషనర్ లక్ష్మీరాజ్యం తెలిపారు. నగర పంచాయతీ సిబ్బంది, కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు సమావేశానికి తప్పక హాజరుకావాలని ఆమె కోరారు. ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా సమయపాలన పాటించాలని ఈ సందర్భంగా పేర్కొన్నారు.

ఉండ్రాలయ్యా.. ఉంటామయ్యా

ఘనంగా వినాయక నిమజ్జనం


ముద్దనూరు: వినాయక విగ్రహాలను ఊరేగింపుగా తరలిస్తున్న భక్తులు


మైలవరం: నిమజ్జనానికి తరలిన వినాయకులు

మైలవరం: జమ్మలమడుగు నియో జక వర్గంలోని పలు ప్రాంతాల్లో వినా యక ని మజ్జనం ఘనంగా జరిగింది. మైలవరం మండలం వేపరాల, దొమ్మరనంద్యాల తదితర గ్రామాల్లో మూ డవ రోజు వినాయకునికి ఘనంగా నిమజ్జనం చేశారు. ప్రత్యేక పూజా కార్యక్రమాలు చేసిన అనంతరం మూడవ రోజు ఆదివారం పెద్దముడియం మండలంలోని కుందూ నది వద్దకు డప్పు వాయిద్యాలతో రంగులు చల్లుకుంటూ భ క్తులు ఘనంగా నిమజ్జనానికి తరలి వెల్లారు. ఆదివారం మండలం నుండి దాదాపు 50 విగ్రహాలు నిమజ్జనానికి తరలించారు.

ముద్దనూరులో...

ముద్దనూరు: మండలంలో ఏర్పాటు చేసిన గణనాథులను ఆదివారం నిమజ్జనం చేశారు. శుక్రవారం నుంచి ఆదివారం వరకు మూడు రోజులపాటు వినాయకులకు భక్తులు పత్యేక పూజలు చేశారు. చివరి రోజున వినాయకుల వద్ద అన్నదానం దానం చేశారు. వినాయకులను ఊరేగింపుగా రంగులు జల్లుకుంటూ ఆనందోత్సాహంతో నిమజ్జనానికి తరలించారు. ఎస్ఐ నరసింహారెడ్డి పర్యవేక్షించారు.

జమ్మలమడుగులో...

జమ్మలమడుగు రూరల్: వినాయక చవితి పండుగ సందర్భంగా జమ్మలమడుగు, మోరగుడి తదితర ప్రాంతాల్లో వినాయక విగ్రహ ఉత్సవ కమిటీవారు వినాయక విగ్రహాలను కొలువు చేశారు. రెండు రోజులుగా భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు చేసి మూడవ రోజు నిమజ్జనానికి పెద్ద ఎత్తున ఘనంగా తరలించారు. వినాయక విగ్రహాలను ట్రాక్టరులో నిమజ్జనం కోసం కుందూ నదికి తరలించారు.


పోట్లదుర్తి చెన్నకేశవస్వామి ఆలయంలో ఏర్పాటు చేసిన వినాయకవిగ్రహ నిమజ్జన కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీ సీఎంరమేష్


కొండాపురం చెరువులో వినాయక విగ్రహాన్ని నిమజ్జనం చేస్తున్న దృశ్యం


ఎర్రగుంట్ల:వినాయక నిమజ్జన స్థానం తిప్పలూరులో పర్యవేక్షిస్తున్న సీఐ శ్రీనివాసరెడ్డి


జమ్మలమడుగు రూరల్: మోరగుడిలో...

గణనాథునికి వీడ్కోలు


కుందూ నదిలో గణనాథున్ని నిజ్జనం చేస్తున్న దృశ్యం

పెద్దముడియం: పెద్దముడియం మండలంలో గణనాథుని నిమజ్జనం ఆదివారం ఘనంగా జరిగింది. మండలంలోని పలు గ్రామాలకు చెందిన గణనాథుని విగ్రహాలను భక్తులు అత్యంత భక్తిశ్రద్ధలతో నిమజ్జన కార్యక్రమం నిర్వహించారు. మండల కేంద్రం పెద్దముడియం నూతన వంతెన వద్ద నిమజ్జన కార్యక్రమం సాగింది. దాదాపు వంద విగ్రహాలు ఆదివారం కుందూనది వద్ద భక్తులు నిమజ్జనం చేసిన అవసరమైన ఏర్పాట్లను పెద్దముడియం పోలీసులు ఏర్పాటు చేశారు. భక్తులు పెద్ద ఎత్తున తరలి వచ్చి గణనాథునికి వీడ్కోలు పలికారు.

సీఎం సహాయనిధి పంపిణీ


చెక్కును పంపిణీ చేస్తున్న మంత్రి

ఎర్రగుంట్ల: ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి మంజూరైన రెండు చెక్కులను మంత్రి ఆదినారాయణరెడ్డి ఆదివారం పంపిణీ చేశారు. ఎర్రగుంట్లకు చెందిన వై.మధుసూధన్‌రెడ్డికి 32426, మహబూబ్‌బాషాకు రూ. 48832చెక్కులను పంపిణీచేశారు. ఈకార్యక్రమంలో కౌన్సిలర్ మహమ్మద్‌గౌస్(రఫి), జక్కుచెన్నక్రిష్ణారెడ్డి పాల్గొన్నారు.

అల్లరి, దౌర్జన్యం చేస్తే కఠిన చర్యలు : డీఎస్పీ

జమ్మలమడుగు రూరల్ : గొరిగెనూరు గ్రామంలో ఇరువర్గాలకు చెందినవారు అల్లరి, దౌర్జన్యం, ఘర్షణ వాతావరణం కల్పిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఇన్‌ఛార్జి డీఎస్పీ జి.నాగేశ్వరరెడ్డి పేర్కొన్నారు. ఆదివారం రాత్రి స్థానిక అర్బన్ పోలీసు స్టేషన్‌లో ఆయన మాట్లాడుతూ గొరిగెనూరు గ్రామంలో ఇరువర్గాల మధ్య వినాయక విగ్రహాన్ని నిమజ్జనం కోసం తరలించేటప్పుడు తోపులాట జరిగిందని చెప్పారు. తమ సిబ్బంది ఘటనా స్థలానికి వెళ్లి చర్యలు చేపట్టారు. సర్ధిచెప్పి పంపించినట్లు తెలిపారు. అయితే ఎంతటివారైనా ఇరువర్గాలకు చెందిన వారు గ్రామంలో ఎలాంటి సమస్య సృష్టించినా కఠిన చర్యలు తప్పవన్నారు. ప్రశాంత వాతావరణం కోసం గ్రామంలో పోలీసు పికెటింగ్ ఏర్పాటు చేశామని, రాత్రి కూడా పెట్రోలింగ్ నిర్వహిస్తామన్నారు. తాను గ్రామంలో పరిశీలించానని, ఫిర్యాదులు వస్తే కేసులు నమోదు చేయాలని ఆదేశించినట్లు ఆయన తెలిపారు.

మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డికి ధన్యవాదాలు

జమ్మలమడుగు రూరల్: జమ్మలమడుగు పట్టణానికి చెందిన బొల్లవరం రామ్మోహన్‌రెడ్డి ఆదివారం కడపలో ఇన్‌ఛార్జి మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డికి పుష్పగుచ్ఛం ఇచ్చి ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనకు ఇన్‌ఛార్జి మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, టీడీపీ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసులరెడ్డి, జిల్లా వాణిజ్య విభాగం ప్రధాన కార్యదర్శిగా ఎంపిక చేసినందుకు ధన్యవాదాలు తెలిపినట్లు ఆయన తెలిపారు. తనకు సహకారం అందించిన ఎమ్మెల్సీ రామసుబ్బారెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రమణారెడ్డి, మైనార్టీ నాయకుడు ఫకృద్దీన్ తదితరులు పాల్గొన్నారు.


సోమిరెడ్డికి ధన్యవాదాలు తెలుపుతున్న జిల్లా వాణిజ్య ప్రధాన కార్యదర్శి




కమలాపురంలో గణేశుడి ఊరేగింపు దృశ్యం.. అన్నదానం నిర్వహిస్తున్న కమిటీ సభ్యులు

ఘనంగా గణనాధుని నిమజ్జనం

కమలాపురం రూరల్: సకల దేవతా గణాలకు అధిపతి.. విఘ్నాలను తొలగించే అధిపతిగా కొలువబడే వినాయకుని నిమజ్జన మహోత్సవం ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఆదివారం సాయంత్రం డప్పువాయిద్యాలు, మేళతాళాలతో యువత చిందులు వేస్తూ స్వామివారి గ్రామోత్సవం నిర్వహించారు. మండల పరిధిలోని చదిపిరాళ్ళ క్రాస్ రోడ్, అపాయపల్లె, వెంకటాపురం కొత్తపల్లి, యరబలి, పొడదుర్తి, పెద్ద చెప్పలి, గంగవరం చిన్నచెప్పలి, రామచంద్రపురం గ్రామాలతో పాటు మండలవ్యాప్తంగా శుక్రవారం వినాయక చవితి సందర్భంగా విగ్రహాలను ఏర్పాటు చేసి భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించి ఆదివారం వైభవంగా సమీప నదులు, వంకల్లో నిమజ్జనం చేశారు. ఈ సందర్భంగా స్థానిక క్రాస్‌రోడ్డు వద్ద ఏర్పాటు చేసిన వినాయక విగ్రహం వద్ద టీడీపీ నాయకుడు వాసుదేవరెడ్డి, సుబ్బిరెడ్డి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. నిమజ్జన సమయంలో ఎలాంటి ప్రమాదాలు జరగకుండా ఎస్ఐ మహ్మద్ రఫి గట్టి బందోబస్తును ఏర్పాటు చేశారు.

వల్లూరులో...: మూడురోజులుగా పూజలందుకున్న గణనాధులు ఆదివారం మేళతాళాల మధ్య నిమజ్జనానికి తరలివెళ్లారు. కొందరు ఆదినిమ్మాయపల్లె ఆనకట్ట వద్ద, మరికొందరు కేసీ కెనాల్ వద్ద వినాయక విగ్రహాలను నిమజ్జనం చేశారు. వల్లూరు తూర్పువీధి రామాలయం వద్ద వినాయక చవితి సందర్భంగా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. పైడికాల్వ గ్రామంలో లడ్డు వేలంపాటలో కోనేపల్లె శ్రీకాంత్‌రెడ్డి రూ.47100లకు, అలాగే బాలుగారిపల్లెలో జంపాల సుబ్బారెడ్డి రూ.15వేలు, వల్లూరులో చక్కపాణి రూ.4500లతో గణపతి లడ్డును దక్కించుకున్నారు. ఆదినిమ్మాయపల్లె వద్ద ఎస్ఐ భాస్కర్ రెడ్డి బందోబస్తును ఏర్పాటు చేసి నిమజ్జన కార్యక్రమాన్ని ప్రశాంతంగా నిర్వహించారు.

చెన్నూరులో...: గౌరీ తనయుడు గణనాధుడు తల్లి గంగ ఒడికి చేరాడు. మూడు రోజుల పాటు పూజలందుకొన్న నిటాలక్ష తనయుడి నిమజ్జన కార్యక్రమం నయనానందకరంగా జరిగింది. దారి పొడవునా పార్వతీపుత్రునికి నీరాజనాలందించారు. అమ్మబడికి చేరే అంబికాపుత్రా మరలా మమ్మలను దీవించడానికి ఎప్పుడు వస్తావయ్యా ఓ బొజ్జగణపయ్య అంటూ ప్రార్థించారు. జైబోలో గణేష్ మహరాజ్‌కీ అంటూ నినదించారు.

సీ.కే.దిన్నెలో...: మండలంలో మూడు రోజులుగా పూజలందుకుంటున్న గణపతికి ఆదివారం ఘనంగా వీడ్కోలు పలికారు. మూడో రోజు మండపాల వద్ద ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించి నిమజ్జనానికి బయలుదేరారు. బుగ్గలపల్లె గ్రామంలో ఆర్ఎస్ బ్రదర్స్ వీరకుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు తీర్థ ప్రసాదాలు అందించారు. అనంతరం ప్రజలకు అన్నదానం నిర్వహంచారు. నాగిరెడ్డిపల్లెలో ఏర్పాటు చేసిన వినాయకుని లడ్డు వేలం రూ.10 వేలకు టక్కోలి సుబ్బారెడ్డి దక్కించుకోగా వినాయకుని రూ.5 బిల్లలను రూ.5 వేలకు యుగంధర్‌రెడ్డి, భాస్కర్‌రెడ్డి రూ.3 వేలు, చెరుకుగడలు ప్రసాద్‌రెడ్డి రూ.3500 దక్కించుకున్నారు. అనంతరం టీడీపీ మండల ఇన్‌చార్జ్ టక్కోలి వెంకటక్రిష్ణారెడ్డి ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహించారు. మండలంలోని అన్ని గ్రామాల్లో వినాయక నిమజ్జనం సందర్భంగా మండపాల వద్ద అన్నదానం నిర్వహించారు. అనంతరం ట్రాక్టర్లు ఆటోలలో బాణా సంచా, రంగులు చల్లుకుంటూ జైబోలో గణేష్ మహరాజ్‌కీ జై అంటూ నినాదాలతో ఘనంగా వీడ్కోలు పలికారు.

పెండ్లిమర్రిలో...: మండలంలో మూడు రోజులుగా ఏర్పాటు చేసిన గణనాధులకు ప్రతిరోజు ఘనంగా పూజలు నిర్వహించారు. ప్రతి మందిరం వద్ద అన్నదానాలు, రాత్రి సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఆదివారం అత్యంత వైభవంగా మండల వ్యాప్తంగా ఏర్పాటు చేసిన దాదాపు 50కి పైగా వినాయక విగ్రహాలను గ్రామాల్లో ఉత్సాహంగా ఊరేగింపు చేశారు. అనంతరం నిమజ్జనం చేశారు.



వల్లూరులో వినాయకుడి ఊరేగింపు సందర్భంగా ఉత్సాహంగా పాల్గొన్న యువత.. చెన్నూరు పెన్నానది వంతెనపై గణేశ్ నిమజ్జనం చేస్తున్న దృశ్యం.. బుగ్గలపల్లెలో ఆర్ఎస్ బ్రదర్స్ ఆధ్వర్యంలో పూజలు నిర్వహిస్తున్న దృశ్యం

రోడ్డు ప్రమాదంలో ముగ్గురికి గాయాలు

కమలాపురం రూరల్: మండల పరిధిలోని కొండాయపల్లె గ్రామం వద్ద రోడ్డు ప్రమాదంలో ముగ్గురికి గాయాలయ్యాయి. 108 సిబ్బంది తెలిపిన వివరాల మేరకు కొండాయపల్లె గ్రామానికి చెందిన లక్ష్మీదేవి, మహబూబ్‌బాషా, అబ్దుల్‌రహీం రోడ్డు దాటుతుండగా ఎదురుగా వస్తున్న స్కూటర్ ఢీకొని వెళ్లిపోయింది. ఈ ప్రమాదంలో ముగ్గురికి గాయాలయ్యాయి. విషయం తెలుసుకున్న గ్రామస్తులు 108కు సమాచారం ఇవ్వగా క్షతగాత్రులను రిమ్స్‌కు తరిలించినట్లు సిబ్బంది తెలిపారు.

నేడు కలెక్టరేట్ వద్ద జరిగే ధర్నాను విజయవంతం చేయాలి

వీరపునాయునిపల్లె: మధ్యాహ్న భోజన పథకంలో పనిచేస్తున్న వంట ఏజెన్సీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సోమవారం కడప కలెక్టరేట్ వద్ద జరిగే ధర్నాను విజయవంతం చేయాలని ఏజెన్సీల సంఘం గౌరవాధ్యక్షుడు చాంద్‌బాష పిలుపునిచ్చారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఈ ధర్నా కార్యక్రమానికి జిల్లాలోని వంట ఏజెన్సీల కార్మికులు తరలిరావాలని పిలుపునిచ్చారు. పిల్లలకు ప్రభుత్వం ఉచితంగా గుడ్లను సరఫరా చేయాలని, ఏజెన్సీ నిర్వాహకులకు కనీస వేతనం రూ. 12వేలు ఇవ్వాలని, రోజుకు రూ.2.35 కటింగ్ చేయకుండా కోడిగుడ్డు ఇచ్చిన రోజు మాత్రమే తీసివేయాలని డిమాండ్ చేశారు. ఉచితంగా వంట ఏజెన్సీలకు గ్యాస్ కల్పించాలని డిమాండ్ చేశారు.

ఘనంగా అవినాష్‌రెడ్డి జన్మదిన వేడుకలు

కమలాపురం రూరల్: కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి జన్మదిన వేడుకలు రైతు సంఘం జిల్లా కన్వీనర్ సంబటూరు ప్రసాద్‌రెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక బాలుర అనాథ శరణాలయంలో విద్యార్థులకు అన్నదాన కార్యక్రమం, పార్టీ కార్యాలయంలో జన్మదిన కేక్‌ను కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పాలు, పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సంబటూరు ప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ వైఎస్ అవినాష్‌రెడ్డి యువతలో ఉత్సాహం నింపుతూ నిత్యం ప్రజలకు అందుబాటులో ప్రజాసేవలో ముందుంటున్నారన్నారు. గతంలో కేసీ కెనాల్‌కు నీరు విడుదల చేయాలని దువ్వూరు మండలం నుంచి కడప వరకు పాదయాత్ర చేసిన నాయకుడు వైఎస్ అవినాష్‌రెడ్డి అని, పులివెందులకు నీరు తెచ్చేందుకు పులివెందుల నుంచి అనంతపురానికి పాదయాత్ర చేసి నీరు తెలపించారని, అదే విధంగా 2012-13 సంవత్సరం ఇన్‌పుట్ సబ్సిడీ కోసం హైదరాబాద్, ఢిల్లీలో చర్చలు జరిపి పోరాటాలు చేశారన్నారు. అలాగే జిల్లా సమస్యల పై నిత్యం పోరాటాలు చేస్తున్న యువ నాయుకుడని తెలిపారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ ఉత్తమారెడ్డి, వీఎస్‌పీ రాష్ట్ర సహాయ కార్యదర్శులు పి.వి.కృష్ణారెడ్డి, రాజశేఖర్‌రెడ్డి, సుబ్బారెడ్డి, మునీంద్రరెడ్డి, జయచంద్ర, చంద్ర, సుబ్బన్న, శ్రీనివాసులరెడ్డి, రాజారెడ్డి, అంబటి సురేష్, తదితరులు పాల్గొన్నారు.




కేక్ కట్ చేస్తున్న వైసీపీ నాయకులు.. పండ్లు పంపిణీ చేస్తున్న నాయకులు

ప్రమాదకరంగా మొద్దులు

సి.కే.దిన్నె: రోడ్డు విస్తరణలో భాగంగా కొట్టి వేసిన చెట్ల మొద్దులు ప్రమాదకరంగా మారాయి. రాయచోటి రోడ్డులోని బుగ్గలేటి పల్లె నుంచి బిడికి వరకు రోడ్డు పక్కన ఉన్న చెట్లను కొట్టివేయడం జరిగింది. రోడ్డు విస్తరణకు అవసరమని వాటిని కిందికి తొలగించి వాటిని రోడ్డు పక్కన అలాగే వదిలివేయడంతో ప్రమాదకరంగా మారాయి. రోడ్డుపై ఒకేసారి రెండు వాహనాలు వస్తే వాహనాలు దిగేందుకు కూడా స్థలం లేక వాహనదారులు ప్రమాదాలబారిన పడుతున్నారు.

ఇప్పటికైనా అధికారులు స్పందించి రోడ్డు పక్కన పడేసిన మొద్దులను దూరంగా జరపడం లేదా, తొలగించాలని ప్రజలు కోరుతున్నారు.



రోడ్డు పక్కన మొద్దులు పడేసిన దృశ్యం

కోలాహలంగా గ్రామోత్సవం
ఘనంగా గణనాథుని నిమజ్జనం


సింహాద్రిపురంలో...

పులివెందుల టౌన్: ఆబాల గోపాలం వయసు తేడాను మరిచి కోలాహలంగా గ్రామోత్సవం నిర్వహించి బొజ్జగణపయ్యకు వీడ్కోలు పలికారు. మూడు రోజులు గా కొలువుదీరిన గణపయ్యలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆదివారం నిమజ్జనానికి తరలివెళ్లారు. ఈ వేడుక వైభవోపేతంగా జరిగింది. పట్టణంలో 180 ప్రాంతాల్లో వినాయక విగ్రహాలను ఏర్పాటు చేశారు. ఇందులో దాదాపు 100కి పైగా విగ్రహాలు ఆదివారం నిమజ్జనానికి తరలివెళ్లినట్లు పోలీసుల సమాచారం. పట్టణంలో ఉత్సవ కమిటీ సభ్యులు, టీడీపీ శిక్షణా శిబిర డైరెక్టర్ రామగోపాల్‌రెడ్డి, బీజేపీ మాజీ జిల్లా అధ్యక్షుడు శశిభూషణ్‌రెడ్డి, విద్యాధరి విద్యాసంస్థల సీఈఓ భానుప్రకాష్‌రెడ్డి ఆధ్వర్యంలో నిమజ్జనం చేపట్టారు. నిమజ్జనంలో ప్రజలు ఉత్సాహంగా రంగులు చల్లుకుంటూ టపాసులు పేల్చుతూ చిందులేస్తూ ముందుకు సాగారు. యువకులు, మహిళలు మైమరిచి డ్యాన్సులు వేశారు. పట్టణంలోని మారుతి హాల్ రోడ్డు, చౌడమ్మవీధి


పులిదవెందుల బలిజ సంఘం ఆధ్వర్యంలో

సమీపంలో వినాయకుడి వద్ద అన్నదానం ఏర్పాటుచేశారు. శ్రీకృష్ణదేవరాయ బలిజ సంఘం ఆధ్వర్యంలో నిమజ్జన వేడుకలు వైభవంగా నిర్వహించారు. పట్టణంలో ఒకేసారి వందకుపైగా విగ్రహాలు నిమజ్జనానికి తరలివెళ్లడంతో పట్టణం శోభాయమానంగా కనువిందు చేసింది. నిమజ్జనానికి తరలివెళ్లిన ప్రతిమలను భానుకోట శైవక్షేత్రం వద్ద, గోటూరు వద్ద చెరువుకు తరలించారు. పూలంగళ్ల సర్కిల్ వద్ద రాజ డ్యాన్స్ అకాడమీ ఆధ్వర్యంలో చిన్నారులచే నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. రోటరీపురంలో లడ్డూ వేలం పాట నిర్వహించగా, అదే ప్రాంతానికి చెందిన అక్కులగారి విజయ్‌కుమార్‌రెడ్డి రూ. 1,5100కు వేలంలో లడ్డూను దక్కించుకున్నారు. లయోలా డిగ్రీ కళాశాల ఎన్‌సీసీ, ఎన్‌ఎస్‌ఎస్ విద్యార్థులు భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూశారు. నిమజ్జనంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సీఐ ప్రసాద్, ఎస్‌ఐ గోపీనాథ్‌రెడ్డి ఆధ్వర్యంలో సిబ్బంది నిమజ్జనం నిర్వహించారు.

వేంపల్లెలో...

వేంపల్లె: వినాయక నిమజ్జనం వేంపల్లెలో ఘనంగా నిర్వహించారు. వేంపల్లె మండల కేంద్రం, గ్రామీణ ప్రాంతాల్లో సైతం సుమారు వంద ప్రాంతాల్లో విఘ్నేశ్వరుడి విగ్రహాలను ప్రతిష్ఠించి మూడు రోజులు ప్రత్యేక పూజలు చేశారు. ఆదివారం ఉదయం నుంచే గ్రామోత్సవం ప్రారంభించారు. పురవీధుల్లో కోలాహలంగా బాణసంచాపేలుస్తూ రంగవల్లులు చల్లుకుంటూ వేడుకగా ఊరేగింపు చేశా రు. ప్రతిష్ఠించిన విగ్రహాల్లో ఎక్కువ భాగం మూడోరోజు గ్రామోత్సవం నిర్వహించి చక్రాయపేట మండలంలోని తక్కెళ్లపల్లె, వేంపల్లె మండలంలోని కుమ్మరాంపల్లె సమీప పాపాఘ్ని నది గుంతలో నిమజ్జనం నిర్వహించారు.


వేంపల్లె కాపువీధిలో...


నిమజ్జన కార్యక్రమాలను పర్యవేక్షిస్తున్న కమిటీ సభ్యుడు రామగోపాల్‌రెడ్డి

సింహాద్రిపురంలో....

సింహాద్రిపురం: సింహాద్రిపురం బస్టాండ్ ఆవరణలోని గణేశునికి ఎమ్మెల్సీ బీటెక్ రవి ఆయన సతీమణి లతారెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం నిమజ్జనానికి ప్రత్యేక వాయిద్యాల నడుమ వినాయక విగ్రహాన్ని ఊరేగింపుగా తీసుకెళ్లారు. కార్యక్రమంలో జడ్పీటీసీ ప్రభాకర్ రెడ్డి, టీడీపీ మండల అధ్యక్షుడు మారెడ్డి జోగిరెడ్డి, జయభరత్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. సింహాద్రిపురంలో వాడవాడలా కొలువుదీరిన వినాయక ప్రతిమలను ఘనంగా ఊరేగింపుగా నిమజ్జనానికి తీసుకెళ్లారు. డప్పువాయిద్యాలు, బాణసంచాలు పేల్చుతూ ఊరేగింపు నిర్వహించారు. యువత కులమతాలకతీతంగా రంగులు చల్లుకుంటూ నిమజ్జనంలో పాల్గొన్నా రు. మహిళలు సైతం రంగులు చల్లుకుంటూ ఆనందోత్సాహాలను చేసుకున్నారు. ఎస్‌ఐ సంజీవరెడ్డి, సిబ్బంది బందోబస్తు నిర్వహించారు.


ప్రత్యేక పూజలు చేస్తున్న ఎమ్మెల్సీ బీటెక్ రవి, లతారెడ్డి


గోటూరు చెరువులో...

తొండూరులో...

తొండూరు: వినాయక చవితి ఉత్సవాల్లో భాగంగా వినాయక విగ్రహాలను వైభవంగా నిమజ్జనం చేశారు. మండలంలో ఏర్పాటు చేసిన విగ్రహాలను ఆనందోత్సాహాల మధ్య ఆయా గ్రామాల చెరువుల్లో నిమజ్జనం చేశారు. విగ్రహాల వెంట డప్పులు వాయిస్తూ, బాణసంచా పేల్చుతూ కేరింతల నడుమ రంగులు చల్లుకుంటూ పురవీధుల వెంట గ్రామోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. పోలీసులు ఎటువంటి ఘనటలు జరగకుండా బందోబస్తు ఏర్పాటుచేశారు.

చక్రాయపేటలో....

చక్రాయపేట: మండలంలో ఆదివారం వినాయక నిమజ్జనం ఘనంగా నిర్వహించారు. వినాయకచవితి సందర్భంగా శుక్రవారం విగ్రహాలను ప్రతిష్ఠించారు. మూడోరోజు నిమజ్జనం చేశారు. భారీ ఊరేగింపులతో నిమజ్జనానికి తరలివెళ్లారు. చక్రాయపేట, బురుజుపల్లె, నెర్సుపల్లె, మారెళ్లమడక ప్రాంతాల్లో నిమజ్జనం చేశారు. చెరువుల్లో నీళ్లు లేనికారణంగా దూరప్రాంతాలకు వెళ్లి నిమజ్జనం చేశారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎస్‌ఐ గోవింద రెడ్డి బందోబస్తు ఏర్పాటుచేశారు. అనంతరం తీర్థప్రసాదాలు పంచిపెట్టారు.


చిన్నారులు, యువత కేరింతలతో...

లింగాలలో...

లింగాల: మండలంలో ఆదివారం ఘనంగా వినాయక నిమజ్జనం గావించారు. మూడు రోజులుగా పూజలు నిర్వహించారు. ఆయా విగ్రహాల వద్ద కమిటీ నిర్వాహకులు అన్నదానం ఏర్పాటుచేశారు. లోపట్నూతలలో వినాయక విగ్రహం వద్ద ఏర్పాటుచేసిన లడ్డూను అదే గ్రామానికి చెందిన సోరీ రూ. 16వేలతో వేలం పాటలో దక్కించుకున్నాడు.